25-12Pg1exHMNWJQE□□□□□L.qxd:25-12Pg1exHMNWJQE□□□□□L.qxd 1/1/02 7:27 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 327 పేజీలు: 14 వెల: 6.50

**ఆర్థికరంగ నిపుణులతో ప్రధాని మోడీ భేటీ**

**అధికార లాంఛనాలతో శ్యాంబెనెగల్ అంత్యక్రియలు**

5లో

## కృష్ణా జలాలపై ఇంకా ఎడతెగని వివాదం

### తెలంగాణ వాదనను వ్యతిరేకించిన ఎపి

### వేర్వేరుగానే చర్చలు జరగాలని ట్రిబ్యునల్‌కు విన్నపం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలకు సంబంధించి ఏపీ,తెలంగాణా రాష్ట్రాల నడుమ వివాదం కొనసాగుతుంది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం ఇచ్చిన మార్గదర్శకాలను, అంతర్రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 ప్రకారం 2023 అక్టోబర్ లో ఇచ్చిన తదుపరి సూచనలను కలిపి వినాలన్న తెలంగాణ వాదనను ఏపీ వ్యతిరేకించింది. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌కు ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన సమాధానం ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన రెండు నోటిఫికేషన్లు పరస్పరం భిన్నమైనవని పేర్కొంది. తెలంగాణ వాటిని తప్పుగా అర్థం చేసుకుందని తెలిపింది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టంలోని సెక్షన్ 5(23), 12లోని అధికారాలను వినియోగించుకొని పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89లోని నిబంధన ఎ, బి కింద తదుపరి నివేదిక ఇవ్వాలని 2014 మే 15న కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ ట్రైబ్యునల్ ని ఆదేశించిందని ఏపీ పేర్కొంది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునల్ ప్రాజెక్టుల వారీ కేటాయింపులు చేయనిపక్షంలో చేయాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పుడు ప్రాజెక్టుల వారీగా నీటి విడుదలకు ఆపరేషన్ ప్రొటోకాల్ నిర్ణయించాలని సూచించిందని తెలిపింది. ఆ ప్రకారం నిర్ణయించిన తేదీకి ముందు ప్రాజెక్టుల వారీగా ట్రైబ్యునల్ అవార్డులు ఉన్న పక్షంలో వాటిని పునర్విభజన ద్వారా ఏర్పడే రాష్ట్రాలు గౌరవించాల్సి ఉంటుందని ఏపీ వివరించింది. దీనికి సంబంధించి సాక్ష్యాల సేకరణ గత సంవత్సరం మార్చి 23తో ముగిసిన తర్వాత సెక్షన్ 89 కింద ప్రధాన కేసు వాదనలు 2023 అక్టోబర్ 18న ప్రారంభమైనట్లు తెలిపింది. అంతర్రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 ప్రకారం తదుపరి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌ను 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిందని పేర్కొంది. దీనిని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ 2023 అక్టోబర్ 31న సుప్రీంకోర్టును ఆశ్రయించిందని వెల్లడించింది. ట్రైబ్యునల్ ఎదుట ఏపీ వాదనలు వినిపించాలని, రిట్ పిటిషన్ తుది తీర్పునకు లోబడి ఉంటుందని 2023 నవంబర్ 7న సుప్రీంకోర్టు చెప్పిందని వివరించింది. తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తెలంగాణ కోరినట్లుగా రెండూ కలిపి వాదనలు వినడానికి వీల్లేదని తెలిపింది. మొదట పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం వేరుగా వాదనలు వినాల్సిన అవసరం ఉందని ట్రిబ్యునల్‌కు ఆంధ్రప్రదేశ్ విన్నవించింది.

## ఫైబర్ నెట్ నుంచి 410 మంది తొలగింపు



### అవసరానికి మించి గతంలో నియమించారన్న చైర్మన్ జివిరెడ్డి

### ఆర్థిక అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఏపీ ఫైబర్ నెట్ నుంచి వివాదాస్పద దర్శకుడు రాంగోల్ వర్మకు రూ.1.50 కోట్లు అక్రమంగా చెల్లించారని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి ఆరోపించారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చి డబ్బు చెల్లించేందుకు 15 రోజులు సమయం ఇచ్చామని గుర్తుచేశారు. నిర్ణీత గడువులోగా డబ్బు చెల్లించకపోతే వర్మపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్‌లో అక్రమంగా అర్హత లేకున్నా ఉద్యోగులను నియమించిందని ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీరెడ్డి అన్నారు. స్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో ఉన్న ఫైబర్ నెట్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ జీవీ రెడ్డి మాట్లాడుతూ గత పాలకులు 5 ఏళ్లలో అవసరానికి మించి ఎక్కువ మంది ఉద్యోగులను ఏవిధమైన నియామక ఉత్తర్వులు, లేకుండా కనీసం విచారణ లేకుండానే వాట్సప్ మెసేజ్ పెడితే వారికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. తీసుకున్నవారు సంస్థ కోసం పని చేస్తే పర్వాలేదు కాని వారు శాసనసభ్యుల ఇంట్లో వంట పనులు, పార్లమెంట్ సభ్యుల ఇంట్లో డ్రైవర్ల గా పనిచేస్తూ ఫైబర్ నెట్ నుంచి జీతాలు తీసుకుంటున్నారన్నారు. పని ఏమో వారికి సిఫార్సుల లేఖలు ఇచ్చిన వారి ఇళ్లల్లో జీతం ఏమో ఫైబర్ నెట్ కార్యాలయంలో తీసుకుంటున్నారన్నారు. వారికి కనీసం అపాయింట్ మెంట్ లెటర్స్ కూడా లేకుండా డైరెక్ట్‌గా పేరోల్స్‌లోకి తీసుకున్నారన్నారు. అందుకే అలా గుర్తించిన 410 మందిని తొలగిస్తున్నామన్నారు. న్యాయపరంగా సమస్యలు రాకుండా సలహా తీసుకున్నాకే ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వైసీపీ నేతల ఆదేశాలతో అర్హతలు లేకుండా ఉద్యోగులను నియమించారని గుర్తుచేశారు.కొందరు ఫైబర్ నెట్‌లో నియమితులై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల ఇళ్లలో పనిచేశారని చెప్పారు. >>2

# మహిళలకు మరింత ఉపాధి

### కోవర్కింగ్ స్పేస్, వర్క్‌ఫ్రం హోంతో మానవవనరుల సమర్థ వినియోగం

### రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు

### వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై జరిపిన సమీక్షలో సీఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యావంతులైన మహిళలకు ఉపాధి,ఉద్యోగ ప్రయెజనాలను కల్పించే దిశలో ఏపీ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.ఆధునీక టెక్నాలాజీపై అత్యంత అవగాహన ఉన్న యువతులు ఇంటికే పరిమితం కావడం మంచి కాదన్నారు.వీరు తమ నైపుణ్యాభివృద్ధిని, సృజనాత్మక శక్తిని సద్వినియోగం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. రాష్ట్రాభివృద్ధిలో వీరి భాగస్వామ్య కీలకం కావాలన్నరు. రాష్ట్రంలో కోవర్కింగ్ స్పేస్, నైబర్ హుడ్ వర్కింగ్ స్పేస్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సచివాలయంలో సమీక్ష చేశారు. కోవర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రం హోమ్‌తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్న వారికి ట్రైనింగ్ ఇచ్చి అవకాశాలు కల్పించాలని అలాంటి వారి కోసం వర్కింగ్ స్పేస్ క్రియేట్ చేయాలని సీఎం అన్నారు. చదువుకున్న మహిళలు గృహిణిలుగా మిగిలిపోకూడదు, వారికి అవకాశాలు కల్పించాలని సీఎం అభిప్రాయపడ్డారు. వర్క్ ఫ్రం హోమ్, కోవర్కింగ్ సెంటర్‌లతో మహిళలకు విస్తృతంగా అవకాశాలు లభిస్తాయన్నారు. మహిళలను ఇంటికి, ఇంటి పనికి పరిమితం చేయడం సరికాదని సీఎం అన్నారు. ఇప్పటికీ చదువుకున్న మహిళలు ఇళ్లల్లో ఉంటున్నారని... వారికి వర్క్ ఫ్రం హోమ్ అందుబాటులోకి తెస్తే ఆన్లైన్ విధానంలో పనిచేసి ఉపాధి పొందుతారని అభిప్రాయపడ్డారు. మహిళల్లో ఎంతో సమర్థత, నైపుణ్యం ఉందని, కుటుంబ వ్యవహారాలు, బాధ్యత కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి అవకాశాలు కల్పిస్తే ఎకనమిక్ యాక్టివిటీ పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. కోవర్కింగ్ స్పేస్ సెంటర్ల ఏర్పాటులో 2025 డిసెంబర్ చివరినాటికి 1.50 లక్షల సీట్లు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వివరించారు. ఒక్కో సీటుకు 5060 చదరపు అడుగుల విస్తీర్ణం అవసరమని.. ప్రభుత్వ, ప్రైవేటు భవనాల్లో ఈ వర్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ప్రైవేటు, ప్రభుత్వ భవనాల్లో 22 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని గుర్తించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతమంది వర్క్ ఫ్రం హోమ్‌లో పనిచేస్తున్నారు, వారి అవసరాలు ఏంటనే సమాచారం సేకరించాలని అధికారులకు సీఎం సూచించారు. అదే విధంగా ఇప్పటికే నిర్ణయించినట్లు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో 5 చోట్ల భవనాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పరిశ్రమలను, విద్యా సంస్థలను ఇన్నోవేషన్ హబ్‌లకు అనుసంధానం చేయాలని సీఎం నిర్దేశించారు.

**రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) ఎలైన్‌మెంట్‌లో ఎక్కువ వంపులు లేకుండా చూడాలి:** రాజధాని అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్‌ఆర్) ఎలైన్‌మెంట్‌లో ఎక్కువ వంపులు లేకుండా చూడాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఓఆర్‌ఆర్‌తో ఏడు జాతీయ రహదారుల్ని అనుసంధానించాలని సీఎం తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో ఓఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్‌ఏఐ, సీఆర్‌డీఏ, ఆర్‌అండ్‌బీ అధికారులతో చంద్రబాబు సమీ క్షించారు. ఓఆర్‌ఆర్ ప్రతిపాదిత మ్యాప్‌ను అధికారులు సీఎంకు చూపించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని సూచనలు >>2



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన మెదక్‌లోని వందేళ్ల చరిత్రగలిగిన చర్చి

### సిఎం చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు ప్రజలందరికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు "ఎక్స్' వేదిక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పోస్టులో సీఎం చంద్రబాబు సర్వ మానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదినం ప్రపంచానికి పండుగ దినం. క్రిస్మస్ పర్వదినం అన్నారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నా శుభాకాంక్షలు . ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని >>2



### కాకాణి అనుచరుడిపై కేసు నమోదు

### 14 రోజులు రిమాండ్

**వెంకటాచలం(నెల్లూరు), డిసెంబరు 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్యఅనుచరుడు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు మండల వెంకటశేషయ్య పై లైంగిక వేధింపు దాడికేసును వెంకటాచలం పోలీసులు నమోదు చేశారు.విద్యుత్‌శాఖలో పని చేస్తూ భర్తమృతి చెందడంతో అతని ఉద్యోగం భార్యకు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసిన వెంకటాచలం పోలీసులు నెల్లూరు వద్ద శేషయ్యను అదుపులోకి తీసుకొని నెల్లూరు రూరల్ పోలీస్టేషన్ కి తరలించారు.శేషయ్యను అరెస్టు చేశారని విషయం తెలుసుకున్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి భారీగా వైసీపీ నాయకులు,కార్యకర్తలు నెల్లూరు రూరల్ పోలీస్టేషన్‌కు చేరుకున్నారు.శేషయ్యని ఎందుకు అరెస్ట్ చేశారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రాత్రి అంతా నెల్లూరురూరల్ పోలీస్ >>2

## టిటిడిలో డిజిటల్ కార్పొరేషన్ సేవలు



మంగళవారం టిటిడి బోర్డు సమావేశ వివరాలను వెల్లడిస్తున్న ఇ.ఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

### ఆహారభద్రత విభాగం ఏర్పాటు

### భక్తుల నుండి అభిప్రాయసేకరణకు నిర్ణయం

### తిరుమలలో క్యాంటీన్లు ప్రముఖ బ్రాండెడ్ హోటళ్లకు కాంట్రాక్టు

### అన్నప్రసాదం విభాగంలో 258మంది కాంట్రాక్ట్ సిబ్బంది నియామకం

### టిటిడి ధర్మకర్తలమండలి కీలక నిర్ణయాలు

**తిరుమల,డిసెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు అభిప్రాయసేకరణ (ఫీడ్‌బ్యాక్)విధానం చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఆమోదించింది. ఇందుకోసం ఫీడ్‌బ్యాక్ మేనేజ్‌మెంట్ సిస్టం ఏర్పాటుచేసి, ఏపి డిజిటల్ కార్పొరేషన్ సహకారంతో భక్తుల నుండి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణ యించింది. భక్తుల ఆరోగ్యం దృష్ట్యా ఆహారపదార్థాలను తనిఖీ చేసేందుకు టిటిడిలో ఆహారభద్రత విభాగం (ఫుడ్‌సేఫ్టీ)ఏర్పాటుకు ఆమోదించింది.అందుకు అనుగుణంగా సీనియర్‌ఫుడ్ సేఫ్టీ అధికారి పోస్టును శ్రీలక్ష్మీశ్రీనివాస మేన్‌పవర్ కార్పొరేషన్ ద్వారా భర్తీ చేయాలని ఆమోదం తెలిపింది. తిరుమ >>2

### ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకన్న ఆలయం

### విదేశాల్లోనూ ఆలయాల నిర్మాణానికి ఆమోదం

**తిరుమల,డిసెంబరు 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని, ఖ్యాతిని విదేశాల్లోనూ వ్యాప్తిచేసేందుకు వీలుగా దేవదేవుడు శ్రీవారి ఆలయాలను మరిన్ని నిర్మించాలని టిటిడి ధర్మకర్తలమండలి నిర్ణయించింది. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇలవేల్పు, నమ్మికొలిచే దైవంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలు చూపుతున్నారు. దేశంలోనే కాక విదేశాల్లోనూ ఆయా దేశాలు, రాష్ట్రాల్లో స్థిరపడిన హిందువులు, శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల నుండి వస్తున్న విజ్ఞప్తుల మేరకు దేవుని ఆలయాలను విస్తృతంగా నిర్మించాలని యోచిస్తున్నారు. వేంకటేశ్వరస్వామి అందరి దేవుడుగా కీర్తింపబడుతుండటంతో దేశంలోనేగాక విదేశాల్లోనూ తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలను నిర్మించాలని యోచించింది. ఇదే విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళవారం తిరుమలలో జరిగిన టిటిడి బోర్డు సమావేశంలోనూ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు,అదనపుఇఒ చిరుమామి >>2

## ఓబుళాపురం గనుల కేసు విజయవాడ కోర్టుకు హాజరైన ఎపి,తెలంగాణ నేతలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త;** ఉమ్మడి రాష్ట్రంలో ఓబులాపురం గనుల్లో 2007 జులై 21న అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్ళిన వారిపై నమోదైన కేసుకు సంబంధించి విచారణను విజయవాడ లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు వచ్చే ఏడాది జనవరి 8వ తేదీకి వాయిదా వేసింది. 21 మందిపై కేసు నమోదు చేయగా,అందులో ముగ్గురు కేసు విచారణ దశలో ఉండగానే మృతి చెందారు. మిగిలిన అందరూ ఇవాళ విచారణకు హాజరు కావాల్సిందేనని గత విచారణ సమయంలో న్యాయాధికారి ఆదేశించారు. దీంతో అభియోగాలు నమోదైన ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు,మాజీ మంత్రులు నాగం జనార్ధన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు,దేవినేని ఉమామహేశ్వరరావు,నిమ్మకాయల చినరాజప్ప,పడాల అరుణ,అమరనాథ్‌రెడ్డి,వేం నరేంద్రరెడ్డి,చిన్నం బాబు రమేష్,కోళ్ళ లలితకుమారి,బొమ్మిడి నారాయణరావు,మసాల పద్మజ,పూల నాగరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, గురుమూర్తి, మెట్టు గోవిందరెడ్డి, యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ నేడు ప్రత్యేక కోర్టు న్యాయాధికారి ముందు హాజరయ్యారు. 2007 జులై 21ఏ అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం లోని ఓబులాపురం ఇనుప గనుల పరిశీలనకు అప్పటి తెలుగుదేశం నేతలు ఓ బృందంగా వెళ్ళినపుడు పోలీసులు కేసు నమోదు చేశారు.

పోలీసులు పేర్కొన్న అంశాలపై అభియోగాలెదుర్కొంటున్న నేతల నుండి 313 స్టేట్‌మెంట్‌ను న్యాయాధికారి రికార్డు చేశారు. తమపై తప్పుడు కేసును బనాయించారని, ఎఫ్ఐఆర్‌లో పొందుపర్చిన విధంగా తాము ఎక్కడా ఎలాంటి నేరానికి పాల్పడలేదని న్యాయాధికారి ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. న్యాయస్థానంపై విశ్వాసం ఉందని, ఖచ్చితంగా న్యాయం గెలుసు ంతని విచారణ అనంతరం అభియోగాలు ఎదుర్కొం టున్న నేతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీలో బలమైన నేతల్లో ఒకరైన నాగం జనార్థన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు కోర్టు కేసులో భాగంగా రాష్ట్ర విభజన అనంతరం విజయవాడ రావడం, పాత మిత్రులను కలుసుకున్న తరుణంలో ఆప్యా యంగా ఒకరి నొకరు పలకరించుకొని తాజా పరిమాణాలపై చర్చించుకున్నారు.

## సిఐడి మాజీ డిజి సంజయ్‌పై ఎసిబి కేసు



### ఆయన విజయవాడ వదలి వెళ్లరాదని ఆదేశం

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీపీతో అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన సీఐడీ మాజీ డీజీ ఎన్.సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. గత ప్రభుత్వ హయాంలో అగ్నిమాపకశాఖ డీజీ, సీఐడీ విభాగాధిపతిగా పనిచేసిన ఆయన నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సంజయ్‌పై ఏసీబీ విచారణకు ఆదేశించింది. దీనిపై అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద అనుమతి కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. సీఎస్ నీరబ్ కుమార్ నుంచి అనుమతి లభించడంతో సంజయ్‌పై కేసు నమోదు అయ్యింది. ఇటీవలే సంజయ్‌ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. ఏ1గా సంజయ్, ఏ2గా సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, ఏ3గా క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు అగ్నిఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు ఎన్.సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు 59.93 లక్షల రూపాయల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్వ్యాప్ టెక్నాలజీస్‌కు ఇచ్చి, 1.19 కోట్ల రూపాయలు చెల్లించారు. **సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ సస్పెన్షన్, విజయవాడ వదిలి వెళ్లవద్దని ఆదేశాలు:** సదస్సులు మొత్తం >>2

# 2027 చివరికి 'జమిలి'

### మళ్లీ వచ్చేది వైఎస్సార్సీ ప్రభుత్వమే

### కడప ముఖ్యనేతలు, కార్పొరేటర్లతో భేటీలో మాజీ సిఎం జగన్



మంగళవారం ఇడుపులపాయలో కడపముఖ్యనేతలతో మాట్లాడుతున్న మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 24, ప్రభాతవార్త :** కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని, కష్టాలు అనేవి శాశ్వతం కాదని మనమందరం కలిసికట్టుగా పని చేయాలని , మోసపూరిత హామీలతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాడని మనం అబద్ధాలు ఆడలేకే ప్రతిపక్షంలో ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా మొదటి రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి ఇడుపులపాయకు చేరుకుని వైయస్సార్‌ఘాట్ వద్ద దివంగతనేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళులు అర్పించిన అనంతరం అభిమానులకు అభివాదం చేస్తూ అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్లోని చర్చి నందు జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అనంతరం కడప ముఖ్య నేతలు, కార్పొరేటర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అలవి కానీ హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పులివెందుల పర్యటనలో అన్నారు. కష్టాలు అనేవి శాశ్వతం కావు, కష్టాలు వచ్చినప్పుడు వ్యక్తిత్వాన్ని అమ్ముకోకూడదని మనమందరం కలిసికట్టుగా పని చేయాలి అని దేశ చరిత్రలోనే ఏ ఒక్కరూ చేయని మంచి పనులు చేశామని, కేవలం అపద్ధాలు చెప్పలేకపోవడంతోనే ప్రతిపక్షంలో ఉన్నామన్నారు. మోసపూరిత హామీలతో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చారన్నారు. కానీ,మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే సంప్రదాయాన్ని మనం మార్చామని >>2



మంగళవారం తిరుమలలో సమావేశమైన టిటిడి బోర్డు

# టిటిడిలో డిజిటల్ కార్పొరేషన్ సేవలు

>> లలో భక్తులకు నాణ్యతతో, శుభ్రమైన అన్నప్రసాదాలు తయారీ, అందించేందుకు విలువగా అవసరమైన వరకు వివిధ విభాగాలలో 258మంది సిబ్బందిని తీసుకునేందుకు ఆమోదించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తలమండలి సుదీర్ఘ సమావేశం జరిగింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం,సివిఎస్ఒ శ్రీధర్, సిహెచ్ఒ డాక్టర్ తలారి రవి, బోర్డు సభ్యులతో కలసి పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. సాయంత్రం సమావేశం వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారని, వీరందరికీ రుచికరమైన నాణ్య తతో కూడిన సరసమైన ధరలకు అందించేందుకు పెద్దహోటళ్లు, జనతా క్యాంటీన్ల నిర్వహణ దేశంలోని ప్రముఖసంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ లైసెన్స్‌లు జారీకి నూతన విధానం అమలుకు ఆమోదించారు. సాధారణ భక్తులకు తక్కువ సమయంలో దేవదేవుడు వెంకటేశ్వరస్వామి దర్శనం కలిగించేలా ఏఐ టెక్నాలజీ సాయం తీసుకోవడంపై కసరత్తుచేస్తున్నామని, ఏఐ టెక్నాలజీ అందించే వివిధ కంపెనీల ప్రయోగాత్మక (డెమోలను) విధానాలను పరిశీలిస్తున్నామన్నారు. మరో రెండుమూడునెలల్లో సౌల భ్యమైన విధానాన్ని అమలుచేస్తామని ఛైర్మన్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఆలయాలు, ఆస్తుల ప్రచార వ్యాప్త విస్తరణ కోసం (గ్లోబల్ ఎక్స్ పాన్షన్) అవసరమైన సూచనల కోసం నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదించారు. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి టిటిడి బోర్డు విజ్ఞప్తి చేసింది. స్విమ్స్‌కు జాతీయ స్థాయి హోదా లభిస్తే పేదలకు మరింత విస్తృతంగా వైద్యసేవలందించడానికి వీలవుతుంది. కాలినడక మార్గాల్లో తిరుమలకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్యసౌకర్యం అందించేందుకు అవసరమైన సివిల్ సర్జన్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది ,అత్యాధునిక వైద్యపరికరాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో తిరుమలలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యాదాన ట్రస్ట్ నుండి 2కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసేందుకు బోర్డు ఆమోదం. టిటిడి ఆధ్వర్యంలోని కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో విమానగోపురానికి 43లక్షల రూపాయలతో బంగారుకలశం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నారు.మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణా నికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60ఎకరాల స్థలానికి నిర్ణయించిన 20కోట్లకుపైగా ఉన్న లీజు ధరను తగ్గించాలని నిర్ణయించారు. ఇందుకోసం మహారాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధులసమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్ల, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రాష్ట్ర రాజధానిలో వెంకన్న ఆలయం

>> శ్య వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు ముక్తకంఠంతో ఆమోదించారు. ఇక తెలుగురాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతి, కర్నూలు, తమిళనాడు, మహారాష్ట్ర, హర్యానా, కాశ్మీర్, కన్యాకుమారి, భువనేశ్వర్, కురుక్షేత్ర,ముంబై ,ఢిల్లీ నగరాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ఈ ఆలయాలన్నీ టిటిడి ఆధీనంలోనే నిర్వహిస్తున్నారు. ఇదేగాక దేశంలోని ప్రతి రాష్ట్రరాజధాని నగరంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం ఒక కమిటీ ఏర్పాటుకు ఆమోదించారు. ఈ కమిటీలో సభ్యులు ఆయా రాష్ట్రాల్లో పర్యటించి అక్కడి రాష్ట్రప్రభుత్వం పెద్దలు, అధికారులతో చర్చిస్తారు. ఆ తరువాత ఆయా ప్రభుత్వాల నుండి సహకారం తీసుకుని, స్థలం విరాళంగా ఇస్తే శ్రీవారిఆలయాలను నిర్మించాలని నిర్ణయించింది. ఇది నిజంగా హిందూ ధర్మప్రచారంలో ఒక భాగంగా భావిస్తున్నారు. ఇప్పటికే ఉన్న 62 ఆలయాలేగాక దేశవిదేశాల్లోనూ శ్రీవారి ఆలయాలు నిర్మిస్తే అక్కడి ప్రజలు రోజూ స్వామివారి ఆలయాన్ని సందర్శించి హిందూ ధర్మాన్ని ఆచరించే అవకాశం కలుగుతుంది.

# మహిళలకు మరింత ఉపాధి

>> చేశారు,పట్టాలెక్కబోతున్న అమరావతి ఓఆర్ఆర్ వేగవంతం చేస్తున్నారు.ఇందుకు గాను ఎలైన్ మెంట్‌కి సీఆర్‌డీఏ ఇప్పటికే జారీ చేసింది. ఇక రోడ్లు భవనాలశాఖ కూడా వివిధ ఇస్తే ఆ ప్రతిపాదనను ఎన్‌హెచ్ఏఐ కేంద్ర ఉపరితల రవాణాశాఖ ఆమోదం కోసం పం పిస్తుందని అధికారులు తెలిపారు. చివరికి అక్కడ ఖరారైతే భూసేకరణ తదితర ప్రక్రియలు ప్రారంభమౌతాయని వెల్లడించారు. ఈ ఔటర్ రింగ్‌రోడ్డుకు అయ్యే మొత్తం ఖర్చును భరించేందుకు కేంద్రం ఇప్పటికే అంగీకారం తెలిపింది. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలో 189కిలోమీటర్ల పొడవున నిర్మించనున్నారు.

ఓఆర్ఆర్‌తో అనుసంధానమయ్యే జాతీయ రహదారులివే. చెన్నైకోల్‌కతా (ఎన్‌హెచ్ 16), గుంటూరు అనంతపురం (ఎన్‌హెచ్ 544డి), మచిలీపట్నంహైదరాబాద్ (ఎన్‌హెచ్65), కొండమోడుపేరేచర్ల (ఎన్‌హెచ్163ఇజి), ఇబ్రహీంపట్నంజగదల్‌పూర్ (ఎన్‌హెచ్30), విజయవాడఖమ్మంనాగ్‌పూర్ గ్రీన్‌ఫీల్డ్ రహదారుల్ని (ఎన్‌హెచ్ 163జి) ఓఆర్ఆర్‌తో కలపనున్నారు. అలాగే రాయలసీమ నుంచి అనంతపురం జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్టు నుంచి ముప్పవరం వరకు నిర్మిస్తున్న యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును అమరావతి ఓఆర్ఆర్ వరకు పొడిగించనున్నారు.

# 410 మంది తొలగింపు

>> వేతనాల పేరిట ఏపీ ఫైబర్ నెట్ నుంచి కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదని అన్నారు. ఫైబర్ నెట్ సంస్థ దివాలా అంచుకు చేరిందన్నారు వై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏపీఎస్ఎఫ్ఎల్‌కు రూ.1200 కోట్లు అప్పులు చేయడం సహా రూ. 900 కోట్లు బకాయిలు పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే తాము రోడ్డున పడతామన్నారు. ఎక్కువగా మాట్లాడినా గోల చేసినా శాలరీలు రికవరీ చేయాల్సి వస్తుందని... కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. జగన్ ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారని ఆరోపించారు. అవసరాన్ని బట్టి ఉద్యోగులను తీసుకుంటామని .. కేవలం ఉద్యోగాలిచ్చేందుకే అపాయింట్మెంట్‌లు ఇవ్వమని స్పష్టం చేశారు. మరో 200 మంది ఉద్యోగుల అపాయింట్‌మెంట్లను పరిశీలిస్తున్నామని తెలిపారు. 200మంది ఉద్యోగులను మరి కొద్ది రోజుల్లో తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నామని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీరెడ్డి అన్నారు.ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో అవసరం లేకున్నా ఎక్కువ మంది ఉద్యోగులను గత ప్రభుత్వం నియమించిందని అలాంటి వారు 410 మందిని విధుల నుంచి తొలగిస్తున్నామని, ఎపి ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఎ ఇంకనూ ఉద్యోగుల్లో అనర్హులు ఉంటె వారిని కూడా తొలగిస్తామన్నారు. సంస్థకు 7075 శాతం మంది అవసరం లేకున్నా ఉద్యోగులను తీసుకున్నారన్నారు. ఛైర్మన్ బాధ్యతలు స్వీకరించాక ఏ నిర్ణయం తీసుకున్నా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం తీసుకుంటున్నామన్నారు. ఉద్యోగుల పట్ల నాకు ఏవిధమై వ్యతిరేకత లేదన్నారు. అపాయింట్ మెంట్ లెటర్స్ లేని వాళ్లను తక్షణమే తొలగిస్తున్నామన్నారు. అలాంటి వారి వల్ల నేడు సంస్థ నెలకు రూ. 4 కోట్లు చెల్లించాల్సి రావడంతోపాటు దివాలా అంచున ఉందన్నారు. ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారో తెలయకుండా ఉందని, అలాంటి వారిని ఉపేక్షించకూడదన్నారు. మేము కక్షతో దురుద్దేశంతో ఉద్యోగులను తొలగించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఎపీఎస్ఎఫ్ఎల్ కు రూ. 1200 కోట్లు అప్పులు చేయడం సహా బకాయిలు రూ. 900 పెట్టిందన్నారు. అక్రమంగా నియమితులైన ఈ ఉద్యోగులను తీయకపోతే మేము రోడ్డున పడతామన్నారు.

తొలగించిన ఉద్యోగులు ఎక్కువ మాట్లాడినా, ఇబ్బందులకు గురిచేసినా ఇంతవరకూ తీసుకువెళ్లిన శాలరీలు రికవరీ పెట్టాల్సి వస్తుంది, కేసులు పెట్టాల్సి వస్తుందన్నారు. ఉద్యోగులను నియమించిన వారికీ లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరతామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎండీ లెక్కలేని తనంగా వ్యవహరించారన్నారు.

ఇలా ఉద్యోగుల నియామకానికి అనుమతులు ఇచ్చిన వారికి లీగల్ నోటీసులు పంపిస్తామని, అవసరమైతే రికవరీ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇష్టమొచ్చినట్లు రిక్రూట్ చేశారు... దాన్ని సరిచేయాల్సిన బాధ్యత మా పై ఉందన్నారు.. లేకపోతే మేము తప్పు చేసినవారమవుతామన్నారు. లాభాల్లో ఉన్న సంస్థ నష్టాల్లోకి వెళ్లింది.. రూ. 2,160 కోట్ల అప్పులకు వెళ్లతారా అని ప్రశ్నించారు?.. ప్రభుత్వ రంగ సంస్థను ఒక పద్ధతి ప్రకారంగా నడపాలి అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాలంలో 108 మంది ఉద్యోగుల కి నెలకు రూ. 40 లక్షలు చెల్లించగా గత ప్రభుత్వం లో 1,360 మంది ఉద్యోగులకు నెలకు రూ. 4 కోట్లు చెల్లించారన్నారు. గతంలో జీతాలపై చేస్తున్న ఖర్చు 10 రెట్లు పెరిగిందన్నారు. ఈ 5 ఏళ్లలో ఫైబర్ నెట్ సేవలను పూర్తిగా నిర్వీర్యం చేసేశారన్నారు.. పెరగాల్సిన కనెక్షన్లు 10 లక్షల నుంచి సగానికి 5 లక్షలకు తగ్గి దివాళా అంచుకి సంస్థ ను తెచ్చారన్నారు. సంస్థలో జరిగిన అక్రమాలపై ఉక్కు పాదం మోపి, పూర్తిగా ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రభుత్వ కార్పొరేట్ ఆఫీసును ఒక పద్ధతి అనేది లేకుండా గత ప్రభుత్వం సంస్థను నడిపిందని ఛైర్మన్ జి.వి.రెడ్డి అన్నారు.



క్రిస్మస్ సందర్భంగా మంగళవారం చిక్‌మగళూరులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

# కొత్త సిఎస్ ఎవరు?

## నీరబ్‌కుమార్ నెలాఖరులో పదవీ విరమణ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ కొత్త సీఎస్ ఎవ్వరనేది చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయనున్నారు. ఈ ఏడాది జూన్ 7న సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్న ఆయన పదవీకాలం ఆ నెలాఖరుతోనే ముగిసింది. 6 నెలల పాటు సీఎస్ పదవి కాలాన్ని పొడిగించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరడంతో ఆ మేర అనుమతులు వచ్చాయి. మరోసారి ఇంకో ఆరు నెలలు పొడిగించేందుకు అవకాశం ఉంది. కానీ ఏపీ ప్రభుత్వం నుంచి ఆ దిశగా ప్రయత్నాలేమీ లేకపోవడంతో ఈ నెలాఖరుకు నీరభ్ కుమార్ పదవీ విరమణ చేయడం ఖరారైంది. ఇప్పుడు కొత్త సీఎస్ ఎవరనేది పరిశీలిస్తే సీనియరిటీ ప్రకారం 8 మంది పేర్లు జాబితాలో ఉన్నాయి. వాస్తవానికి ప్రస్తుత సీనియారిటీ అనుసరించి యర్రా శ్రీలక్ష్మి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కావాల్సి ఉంది.సీనియారిటీ ప్రకారం వివాదాస్పద అధికారిణి శ్రీలక్ష్మి వివాదస్పద అధికారిణిగా ముద్రపడ్డారు.గత ప్రభుత్వానికి ఆమె సన్నిహితంగా ఉన్నారనే అభియోగాల ఉన్నాయి.సాధారణ పరిపాలనా విభాగంలో ఆమె ఉన్నారు.పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు.శ్రీలక్ష్మి తరువాత, అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఇతర సర్వీసుల్లో ఉన్న సుమిత దావ్రా, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా, విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ ఉన్నారు. వీరిలో వైఎస్సార్సీపీ అనుకూల అధికారులుగా అభిప్రాయపడుతున్న అజయ్ జైన్‌ను సీఎస్ ఎంపిక పరిశీలనలోకి ముఖ్యమంత్రి తీసుకోరని తెలుస్తోంది. కేంద్ర సర్వీసుల్లో ఉన్న సుమిత దావ్రా పేరు పరిశీలనలోకి రాదు. మిగిలిన ఐదుగురిలో పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నవారికి సీఎం ప్రాధాన్యం ఇస్తారా? లేక సీనియారిటీ ప్రకారం పదవీకాలం ఎక్కువ ఉన్న వారిని పరిగణలోకి తీసుకుంటారా? అని వేచిచూడాలి. సీనియారిటీ ప్రకారం ఐఏఎస్‌ల సర్వీసును పరిశీలిస్తే శ్రీలక్ష్మీ 1988 బ్యాచ్‌కు చెందిన అధికారిణి.. జగన్ అక్రమాస్తుల కేసుల్లోనూ ఈమెపై అభియోగాలున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక శ్రీలక్ష్మీ నుంచి అభినందనలు స్వీకరించడానికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టపడలేదు. శ్రీలక్ష్మిని సీఎస్‌గా తీసుకుంటే ఇప్పట్లో ఆమెను మార్చే అవకాశం లేదు.19ఏళ్ల అలి చిన్న వయస్సులో ఐఏఎస్ అధికారిగా ఎన్నికైన ఆమెకు సర్వీసు ఎక్కువే ఉంటుంది.అయితే ఆమె చాన్స్ దక్కే అవకాశాలు కన్పించడం లేదు.తర్వాత సీనియర్‌గా ఉన్న అనంత్ రామ్ 1990 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. సాయిప్రసాద్, ఆర్పీ సిసోదియా, అజయ్ జైన్, సుమితా దావ్రా 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు. విజయానంద్, బుడితి రాజశేఖర్ 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారులు. విజయానంద్ వచ్చే ఏడాది నవంబర్‌లో పదవీ విరమణ చేయనున్నారు. సాయిప్రసాద్ 2026 మే లో, ఆర్పీ సిసోదియా 2028 జనవరిలో రిటైర్మెంట్ కానున్నారు. ఈ లెక్కన ముందుగా పదవీ విరమణ చేసే వారి జాబితాలో విజయానంద్ ఉండగా ఆ తర్వాత వరుసలో సాయిప్రసాద్, సిసోదియా ఉన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ నిర్ణయాలు పరిశీలిస్తే సీనియారిటీతో సంబంధం లేకుండా ముందుగా పదవీ విరమణ చేసే వారికి అవకాశం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి.

# ఢిల్లీ వెళ్లిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని కీలక కార్యక్రమాలకు హాజరవడానికి వెళ్లనున్నారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు రేపు ఢిల్లీలో జరిగే మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్ శత జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొం టారు. వాజ్‌పేయ్ రాజకీయ మార్గదర్శకత్వం, దేశభక్తి, వంటి అనేక సేవలను గుర్తు చేసుకునేందుకు ఈ వేడుకనిర్వహిస్తున్నారు.వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా ఆయనకు చంద్రబాబు నివాళు లర్పించనున్నారు. అయితే 1980 నుంచి 2004 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వాజ్‌పేయ్, ఆ సమయంలో బీజేపీని అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టారని చెప్పవచ్చు. ఆయన నాయక త్వంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్డీయే కూటమిని ఈ సమా వేశంలో ఎన్డీయే కూటమిలో భాగమైన వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికా రులు, బీజేపీ నేతలు పాల్గొని, దేశ రాజకీ యాలపై సమీక్ష, చర్చలు జరిపే అవకాశం ఉంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 344273
2nd Prize Rs.7000/- 04725
3rd Prize Rs.3500/-
09985 11113 16584 35874 35959
50304 60831 68094 73912 86858
4th Prize Rs.200/-
0340 1082 4168 5228 5663
6352 7098 7187 7661 8886
5th Prize Rs.100/-
0329 2482 4190 4513 5114
6839 7042 7065 8085 9488
6th Prize Rs.50/-
0189 1704 4186 6422 7781 8893
0275 1828 4427 6489 7883 9071
0418 2206 4488 6538 7923 9248
0586 2288 4636 6597 7946 9269
0743 2459 4678 6964 8015 9356
0763 2546 4702 6993 8023 9369
0924 2633 4911 7175 8025 9433
0958 2711 5038 7183 8087 9482
0984 2997 5071 7214 8174 9487
1186 3011 5180 7307 8322 9496
1221 3030 5306 7357 8377 9524
1389 3254 5442 7358 8431 9600
1419 3261 5495 7399 8524 9687
1509 3423 5538 7434 8540 9795
1520 3515 5669 7663 8585 9862
1573 3708 5795 7726 8636
1604 4093 6194 7758 8727

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 646579
2nd Prize Rs.7000/- 92914
3rd Prize Rs.3500/-
03659 11255 14688 22673 24242
36379 42651 64900 87077 89072
4th Prize Rs.200/-
0279 2094 2888 3118 3561
4150 4400 5159 6107 7722
5th Prize Rs.100/-
0951 1215 1489 2741 3111
4607 4982 8015 9378 9658
6th Prize Rs.50/-
0131 1375 2862 4481 6258 8372
0137 1411 3100 4520 6346 8472
0238 1438 3109 4756 6348 8523
0305 1627 3133 4815 6361 8621
0393 1814 3337 4926 6627 8813
0394 2078 3355 4948 6651 9016
0505 2244 3413 4964 6674 9184
0529 2252 3560 5032 6737 9665
0699 2303 3569 5203 6768 9700
0777 2359 3676 5287 7192 9705
0853 2473 3840 5371 7207 9744
0879 2571 3859 5646 7273 9884
0966 2601 4029 5819 7569 9937
0995 2705 4269 5865 7762 9958
1138 2712 4334 5996 8027 9974
1140 2716 4382 6153 8046
1228 2762 4460 6176 8128

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 448882
2nd Prize Rs.7000/- 76690
3rd Prize Rs.3500/-
17852 19377 45517 53709 55218
56119 56716 62809 93085 97570
4th Prize Rs.200/-
2440 2615 3973 4130 4137
5704 6566 7208 8168 9171
5th Prize Rs.100/-
0802 0884 2955 3175 3877
4600 7225 7433 7542 9113
6th Prize Rs.50/-
0016 2055 3120 5096 7391 8580
0090 2068 3179 5116 7664 8670
0458 2160 3380 5202 7707 8720
0479 2162 3552 5573 7765 8749
0622 2302 3659 5626 7934 8852
0828 2306 3733 5634 8022 8929
0843 2342 3964 6086 8081 9021
0879 2381 4014 6137 8103 9310
0949 2421 4086 6258 8153 9478
1101 2521 4147 6342 8254 9548
1141 2642 4697 6449 8275 9654
1198 2693 4726 6913 8293 9756
1296 2710 4733 7011 8339 9889
1322 2730 4801 7033 8367 9902
1428 2757 4937 7097 8383 9942
1475 2774 5045 7310 8513
1522 2835 5077 7355 8566

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 612999
2nd Prize Rs.7000/- 42254
3rd Prize Rs.3500/-
14834 22526 42803 65051 77927
78686 88680 89356 89947 90172
4th Prize Rs.200/-
0568 0720 2183 2241 2272
2358 2779 3798 5776 6588
5th Prize Rs.100/-
0240 3122 3591 3893 4218
4329 4795 5405 6919 8125
6th Prize Rs.50/-
0029 1599 3092 4530 6134 8292
0060 1631 3260 4538 6318 8390
0159 1763 3269 4735 6458 8570
0176 1904 3361 4818 6553 8622
0212 1923 3388 5118 6868 8722
0453 1958 3492 5241 6903 8725
0483 2011 3581 5319 7037 8742
0515 2027 3627 5342 7242 8798
0708 2094 3660 5419 7278 8981
0806 2116 4083 5507 7373 9090
0997 2161 4089 5546 7490 9159
1296 2218 4240 5755 7564 9220
1522 2415 4244 5773 7815 9411
1557 2611 4289 5868 7911 9699
1562 2712 4356 5885 8001 9974
1566 2868 4382 5902 8153
1585 2890 4494 6046 8159

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 722797
2nd Prize Rs.7000/- 59108
3rd Prize Rs.3500/-
04086 06790 13721 29812 49115
55834 69940 70241 78444 78944
4th Prize Rs.200/-
0465 1234 1620 1682 2822
4912 5158 6843 8661 9055
5th Prize Rs.100/-
0916 1685 2138 3754 4099
4624 6554 9154 9160 9322
6th Prize Rs.50/-
0013 2078 4087 5841 7163 8551
0065 2103 4143 5930 7236 8631
0146 2152 4227 6077 7307 8702
0300 2178 4308 6114 7596 8896
0399 2541 4565 6116 7605 9069
0455 2841 4744 6188 7621 9096
0554 2903 4870 6415 7641 9182
0627 2917 4880 6448 7676 9224
0790 3144 4926 6470 7740 9401
0818 3184 5043 6488 7779 9413
1235 3465 5099 6528 7806 9637
1451 3467 5154 6535 7828 9681
1584 3504 5275 6553 8174 9692
1684 3599 5535 6576 8183 9717
1693 3796 5552 6708 8341 9722
1884 3804 5613 7059 8486
2068 4031 5795 7133 8527

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 837437
2nd Prize Rs.7000/- 46260
3rd Prize Rs.3500/-
09169 20644 23320 61852 65538
65857 79168 88805 91353 97873
4th Prize Rs.200/-
0255 1238 1499 3926 4263
4624 5095 5581 7863 9425
5th Prize Rs.100/-
0765 2073 2431 2595 2910
5624 6115 8256 9063 9383
6th Prize Rs.50/-
0056 1177 2815 3977 6231 8593
0071 1356 2918 4116 6275 8712
0102 1358 2992 4234 6362 8826
0112 1364 3046 4394 6449 8886
0118 1365 3080 4657 6773 9223
0198 1449 3092 4658 6801 9230
0234 1503 3126 4798 7030 9233
0276 1662 3157 4813 7395 9294
0322 1707 3238 4815 7500 9431
0344 1845 3388 5254 7698 9755
0510 1870 3615 5646 7706 9756
0888 1945 3684 5834 7779 9763
1120 1993 3748 5856 7805 9825
1155 2203 3826 5937 8198 9861
1168 2248 3875 5945 8261 9961
1169 2563 3893 6086 8476
1170 2712 3951 6169 8514

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 272948
2nd Prize Rs.7000/- 55684
3rd Prize Rs.3500/-
40369 43779 61213 62452 83412
83476 87764 88158 95333 99860
4th Prize Rs.200/-
1384 1985 2073 3898 3963
4856 6313 7008 7036 7057
5th Prize Rs.100/-
3335 5040 7422 7563 7672
7873 7930 8319 9873 9984
6th Prize Rs.50/-
0083 2037 3239 4837 6894 8753
0555 2145 3537 4863 6923 8942
0676 2161 3554 4994 7004 9024
0834 2294 3564 5004 7006 9166
1005 2350 3740 5023 7009 9250
1100 2550 3769 5315 7177 9389
1111 2554 3776 5561 7221 9390
1147 2693 3970 5612 7452 9417
1282 2748 3978 5615 7710 9535
1379 2750 4119 5713 7923 9703
1406 2864 4198 5933 8049 9742
1515 2885 4206 5994 8067 9833
1610 2930 4338 6053 8135 9903
1704 2937 4524 6056 8289 9924
1830 2939 4652 6150 8308 9980
1848 3004 4801 6151 8357
1895 3216 4825 6730 8363

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 549781
2nd Prize Rs.7000/- 45268
3rd Prize Rs.3500/-
07670 20374 27675 34059 43969
44038 61552 82943 90332 96166
4th Prize Rs.200/-
0512 2052 3206 3717 6232
6524 8106 8882 9142 9492
5th Prize Rs.100/-
0547 1683 3208 3961 4576
5118 5799 6146 7064 7414
6th Prize Rs.50/-
0013 1672 3330 5121 7197 8424
0304 2000 3385 5308 7426 8430
0657 2028 3414 5390 7431 8561
0661 2080 3513 5417 7492 8843
0676 2090 3949 5426 7542 9022
0701 2209 3967 5437 7565 9049
0834 2277 3989 5563 7581 9088
0838 2440 4111 6472 7624 9165
0908 2543 4112 6607 7849 9182
1002 2718 4214 6669 7911 9274
1067 2917 4442 6737 7913 9485
1168 2950 4477 6918 7947 9533
1171 2995 4600 6930 7963 9629
1366 3067 4753 6973 8006 9741
1541 3223 4759 7054 8130 9793
1622 3269 4809 7172 8288
1645 3311 5039 7188 8294

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 165288
2nd Prize Rs.7000/- 44098
3rd Prize Rs.3500/-
02987 06694 26334 48077 52098
53646 65180 82879 89918 97374
4th Prize Rs.200/-
0269 0395 1357 1593 1747
4320 7663 7914 8852 9474
5th Prize Rs.100/-
1713 1864 4147 4999 5499
6424 6425 7221 8472 8870
6th Prize Rs.50/-
0068 1466 3044 5154 7756 8736
0083 1643 3319 5328 7792 8798
0273 1669 3364 5554 7888 8880
0288 1861 3435 5660 7924 8999
0353 2165 3745 5669 7958 9053
0398 2212 3879 6027 7972 9086
0562 2234 3889 6129 8090 9151
0746 2298 4004 6703 8166 9230
0821 2395 4063 6722 8178 9241
0858 2584 4289 6883 8205 9313
0915 2645 4371 6903 8240 9476
1177 2686 4552 6909 8386 9510
1186 2698 4800 7231 8415 9542
1221 2769 4851 7529 8442 9727
1227 2874 5064 7572 8528 9976
1317 2875 5111 7687 8603
1338 2977 5124 7725 8681

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 326273
2nd Prize Rs.7000/- 04887
3rd Prize Rs.3500/-
07253 45947 46052 48090 48638
53777 64863 76810 90306 92455
4th Prize Rs.200/-
0931 1393 1566 2139 3079
3447 6318 6572 6790 8164
5th Prize Rs.100/-
0366 0974 1166 1246 1288
1781 2359 3171 3889 6191
6th Prize Rs.50/-
0110 2409 3507 4999 6676 8505
0151 2466 3570 5091 6766 8524
0194 2522 3664 5122 6934 8526
0343 2570 3799 5402 7034 8577
0518 2594 3880 5420 7058 8653
0809 2652 3931 5427 7115 8792
1054 2927 4204 5484 7215 8825
1398 2930 4207 5667 7217 8962
1517 2939 4331 5706 7221 9052
1584 3020 4364 5708 7247 9152
1639 3126 4394 5827 7630 9259
1864 3146 4421 5862 7829 9652
1885 3157 4498 5898 8141 9713
1888 3247 4720 6081 8261 9791
2097 3319 4749 6123 8303 9820
2227 3332 4758 6141 8426
2258 3356 4767 6381 8496

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 454474
2nd Prize Rs.7000/- 76721
3rd Prize Rs.3500/-
19124 21202 21558 32948 43924
54145 65201 76337 87668 98478
4th Prize Rs.200/-
0423 2091 2510 2924 3528
4700 5064 5624 6521 9308
5th Prize Rs.100/-
0268 0745 2233 3900 4695
5784 6877 6924 8439 9986
6th Prize Rs.50/-
0145 1368 3066 4483 5940 6949
0190 1492 3173 4623 5976 7198
0351 1502 3201 4658 6007 7648
0382 1786 3211 4983 6018 7667
0511 1815 3334 5123 6169 7808
0520 1894 3377 5150 6178 7944
0598 2040 3685 5192 6340 7967
0720 2104 3688 5260 6468 7994
0895 2338 3742 5382 6540 8237
0918 2344 3747 5552 6570 8837
1048 2373 3877 5591 6670 9155
1058 2502 3884 5619 6736 9329
1066 2584 3955 5656 6747 9334
1161 2713 4056 5693 6782 9831
1245 2715 4117 5741 6822 9938
1297 2790 4309 5807 6878
1363 2928 4359 5937 6937

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 153861
2nd Prize Rs.7000/- 64586
3rd Prize Rs.3500/-
18383 29215 29993 31601 42404
53319 64305 75808 86972 97253
4th Prize Rs.200/-
0574 1039 1352 1875 3877
5345 5400 6460 9099 9685
5th Prize Rs.100/-
1076 1436 2138 3067 3921
5684 5959 5982 6862 9247
6th Prize Rs.50/-
0016 1689 3060 4718 6397 8627
0067 1729 3076 4781 6443 8791
0150 1791 3163 4889 6621 8834
0202 1926 3411 5014 6639 8854
0339 2015 3426 5028 6745 8967
0462 2280 3428 5053 6746 9026
0497 2391 3445 5236 6945 9152
0557 2464 3529 5317 7025 9172
0703 2483 3537 5346 7475 9463
0817 2515 3579 5407 7553 9531
0822 2571 3615 5475 7568 9759
0986 2586 3616 5495 7757 9779
0988 2768 3976 5521 7899 9841
1184 2804 4083 5634 7927 9943
1408 2849 4150 6114 7949 9968
1474 2851 4329 6207 8449
1688 2934 4505 6254 8564

# సిఎం చంద్రబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు

>> తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడు స్తూ సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. ప్రేమ, కరుణ, సహ నం, దయ త్యాగ గుణాలను అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసు కుందాం. సర్వ మానవాళికి మేలు కల గాలని ప్రభువును ప్రార్థిద్దాం.

# సంజయ్‌పై ఎసిబి కేసు

>> సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్వ్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించకపోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు సుమారు 2 కోట్ల రూపాయల మేర నష్టం కలిగించారుఖి అని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి 2 వేరు వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా ఇప్పటికే సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయగా తాజాగా ఏసీబీ కేసు నమోదు చేసింది.సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ సంస్థల ఖాతాల్లో జమ అయిన డబ్బు ఎవరు విత్‌డ్రా చేశారు? అంతిమంగా ఎవరి వద్దకు చేరిందనే దానిపై ఏసీబీ విచారణ చేయనుంది. క్రిత్వ్యాప్, సౌత్రికా 2ఒకే చిరునామాలో ఉన్నాయని, క్రిత్వ్యాప్ టెక్నాలజీస్ డొల్ల కంపెనీ అని విజిలెన్స్ తేల్చింది. ఆ డొల్ల కంపెనీ ఏర్పాటు వెనక ఎవరు ఉన్నారు? ఎందుకు ఏర్పాటు చేశారు? నిధులు ఎలా పక్కదారి పట్టించారనేదానిపై ఏసీబీ అధికారులు వివరాలు సేకరించనున్నారు.

# కాకాణి అనుచరుడిపై కేసు నమోదు

>> స్టేషన్లో ఉంచి ఉదయం వెంకటాచలం కి తీసుకొని వచ్చి విచారించారు.శేషయ్య వెంట మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో రావడం తో మంగళవారం శేషయ్య ను నెల్లూరు కోర్టు లో హాజరు పరచగా న్యాయ మూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు

**అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు:** రాజకీయంగా ఎదురు కోలేక అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి,జైలుకు పంపినా భయపడే ప్రసక్తేలేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.అధికారం శాశ్వతంకాదని అక్రమ కేసులు బనాయించిన అధికారులకు తిరిగి మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు.

# 2027 చివరికి 'జమిలి'

>> కోవిడ్ సమయంలో కూడా సంక్షేమాన్ని ఆపలేదన్నారు. కార్యకర్తలు కాలరు ఎగరేసుకునేలా పాలన చేశామని అధైర్య పడవద్దు అన్నారు. 2027 చివరిలో జమిలి ఎన్నికలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అని మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అన్నారు. ప్రతికార్యకర్తకు అండగా ఉంటాం అని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలతో పాటు ఇటీవల కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను కడప నాయకులు వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్పొరేషన్లలో బలం లేకపోయినా టీడీపీ నేతలు పెత్తనం కోసం ఎలా పాకులాడుతున్నారో తమ అధినేతకు వివరించగా అందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందిస్తూ మాట మీద నిలబడితే ప్రజలు వాస్తవాలను తెలుసుకుని ఆదరిస్తారని అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం మనం ప్రజల కోసమే పోరాడాలి అని ఆయన నేతలకు సూచించారు.కూటమి ప్రభుత్వం వాళ్ళు ప్రజల దగ్గరకు వెళ్ళాలంటే భయపడే పరిస్థితి నెలకొంది అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా చిన్నపిల్లలతో సహా నీకు రూ.15 వేలు, నీకు రూ.15 వేలు అని వారి తల్లులైతే నీకు రూ.18 వేలు, ఆ అమ్మలకు తల్లులు, అత్తలు కనిపిస్తే నీకు రూ.48 వేలు అని, 20 ఏళ్లు దాటిన పిల్లవాడు ఇంట్లో కనిపిస్తే రూ.36 వేలు అని, కండువా వేసుకుని ఇంట్లోంచి రైతు బయటకు వస్తే నీకు రూ.20 వేలు అని ఇంట్లో ఎవరినీ వదిలిపెట్టకుండా ఆశపెట్టారని చెప్పారు.

వారంతా మా డబ్బులు ఏమయ్యాయని నిలదీస్తారని ఏ టీడీపీ కార్యకర్త ఎవరి ఇంటికి వెళ్ళే పరిస్థితి లేదన్నారు. 2027 చివరిలో జమిలి ఎన్నికలు అంటున్నారు అని దీనితో చంద్ర బాబు లో వణుకు మొదలు అయిందని కానీ మనలో రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళుతున్నామన్నారు. మీకు నా తమ్ముడు అవినాష్ అందుబాటులో ఉంటాడని మీకు ఏ అవసరం వచ్చినా తనను కలవండని చెప్పారు. తప్పకుండా సాయం చేస్తారన్నారు. ఇడుపులపాయ లోని జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో జగన్మో హన్ రెడ్డి తల్లి మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, సుధీకర్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, సతీష్ రెడ్డితో పాటు వైఎస్ఆర్ బంధువులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 25-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
దశమి రా.10.30
చిత్త మ.3.21
వర్జ్యం : రా.9.36-11.23
దు.ఉ.11.53-12.37
శుభసమయం : ఉ.10.00-10.30
సా.5.30-6.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** గతానుభవముల వలన కొన్ని సమస్యల నుండి మీరు నేర్పుతో బయటపడతారు.

**వృషభం:** కళా, కథా, సాహిత్య సినీరంగాల వారికి అనుకూలం. శుభలేఖలను అందుకొంటారు.

**మిథునం:**మూఢనమ్మకములను వదిలిపెట్టండి. పిల్లల యొక్క విద్యావిషయముపై దృష్టిని పెడతారు.

**కర్కాటకం :** నిర్మాణపు పనులలో వేగం కనబడుతుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:**మీ ఆధ్వర్యంలో నడిచే సంస్థలకు కొన్ని అవార్డులు లభించవచ్చు. ఆర్థిక లాభం.

**కన్య :** మీరు చేసే దర్యాప్తులో కొన్ని ముఖ్య రహస్యాలు తెలుస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**తుల :** లావాదేవీలు క్లైయిమ్స్, ఆర్థిక పథకములు నిధుల వినియోగ విషయములో శ్రద్ధను వహించాలి.

**వృశ్చికం:**నూతన పెట్టుబడులకు తగిన సహాయం అందిస్తారు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**ధనుస్సు:** ఇంటా బయటా ఏర్పడిన సమస్యలు తీరుతాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారుతారు.

**మకరం:** మీ ప్రగతిని చూసి అసూయచెందే వారి సంఖ్య అధికమవుతుంది. మిత్రుల కలయిక.

**కుంభం:** కోర్టు కేసుల నుండి బయటపడతారు. పట్టుదలతో, నేర్పుతో ముందుకు సాగుతారు.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కేంద్రం నుంచి నిధులు తెస్తా!



### - జిల్లా అభివృద్ధి బాధ్యత మీదే
### - దిశ కమిటీ సమీక్షలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 24 ప్రభాతవార్త** :కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా మరింత ప్రగతి సాధించేలా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలని, జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) చైర్మన్, కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన 'దిశ' సమీక్ష సమావేశంలోఆయన మాట్లాడారు. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులు ప్రణాళికలు రూపొందిస్తే ఎన్డీఏలో కేంద్రమంత్రిగా ఉన్న తాను ఆయా కేంద్ర ప్రభుత్వ శాఖలతో మాట్లాడి, ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు జరిగేలా చూస్తానని చెప్పారు. జిల్లా అభివృద్ధికి కావల్సిన నిధులు, పనుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా సీఎం ఆవాస్ యోజన, టిడ్కో ఇళ్లు, జలజీవన్ మిషన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తదితర శాఖలపై అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షించుకోవల్సి ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ సరైన ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో గత ఏడాది ఉపాధి హామీ పథకానికి సంబంధించిన ఒక్క శ్రీకాకుళం జిల్లాలోనే రూ.230 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని, గడచిన ఐదేళ్ల లెక్క చూస్తే రూ.1000 కోట్లుకు పైగా పనులు చేసుకోలేకపోయామని, ఇది క్షమార్హం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం శాసనసభ్యులు బెందాళం అశోక్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులతో ఉద్దానంలో గత ప్రభుత్వం చేపట్టిన మంచినీటి పథకంలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందని అన్నారు. పాత పథకానికి చెందిన ట్యాంకులను మళ్లీ వినియోగిస్తూ ఇప్పుడు తాగేందుకు నీరు కూడా రాకుండా చేశారన్నారు. ఉద్దానం పథకంలో గతంలో పని చేసిన వారిని తొలగించి అన్యాయం చేశారని, దీనిపై ఒక్కరోజు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించాలని కలెక్టర్‌ను కోరారు. ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతోపెద్ద కుంభకోణమే చేసిందని ఆరోపించారు. ఇళ్లు కట్టని వారికి డబ్బులు వేసి, కట్టిన వారికి మొండిచేయి చూపారని, తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాను హైకోర్టుకు వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, నరసన్నపేట, పలాస, శ్రీకాకుళం ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష, గొండు శంకర్‌లు వారి నియోజకవర్గాల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జెడ్పీ సీఈఓ శ్రీధర్‌రాజా, సీపీఓ ప్రసన్నలక్ష్మి, 33 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు హాజరయ్యారు.

# వ్యవసాయం సంస్కృతిగా గుర్తించాలి

## - రైతు దినోత్సవంలో వక్తలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం ప్రతి ఒక్కరు సంస్కృతిగా గుర్తించాలని పలువురు అన్నారు.మన జీవితంలో వ్యవసాయం కీలకమైందన్నారు.నిజానికి వ్యవసాయమే మన దేశంలో అత్యంత పెద్ద ఆర్థిక వనరుగా గుర్తించాలన్నారు.ఈ విషయాన్ని అందురు గుర్తించాలన్నారు.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో మార్పులు తీసుకుని రావాలన్నారు.రైతన్న సేవలు దేశ ప్రగతి రథచక్రాలు వారికి సముచిత స్థానం కల్పిస్తూ శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ పవార్ ఆధ్వర్యంలో ఘనంగా ఫార్మర్స్ డే వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ వైవిఎల్ నాయుడు రైతులను గౌరవిస్తూ పలువురు రైతన్నలను ఘనంగా సన్మానించారుఅనంతరం సి ఐ వైవియల్ నాయుడు మాట్లాడుతూ ముందుగా శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ ఫార్మర్స్ డే వంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థులలో వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగిస్తున్నందుకు వారికి అ బి ॱ ం ద ॱ ల ం తెలియజేస్తూ,ప్రతి విద్యార్థి ని భవిష్యత్తులో ఏమవుతావని అడిగితే డాక్టర్, ఇంజనీర్, కలెక్టరు అంటారే కానీ వ్యవసాయం చేస్తానని ఎవరు అనరు.ఈ భావన మారాలి వ్యవసాయంలో కూడా విప్లవాత్మక మార్పులు వచ్చాయని లాభాల పంటలు పండించి ఒక డాక్టర్, ఇంజనీర్ కంటే ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు.అలాగే స్కూల్ యాజమాన్యం కూడా విద్యార్థులలో ఒక ఆలోచన కలిగే విధంగా ఇలాంటి ప్రోగ్రామ్ చేయటం ఎంతైనా అభినందించదగినది అని అన్నారుఈ కార్యక్రమంలో ఎజిఎం మురళీ ఆర్ ఐ వినోద్ పాల్గొన్నారు.



రైతును సత్కరిస్తున్న దృశ్యం



## క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### మంత్రి పార్థసారథి

**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:**కిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరి ఇంటిలోనూ సంతోషాలు నింపాలని క్రిస్మస్ పండగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, త్యాగానికి ప్రతీకైన యేసు క్రీస్తు బోధనలు ప్రతీ ఒక్కరికీ అనుసరణీయమన్నారు. ప్రేమ, శాంతి, దయాగుణాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తియేసు క్రీస్తు అని ప్రతీ ఒక్కరూ ప్రేమ, దయాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రేమ, దయాగుణాన్ని ఇతరులకు పంచాలని క్రీస్తు ప్రజలకు బోధించడమే కాక, జీవించి చూపించారన్నారు. క్రైస్తవ సోదర, సోదరీ మణులందరూ క్రిస్మస్ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

## రూ.642.82 కోట్ల విలువైన 2.79 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### సంతృప్తి వ్యక్తం చేస్తున్న రైతులు

**ఏలూరు,డిశంబరు,24: ప్రభాతవార్త:** ఏలూరు జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు వేగంగా జరుగుతుంది.రైతుల నుంచి చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లు,బిల్లుల చెల్లింపులపై రైతులు సృంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో రైతుల నుంచి ప్రభుత్వం ధాన్యం సేకరిస్తున్న విధానం బాగుందని పలువురు రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జిల్లాలో పలుమార్లు పర్యటించి ధాన్యం సేకరణ తీరును జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహార్ కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు వి.శ్రీలక్షి ్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిల ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు సాఫీగా, సజావుగా జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించారన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో రైతుల నుంచి 244 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇంతవరకు 35 వేల 706 మంది రైతుల నుంచి 2,79,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.రైతు కోరిన రైస్ మిల్లుకు తరలించేందుకు 82,64,849 గోనే సంచులను 2345 వాహనములను వినియోగించారు. ఇంతవరకు 642.82 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేయగా అందులో ఇప్పటికే 584.95 కోట్ల రూపాయలను రైతుల యొక్క వ్యక్తిగత ఆధార్ అనుసంధానిత బ్యాంక్ ఖాతాలలో జమచేశారు. మరో రూ.56.19 కోట్ల జమ చేయు ప్రక్రియలో ఉందన్నారు.అదేవిధంగా గత ధాన్యం బకాయిలకు సంబంధించి ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రైతులకు రూ.472 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది.

# ఆధ్యాత్మిక నగరంలో అన్నమయ్యకు అపచారం !

## - విగ్రహాం తలపై అన్యమతదేవుని టోపీ

**తిరుపతి,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనేగాక ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, యాత్రాస్థలంగా ఖ్యాతిచెందిన తిరుపతి నగరంలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై సంకీర్తనలు రచించి ఆలపించినతొల వాగ్గేయకారుడు అన్నమయ్య విగ్రహానికి అపచారం జరిగింది. హిందూ మతాన్ని,విశ్వాసాలను దెబ్బతీసేలా అన్నమయ్య విగ్రహాం తలకు గుర్తుతెలియని వ్యక్తులు అన్యమతదేవుని టోపీ పెట్టడం సంచలనంగా మారింది. ఓవైపు దేశవ్యాప్తంగా హిందూమత విశ్వాసాలు కాపాడాలని, హిందు మతాన్ని ,ధర్మాన్ని వ్యాప్తిచేయాలని హిందూసంఘాలు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రచారం సాగిస్తున్న వేళ ,ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న సమయంలో క్రిస్‌మస్ పర్వదినం ముందురోజు తిరుపతిలో ఈ ఘటన చోటుచేసుకోడం కలకలం రేపింది. తిరుపతి నగరంలో ప్రతి కూడలికి ఒక ఆధ్యాత్మిక పేరు, మహానీయుల పేర్లు తో అక్కడ



విగ్రహా లను ప్రజా సంఘాలేగాక టిటిడి, నగర పాలక సంస్థ ఏర్పాటు చేసింది. తిరుపతిలో సబ్‌క లెక్టర్ కార్యాల యానికి ,ఏఐఆర్ కేంద్రా నికి సమీపం లోనే ఉన్న రద్దీగా ఉండే ఏఐఆర్ బైపాస్ మార్గంలోని అన్నమయ్య కూడ లిలో టిటిడి కొన్నేళ్ళ క్రిందట అన్నమయ్య విగ్రహాన్ని నెలకొల్పింది. ఈ విగ్రహానికి ప్రతిరోజూ ఆధ్యాత్మిక వేత్తలు, టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు పూలదండలు వేసి పూజలు చేస్తుం టారు. మంగళవారం ఉదయం అన్న మయ్యవిగ్రహానికి ఓ అన్యమతదేవుని టోపీని ధరింపజేయడం సంచలనంగా మారింది. అయితే ఇక్కడ ఈ కూడలిలో పరిసరాల్లో సిసి కెమెరాలు ఉన్నాయి. నిఘానీడలో ఈ అపవిత్రతకు, అపచారానికి ఒడిగట్టిందెవరనేది మాత్రం మీస్టరీనే. అసలు సాహసం చేసిందెవరనేది తెలియడం లేదు. మంగళవారం ఉదయం భజరంగదళ్ కార్యకర్తలు ఈ విషయం తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. విగ్రహానికి ఉన్న అన్యమతదేవుని టోపీని గుర్తించి ఆందోళనకు దిగారు. ఈ విషయంపై మంగళవారం తిరుమలలోనే ఉన్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు. ఇఒ శ్యామల రావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులకు సమాచారం తెలియడంతో ఇలాంటి సంఘట నలపై కఠినంగా వ్యవహరిస్తామని, పోలీసులు విచారణ చేయాలని ఆదేశించామన్నారు. పోలీసులు పరిసరాల్లోని సిసికెమెరాల పుటేజీని పరిశీలించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు.



## భక్తులకు అన్నప్రసాదంతో బాటు మామిడి జ్యూస్ అందించండి

### - పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహాన్ వినతి

**తిరుమల,డిసెంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు టిటిడి రుచిగా,శుచిగా అందిస్తున్న అన్నప్రసాదాలతోబాటు మామిడి జ్యూస్ అందించి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని చిత్తూరు జిల్లా పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీమోహాన్ కోరారు. చిత్తూరు. తిరుపతి జిల్లాల్లో 4లక్షలు మామిడి రైతు కుటుంబాలు ఉన్నాయని, ప్రతి ఏటా పంటచేతికి వచ్చే సమాయానికి గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మామిడి రైతులకు మద్దతుగా టిటిడి తమ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమలలో శ్రీవారి భక్తులకు అన్నప్రసాదంతోబాటు మామిడిజ్యూస్ పంపిణీ చేయాలని సూచించారు. క్యూలైన్లు, నడక దారుల్లో భక్తులకు మామిడిజ్యూస్ అందించడం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని తెలిపారు. మామిడిజ్యూస్ పంపిణీ వల్ల రైతులు, కూలీలు, జ్యూస్ ఫ్యాక్టరీల కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, ఇది వారందరికీ ఆర్థిక ప్రయోజనం కలిగిస్తుందని ఎమ్మెల్యే మురళీమోహాన్ మంగళవారం తిరుమలలోని బోర్డు సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామల రావును కలసి వినతిపత్రం అందించారు. భక్తులకు కూడా విశేష అనుభూతిని అందిస్తుందని అన్నారు.

# మాజీ మంత్రి పేర్ని నాని, ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**విజయవాడ,.డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయం చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నాని , ఆయన కుమారుడు కిట్టు వేసిన పిటిషన్లపై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. విచారణకు హాజరుకావాలంటూ మచిలీపట్నం పోలీసులు ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పేర్నినాని, ఆయన కుమారుడు పేర్ని కృష్ణమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. అయితే ఈ నెల 22న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారని న్యాయమూర్తి గుర్తుచేశారు. గడువు ముగిసిన నేపథ్యంలో పిటిషన్ విచారణపై న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యాజ్యం ఉపసంహారణకు అనుమతి ఇవ్వాలని, తిరిగి పోలీసులు నోటీసులు ఇస్తే కోర్టును ఆశ్రయించేందుకు వెసులుబాటు ఇవ్వాలని న్యాయస్థానాన్ని న్యాయవాదులు అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అంగీకారం తెలిపారు. మచిలీపట్నంలో వైసీపీ నేత పేర్నినాని సతీమణి జయసుధ మచిలీపట్నంలోని తన గోడౌన్‌ను పౌరసరఫరాల శాఖకు లీజుకిచ్చారు. అయితే ఇందులో నిల్వ చేసిన రేషన్ బియ్యం మాయం అయ్యాయని పేర్కొంటూ చింతం కోటిరెడ్డి అనే అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ బెయిల్ పిటీషన్ మరోసారి వాయిదా పడింది. పీపీ సెలవులో ఉండటంతో మరోసారి బెయిల్ పిటీషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. ఈరోజు ప్రాసిక్యూషన్ తరపున కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సెలవు పెట్టారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హాజరుకాకపోవటంతో పిటిషన్‌ను న్యాయమూర్తి ఈనెల 27కు వాయిదా వేశారు. అలాగే కౌంటర్ దాఖలు విషయంలో పోలీసుల తీరుపై కూడా జడ్జి అసహనం వ్యక్తం చేశారు.పేర్నినాని సతీమణి జయసుధ బెయిల్ పిటిషన్‌పై వాయిదా పడటం ఇది నాలుగోసారి. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధ పేరిట ఉన్న గోదాముల్లో రేషన్ బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో సుమారు 187 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించినట్టు వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు బయటకు వచ్చినప్పటి నుంచి పేర్నినాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గత పది రోజులుగా పేర్ని నాని సతీమణి జయసుధ అజ్ఞాతంలో ఉన్నారు. కొద్దిరోజుల క్రితం పేర్నినాని బయటకు వచ్చి హైకోర్టును ఆశ్రయించారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బెయిల్‌పై క్లారిటీ వచ్చే వరకు పేర్నినాని సతీమణిని బయటకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. మరోవైపు పేర్నినాని భార్యపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఇటీవల పేర్నినాని కుటుంబానికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. విచారణకు సహకరించాల్సిందిగా పేర్నినాని ఇంటికి వెళ్లి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే పేర్నినాని ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులను అంటించారు.

## సిఎం చంద్రబాబుకు వాకర్స్ రూ.5లక్షల విరాళం

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం సహాయ నిధికి విజయవాడ పటమట లంక వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు విరాళం ఇచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబుని కలిసి రూ.5 లక్షల చెక్కును అందించారు. అందజేసిన వారిలో గద్దం బుచ్చారావు, మన్నెం శ్రీనివాసరావు, కడియాల మురళీ కృష్ణ, ద్రోణవల్లి సుధాకర్, కాట్రగడ్డ రామకోటేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు, ధూళిపాళ్ళ కృష్ణమూర్తి ఉన్నారు.



## రాజ్యాంగంపై బిజెపికి అభిమానం లేదు..


### అమిత్ షాని ప్రధాని వెనకేసుకొస్తున్నారు!

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ డిసెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజ్యాంగంపై బీజేపీక అభిమానం లేదని ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ అన్నారు. పార్లమెంట్‌లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్‌షా అవమానపరిచాడని, ఆయనను ప్రధాని మోడీ వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని డిసెంబర్ 30 వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తాం అని తెలిపారు. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసిందన , సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందిం చడం లేదన్నారు. ఆదాని అంశంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? అని రామకృష్ణ ప్రశ్నించారు. విజయవాడ దాసరి భవన్‌లో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్, ఇతర నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి శత వార్షికోత్సవాలు ప్రారంభం అవుతాయి. సీపీఐ శత వార్షికోత్సవ సభ ఖమ్మంలో 2026 డిసెంబర్ 26న జరుగు తుంది. దేశంలో కాంగ్రెస్ సీపీఐ మాత్రమే 100 సంవత్సరాల చరిత్ర ఉన్న పార్టీలు. సంవత్సరం పొడవునా శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి. 26 న విజయవాడలో శత వార్షికోత్సవ సభలు జరుగుతాయి అని చెప్పారు. పార్లమెంట్ లో డా బీఆర్ అంబేద్కర్‌ను కేంద్రమంత్రి అమిత్ షా అవమానపరిచారు . ప్రధాన అమిత్ షాని వెనకేసుకొస్తున్నారు. రాజ్యాంగంపై బీజేపీకి అభిమానం లేదు. రాజ్యాంగ పీఠిక మార్చాలని బీజేపీ ఎంపీ సుప్రీంకోర్టులో కేసు వేశారు. అమిత్ షాని మంత్రి పదవి నుండి తొలగించాలని 30 వ తేదీన దేశ వ్యాప్తంగా ఆందోళన జరుగుతుంది. ఆదాని అగ్రిమెంట్‌పై అవకతవకలు జరిగాయని రాయటర్స్ పత్రిక రాసింది. సీఎం చంద్రబాబు కూడా ఆదాని అంశంపై స్పందించడంలేదు, ఆయన బయపడుతున్నారు. ఆదానీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలి, చిన్న చిన్న అంశాలపై స్పందిస్తున్న సీఎం ఈ అంశంపై ఎందుకు స్పందించడం లేదు ఆదాని అంశంపై పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడంలేదు? చంద్రబాబు నిద్ర పోతు న్నారా? లేక నిద్ర పోయినట్లు నటిస్తున్నారా? ఆదాని అంశంపై చర్యలు తీసుకొనే వరకు సీపీఐ పోరాట చేస్తుంది అని రామకృష్ణ తెలిపారు.

# అజ్మీర్ ఉరుసుకు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 24,ప్రభాతవార్త** ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాదించే ప్రఖ్యాత సూఫీ హాజరత్ సయ్యద్ ఖాజా గరీబ్ ఉన్ నవాజ్ చిష్టీ స్వాముల వారి 813వ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి అజ్మీర్ వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి మదార్ జంక్షన్ వెళ్లే నెంబర్ 07119 ప్రత్యేక రైలు 2025 జనవరి 2న గురువారం ఉదయం 7గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి శనివారం ఉదయం 5.15గంటలకు మదార్ జంక్షన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మదార్ జంక్షన్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07120 ప్రత్యేక రైలు జనవరి 9న గురువారం తెల్లవారుజామున 4గంటలకు మదార్ జంక్షన్ నుంచి బయలుదేరి శుక్రవారం రాత్రి 11గంటలకు తిరుపతి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రేణిగుంట,కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుతి ్,డోన్,కర్నూలు సిటీ,గద్వాల, మహబూబ్ నగర్,షాద్‌నగర్, కాచిగూడ,చర్లపల్లి, కాజీపేట్,పెద్దపల్లి, మంచిర్యాల,బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్,బల్హార్షా, చంద్రాపూర్ ,సెవగ్రామ్, నాగ్‌పూర్,ఆమ్లా, జుజ్హాపూర్, భోపాల్, ఉజ్జయిని,రత్లాం, మందాసోర్,నిమచ్, చిత్తౌర్ఘర్,భిల్వారా,విజయ్‌నగర్,నసిరాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి. తిరుపతి–అజ్మీర్–తిరుపతి ప్రత్యేక రైళ్లు : తిరుపతి నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 07734ప్రత్యేక రైలు జనవరి 3న శుక్రవారం ఉదయం 10.25గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి,ఆదివారం తెల్లవారుజామున 2గంటలకు అజ్మీర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అజ్మీర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07735ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 10న శుక్రవారం రాత్రి 11.20గంటలకు అజ్మీర్ నుంచి బయలుదేరి,ఆదివారం సాయంత్రం 4.15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గ మద్యలో ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల,బాపట్ల, తెనాలి, విజయవాడ, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్లు, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్షా,చంద్రాపూర్, సెవగ్రామ్, నాగ్‌పూర్, ఆమ్లా,భోపాల్,హిర్థారాం నగర్, ఉజ్జయిని, రత్లాం,మందాసోర్, నిమచ్,చిత్తౌర్ఘర్, భిల్వారా, విజయ్ నగర్, నసిరాబాద్ స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్–అజ్మీర్–హైదరాబాద్‌హైదరాబాద్ నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 07730 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జనవరి 3న శుక్రవారం సాయంత్రం 4గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం చేరుకుంటుంది.



## క్రిస్మస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** క్రిస్మస్ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి "ఎక్స్" వేదికగా శుభాకాంక్షలు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని వైయస్ జగన్ పేర్కొన్నారు. మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు

## - ముగ్గురు మృతి - మరో ముగ్గురికి గాయాలు

**కంచిలి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 24 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా కంచిలి మండ లం జక్కర గ్రామానికి దగ్గరలో జాతీయ రహ దారిపై మంగళ వారం ఉద యం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మహేం ద్ర ఎక్స్‌యువి 500 కారు అతివేగంగా విద్యుత్ స్తంభానికి ఢీకొట్టిన ఘటనలలో ముగ్గురు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీళ్లలో ఒకరు సంఘటనసమయంలో మృతి చెందగా మరో ఇద్దరు సోంపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే విశాఖపట్నంలోని సీతమ్మధారకు చెందిన ముత్త వెంకట రంగ రాజేష్ కుటుంబం ఒడిస్సా ప్రాంతంలోని జాజిపూర్ గొట్టగా తరిణి అమ్మవారి ఆల యానికి వేకువజామున బయలుదేరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
NIT NO.231-233/EE/R&B/VZM/2024-25 తేది: 20.12.2024
విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను పరిధిలో కోర్టు బిల్డింగ్ భవన నిర్మాణాలు కొరకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక తయారు చేయుటకు 3 పనులు కొరకు టెండర్లు పిలువబడ్డమైనది. 3 పనులు విలువ : రూ.17.54 లక్షలు. టెండరు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 10.01.2025 సా.4.00గం.ల వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ఆర్ & బి), విజయనగరం.
DIPR.NO. 14968/CL/ADVT/1/1/2022-23 తేది: 24.12.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No. 17/2024-25/SE(WSM&S)/E.E-II (WS-M)/DB/dt.: 21-12-2024.
Number of works - 2 Works, Value of Works (ECV): Rs. 111.84 Lakhs Downloading Starting Date-24-12-2024, Down loading Ending Date: 08-01-2025 Bid submission closing date 08-01-2025, Techniqual Qualification Stage 08-01-2025 Price bid (Commercial stage) 10-01-2025
Note: Further details @ www.apeprocurement.gov.in O/o. EE-II(WSM)-8187898428
For Comessioner

వార్త

రథం ఒకే చక్రంతో ఎలా నడవలేదో అలాగే కేవలం అదృష్టంతోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవ ప్రయత్నం ఈ రెండూ కార్యసాధన అనే రథానికి రెండు చక్రాలు.

న-డబ్ల్యు. ఎమర్సన్

# నాసిరకంతో ప్రజారోగ్యానికి చేటు!


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం, లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశానికి పట్టుగొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందనే చెప్పొచ్చు. అందరికి వైద్యం అనేదిఇన్నేళ్లు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ కోట్లాది మంది సకాలంలో వైద్యసహాయం అందక వచ్చీరాని నాటువైద్యం బారినపడి అసువులు కోల్పోతున్నారు. భారత్‌లో దాదాపు నలభైయేడు కోట్ల మందికి పైగా అత్యవసర మందులు అందుబాటులో లేవని అధికార గణాంకాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో మందుల వినియోగం రానురాను పెరిగిపోతున్నది. మధ్యతరగతి వారు పెట్టేఖర్చులో అధికశాతం మందుల కొనుగోళ్లకే వెచ్చిస్తున్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొనినకిలీ నాసిరకం మందులు విచ్చలవిడిగా తయారు చేసి మార్కెట్లో అమ్ముకుంటున్నారు. ఈ యేడాది కూడా లక్షలాది రూపాయల విలువైన నాసిరకం మందులుహైదరాబాద్‌లో పట్టుకున్నారు. గత రెండు,మూడు సంవత్సరాలుగా నిందితులు ఈ నాసిరకం మందులు అమ్ముకుంటు న్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ మందులతో ఎన్ని లక్షల మంది అనారోగ్యం పాలయ్యారో,ఎందరి ప్రాణాలుపోయా యో చెప్పలేని పరిస్థితి.వాస్తవంగా పట్టుబడుతున్ననకిలీ, నాసిరకం మందులు సరఫరా అవుతున్న దాంట్లో కొద్ది శాతం కూడా ఉండకపోవచ్చునని వైద్యవర్గాలే అంచనా వేస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు నమోదు అయితే అంతకురెట్టింపు స్థాయిలో నకిలీ, నాణ్యత లేని మందులు సరఫరా అవుతున్నట్లు చెప్తున్నారు. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న నకిలీ నాసిరకం మందులు ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటు చేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. ఇలా నకిలీ మందులు వాడడంతో గతంలో ఎందరో ప్రాణాలుగాలిలో కలిసిపోయాయి. ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటుంది. ముంబాయి నాసిరకం మందులతో డజన్ మందికి పైగా మరణించడం ఆనాటి ప్రభుత్వం జెస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువ స్థాయివరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను, అవినీతి ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు.ఆ నివేదికలో ఎన్నోప్రతిపాదనలు చేశారు. అవి కాగితాలకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత కూడా నిరాటంకంగా నాసిరకం మందులు విస్తారంగానే సరఫరా అవుతున్నాయి. మన దేశంలోనే కాదు ఇతర దేశాలకు భారత్ నుండి సరఫరా అవుతున్నమందుల్లో కూడా నాసిరకం ఉండడంతో దేశప్రతిష్ట కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నది.2022లో గాంబియాలో చోటుచేసుకున్న దుర్ఘటన ప్రపంచదేశాల్లో కలవరంరేపింది.భారత్‌లో తయారైన దగ్గుమందుల్లో ప్రమాదకర స్థాయిలో నిక్షిప్తమై ఉన్న విషపూరితాలు ఈ ఘటనకు కారణమని తెలిసింది. దీనిపై భారత్ ఔషధాల నాణ్యత, భద్రతలపై అంతర్జాతీయంగా చర్చ లేపింది. భారత్‌లో తయారయ్యే కొన్ని ఔషధాల వినియోగంలో అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థహెచ్చరించింది. భారతీయ ఔషధఉత్పత్తులను పెద్దఎత్తున వినియోగించే అమెరికాకు చెందిన ఎఫ్‌డిఏ ఇదే అంశంపై ఆందోళన వ్యక్తం చేసింది. భారతదేశంలో మందుల తయారీ కర్మాగారాలపై తనిఖీలు నామమాత్రంగా ఉన్నట్లు పేర్కొంది. మందుల తయారీ కర్మాగారాలపై పర్యవేక్షణ, తనిఖీలు నామమాత్రంగానే ఉన్నట్లు ఆయా దేశాలు పేర్కొంటున్నాయి. దేశంలో ప్రస్తుతం అమలవుతున్న ఔషధచట్టాలు 1945లో రూపొందించినవి.1988లో ఒకసారి, 2005లో మరొకసారి ఆ పాత చట్టాలకు సవరణలు చేసినా మారినపరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా మార్పులు చేపట్టలేదనే విమర్శలున్నాయి. ఉత్పత్తి ప్రక్రియలో పాటించాల్సిన పద్ధతులను చట్టాల్లో స్పష్టంగా లేకపోవడం వల్ల నాణ్యతాప్రమాణాలు దెబ్బతింటున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. చట్టాల్లో ఉన్నలొసుగులను ఆధారంగా చేసుకొని ఈ నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం రోజురోజుకు విస్తరించిపోతున్నది. ఈ నకిలీ మందులవల్ల జరుగుతున్న దుష్ప్రభావాలను అటుంచి జబ్బు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? వాడిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలుచేస్తున్నారు. దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు. దేశంలో వైద్యరంగం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో మొన్నటి కరోనా రక్కసి విజృంభణలో వెలుగుచూసింది. మందుల సంగతి అటుంచి కనీసమౌలిక వసతులు లేక ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. చివరకు ప్రాణవాయువు అందించలేకపోవడంతో ప్రాణాలు కోల్పోయారంటే మనవైద్యరంగం పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కనీసం కరోనా నేర్పిన గుణపాఠంనుంచి అయినా పాలకులు ఆ కోణంలో ఆలోచించి అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికీ మందులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మరోపక్క రకరకాల కొత్తకొత్త వ్యాధులు విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి వర్గాలు ఈ వ్యాధుల వలయంలో చిక్కుకుపోతున్నారు. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం మరింత క్లిష్టపరిస్థితులు ఎదుర్కో బోతున్నట్లు వైద్యనిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

నిజాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి. అప్పుడు అబద్ధాలను ఆశ్రయించాల్సిన అవసరమే ఉండదు.



రోజర్

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



సిసెరో

# జమిలితోనే ఎన్నికల వ్యవస్థకు సంస్కరణలా?

**ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇటు వంటి లోపాలు అత్యధికంగా ఉన్న ఎన్నికల వ్యవస్థను సంస్కరించకుండా జమిలి ఎన్నికలు జరపడం ఎంతవరకు సబబు? జమిలి ఎన్నికలు ఏవిధంగా ఆచరణ సాధ్యమో? ఏవిధంగా ప్రజలకు మేలు చేస్తాయో? మేధావులకు సైతం అంతు చిక్కడంలేదు. కనుక ఇప్పటికైనా మొదట ఎన్నికల వ్యవస్థలోని లోపాలను తొలగించేటట్లు చర్యలు చేపట్టి తరువాత జమిలి ఎన్నికల ఆచరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్యబద్ధంగా, వాస్తవ పరిస్థితికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తేనే దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్ని రకాలుగా మంచిది.**



కైలసాని శివప్రసాద్

వన్ నేషన్ వన్ ఎలెక్షన్ అనే నినాదంతో 129వ రాజ్యాంగ సవరణ ద్వారా దేశమంతా ఒకేపర్యాయం ఎన్నికలు జరపాలని కేంద్ర ప్రభుత్వం చాలా వేగంగా అడుగులు వేస్తూ ఉండడం గమనార్హం.అందులో భాగంగా ఉభయసభల్లో జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టేందుకు అవసరమైన అనుమతి కొరకు ఇటీవల పార్లమెంటులో జరిగిన ఓటింగ్‌లో 467 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ ఓటింగ్లో 269 మంది సభ్యులు బిల్లుకు అనుకూలంగా198 మంది సభ్యులు బిల్లుకు వ్యతిరేకంగా ఓటువేయడం జరిగింది. దీంతో పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు అనుకూలంగా మెజారిటీ సాధించడంతో జమిలి బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీకి కేంద్ర ప్రభుత్వం పంపింది. 90రోజుల్లో ఉభయ సభల ముందుకు ఈ బిల్లు తిరిగి రానుంది.ఉభయ సభల్లో సంపూర్ణ మద్దతు పొంది సుమారు 18 రాజ్యాంగ సవరణలు జరిగినప్పుడే జమిలి ఎన్నికల బిల్లు అమలులోకి వచ్చే అవకాశం ఉంది. బిల్లులో పొందుపరచిన ప్రకారం అంతా సవ్యంగా 2029 సంవత్సరంలోపు జరిగితేనే2034 లో దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపే అవకాశం ఏర్పడుతుంది. 2029 లోపు సవ్యంగా జరగకుంటే జమిలి ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఆలోపు కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తే జమిలి బిల్లు అటకెక్కే అవకాశాన్ని తోసిపుచ్చలేం. జమిలి బిల్లు ఆచరణతోపాటూ పలు అంశాలపై దేశవ్యాప్తంగా అధికభాగం ప్రజలకు, ప్రజాస్వామ్యవాదులకు, రాజకీయ పార్టీలకు అనేక అనుమానాలు ఉన్నాయి. దేశమంతా ఒకే పర్యాయం జమిలి ఎన్నికలు జరిగి ఒకవేళ కేంద్రంలో ఏ రాజకీయ పార్టీకి అధికారం చేపట్టేందుకు అవసరమైన సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏమిటి? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏమిటి? దేశమంతా ఎన్నికలు జరిగి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కొద్దికాలం తరువాత అదే పార్టీ అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది? అప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల పరిస్థితి ఏంది? దేశమంతా ఒకేపర్యాయం జరిగిన ఎన్నికల్లో ఏదైనా రాష్ట్రంలో అధికారం చేపట్టేందుకు ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాకుంటే అప్పుడు పరిస్థితి ఏంది? ఏ రాష్ట్రంలోనైనా అధికారంలో ఉన్నపార్టీ కొద్దికాలం తరువాత అధికారం కోల్పోతే అప్పుడు పరిస్థితి ఏంది ? సమాజంలో ఉన్న ఇటువంటి అనేక అనుమానాలపై యుద్ధప్రాతిపదికన స్పష్టత ఇవ్వవలసిన బాధ్యత కచ్చితంగా జమిలి ఎన్నికలకు కర్త,కర్మ, క్రియగా భావించే ప్రధాని నరేంద్ర మోడీ ఈ బిల్లును సమర్ధించే నాయకులు, పార్టీలపై అధికంగా ఉందనేది నిర్వివాదాంశం. ఇటువంటి అనేక అంశాలను నివృత్తి చేయకుండా జమిలి బిల్లుపై ఏకపక్షంగా ముందుకుపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదు. బిల్లులోని ప్రధాన అంశాలను ప్రజల ముందు ఉంచి వాటిపై ప్రజాభిప్రాయం స్వీకరించి ప్రజాభిప్రాయానికి తగ్గట్టుగా కేంద్రప్రభుత్వం అడుగులువేయడం ప్రజాస్వామ్య పరిపుష్టికి నిదర్శనంగా భావింపవచ్చు. వరుస ఎన్నికలతో దేశంలో అభివృద్ధి కుంటుపడడం ప్రజాధనం ఎక్కువగా ఖర్చు అవుతున్నందువలన దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరపాలని నిర్ణయంతీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెపుతూ ఉంది. జమిలి ఎన్నికల వలన ఒక శాతం మించి జిడిపి పెరుగుతుందని కూడా




కేంద్రప్రభుత్వం వెల్లడించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ పెద్దలు చెపుతున్నట్లు జిడిపి పెరుగుదల విషయంలో శాస్త్రీయత మాత్రం కానరావడం లేదు. ప్రజాధనం విషయంలో క్రమశిక్షణ పాటించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంత ఉందో ప్రజలపై అంతే ఉందనేది నిర్వివాదాంశం.ఎటువంటి ఆటంకాలు లేకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్యబద్ధంగా దేశమంతా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపి ప్రజాధనం ఆదా చేసే పరిస్థితి వాస్తవంగా ఉన్నట్లయితే దానిని అడ్డుకునే వారు ఎవరూ లేరు. కానీ ఉద్దేశ్యం ఏదైనా జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై మాత్రం కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం. జమిలి ఎన్నికలు కావాలని దేశంలోని ప్రజలు కోరుకుంటున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అదేసమయంలో సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను, ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని పటిష్టపరచాలనియావత్తు భారతదేశం కోరుకుంటుంది. కేంద్రప్రభుత్వం మాత్రం ఇవేమీ పట్టించుకోకుండా ఎన్నికల వ్యవస్థలో ఉన్న సర్వరోగాలకు జమిలి ఎన్నికలే నివారణి అన్నట్లు దేశవ్యాప్తంగా ఒకే పర్యాయం ఎన్నికలు జరిపేందుకు వేగంగా అడుగులు వేస్తూఉంది. భారతదేశ ప్రజాస్వామ్య విలువల గూర్చి, దేశ రాజ్యాంగం ప్రాముఖ్యత గూర్చి సుదీర్ఘ సమయం పాటూ ఇటీవల ఉభయసభల్లో ప్రజాప్రతినిధులు చర్చలు చేపట్టారు. అదే ప్రజాప్రతినిధులు ఏమాత్రం భేషజాలు లేకుండా ఒక పార్టీ ద్వారా గెలిచి సులభంగా, అశాస్త్రీయంగా ఇతర పార్టీలలోకి మారిపోతున్నారు. కొందరైతే ఒక పార్టీలో గెలుపొంది ఇతర పార్టీలోకి మారి మంత్రి పదవులు స్వీకరిస్తున్న వైనం ఇటీవలి కాలంలో ఎక్కువైపోయింది. ఇలా పార్టీలు మారిన వారందరూ తమ పదవీ కాలాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్నారు. మరికొందరు ప్రజాప్రతినిధులు అధికారం దక్కకపోవడంతో ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలుగా భావించే చట్టసభల్లోకి అడుగుపెట్టడంలేదు.కానీ వీరు జీతాలు,ఇతర అలవెన్సులు ప్రభుత్వం ద్వారా లభించేఅన్ని సౌకర్యాలు పొందుతూఉండడం చర్చనీయాంశం. ఇటువంటి పరిణామాలన్నీ ప్రజాస్వామ్య విలువలను, దేశ రాజ్యాంగాన్ని అగౌరవపరిచే అంశాలు అని కచ్చితంగా చెప్పవచ్చు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇటువంటి అంశాలను సరిదిద్దే చర్యలు చేపట్టకుండా ఆచరణకు వీలవుతుందా ? లేదా?అనేది స్పష్టత లేనిజమిలి ఎన్నికల నిర్వహణకుకేంద్రం నడుం బిగించడాన్ని ప్రజాస్వామ్యవాదులు జీర్ణించుకోలేకున్నారు. ఎన్నికల్లో ధనప్రభావాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం చాలాకాలం నుంచి ఘోరంగా విఫలమవుతూఉంది. ప్రస్తుతం శాసనసభకు పోటీచేయాలంటే 30నుంచి50 కోట్ల రూపాయలు, పార్లమెంటుకు పోటీచేయాలంటే 70 నుంచి 100కోట్ల రూపాయల వరకు అభ్యర్థులు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ పరిణామం వలన సేవాతాత్పరత కలిగిన సామాన్య మానవులు ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల వ్యవస్థలోని ఇటువంటి అనేక లోపాలను సరిదిద్దే చర్యలు చేపట్టి సంస్కరణలు తీసుకువచ్చి ఎన్నికల వ్యవస్థను పటిష్టపరచమని దేశవ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు చాలా కాలంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఇప్పటివరకు నామమాత్రపు చర్యలు కూడా చేపట్టకపోవడం బాధాకరం. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ఇటువంటి లోపాలు అత్యధికంగా ఉన్న ఎన్నికల వ్యవస్థను సంస్కరించకుండా జమిలి ఎన్నికలు జరపడం ఎంతవరకు సబబు ? జమిలి ఎన్నికలు ఏవిధంగా ఆచరణ సాధ్యమో? ఏవిధంగా ప్రజలకు మేలుచేస్తాయో? మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కనుక ఇప్పటికైనా మొదట ఎన్నికల వ్యవస్థలోని లోపాలను తొలగించేటట్లు చర్యలు చేపట్టి తరువాత జమిలి ఎన్నికల ఆచరణకు ఉన్న సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజాస్వామ్యబద్ధంగా, వాస్తవపరిస్థితికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం అడుగులు వేస్తేనే దేశానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అన్ని రకాలుగా మంచిది.

# భవిష్యత్‌తో ఆటలాడుతున్న ఆన్‌లైన్ గేమ్స్

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో మీడియాలో వచ్చిన ఒక వార్త తీవ్ర ఆందోళనకు కలిగించేలా వుంది.అదేమిటంటే కింగ్ 567 అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతాలోకి బదిలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరును చూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఈ బాధాకరమైన సంఘటనకు కేవలం ఆ విద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం. ఎందుకంటే ఈ సంఘటనలో తమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రావస్థలో కూరుకుపోయి, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లిదండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి వుంది. ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిపై, వారి అలవాట్ల పై ఎల్లవేళలా ఒక కన్నేసి ఉంచాలి.ఎందుకంటే ఈ మధ్య కాలంలో ఊహకు కూడా అందనంత రీతిలో టెక్నాలజీ తుఫాన్ వేగంతో కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో ఒక వైపు అలాంటి టెక్నాలజీ మన దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, మరోవైపు విద్యార్థుల ఉజ్వల భవితకు, ఎదుగుదలకు ఒక శాపంలా ఆన్‌లైన్ గేమ్‌ల రూపంలో ఈ టెక్నాలజీ మాయ పరిణమించడం అత్యంత దురదృష్టకరమైన విషయం. కాబట్టి ఇప్పటికైనా మించిపోయిందిలేదు.ఆలస్యం అమృతం విషంలాగా పరిస్థితి తలెత్తకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపట్ల, ముఖ్యంగా వారి స్నేహితుల విషయంలో అత్యంత జాగురతతోవ్యవహరించాలి. తమ పిల్లలు మంకుపట్టు పడుతున్నారనో, వారికి బోర్ కొడుతుందనో వారి చేతికి పొరపాటున స్మార్ట్‌ఫోన్ అందించి చేతులు దులుపుకున్నారు అంటే మాత్రం ముమ్ముందు భారీ మూల్యం చెల్లించక తప్పదు అనేవిషయాన్నీ ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వివేకంతో, పరిణతితో ఒక్కసారి ఆలోచించాలి. ఎలాగంటే ఈ పాటికే స్మార్ట్‌ఫోన్‌లవల్ల విద్యార్థులు ఎంతగా తమ చదువు సంధ్యలను,జ్ఞానాన్ని కోల్పోతున్నారో, ఎలాగ ఏ రీతిలో వారి అమూల్యమైన జీవితాలను భ్రష్టు పట్టించుకుంటున్నారో అందుకు సంబంధించి ఇటీవల మీడియాలలో వచ్చిన పలువార్తలు మన కళ్ల ముందు సాక్షాత్కరిస్తూనే వున్నాయి. ఏదిఏమైనా ఇదివరకటి కంటే కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై, వారి తీరుతెన్నులపై ఒక గట్టి నిఘానుపెట్టాల్సిన తరుణంఆసన్న మైంది. అంతేకాదు తరచుగా తమపిల్లలకు చదువు నేర్పుతున్న టీచర్‌లను సైతంకలిసి తమపిల్లల వ్యవహారశైలిపై, కదలికలపై వారిని వాకబు చేస్తూఉండాలి. తమ పిల్లలనునిరం తరం కనిపెట్టుకొని ఉండటంకోసం విద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఎన్నిపనులు, బాధ్యతలు ఉన్నప్పటికీ వాటిని కాస్తప్రక్కకు పెట్టిపిల్లల ఎదుగుదలకోసం,వారిఉజ్వల భవిష్యత్ కోసం రోజులో కనీసం కొంత సమయాన్ని వారికి కేటాయించక తప్పనిపరిస్థితి. ఏమైనా ఆన్‌లైన్‌గేమ్‌లా బారినపడి విద్యార్థులు తమ విలువైన జీవితాలు కోల్పోకుండా, వారు ముమ్ముందు విద్యారంగంలో రాణించి మన దేశానికి ఎనలేని పేరు,ప్రతిష్టలు సంపాదించి వారి తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలబడాలంటే మాత్రం ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా శ్రమించక తప్పదు.

# సినిమా టిక్కెట్ల ధరలు పెంచడానికి ప్రామాణికం ఏమిటి?

అన్నవరపు బ్రహ్మయ్య

బెనిఫిట్ షోలు, ప్రీమియర్ షోల పేరిట విచక్షణా రహితంగా సినిమా టిక్కెట్లధరలు పెంచుకోవటానికి ప్రామాణికం ఏమిటో అర్థం కావడం లేదు. ఒకవైపు హీరోకి300 కోట్ల రూపాయలు రెమ్యురేషన్ తీసుకుంటున్నట్లు వినికిడి. ఇంత పెద్ద మొత్తం ప్రపంచంలో ఔషధాలు, సాంకేతిక పరికరాలు, కనిపెట్టే శాస్త్రవేత్తలకు, దేశ ప్రతిష్టను చాటిచెప్పే ఇస్రో శాస్త్రవేత్తలకు కూడా చెల్లించరు. ఇలా విచ్చలవిడిగా లభించే కోట్ల రూపాయల ఆదాయంతో పదుల సంఖ్యలో కార్లు, సొంత విమానాలు కొనుగోలు చేస్తున్నారు. ఇటువంటి వారికోసం సామాన్య ప్రజలు నిలువు దోపిడీ చేయడానికి టిక్కెట్ల ధరలను ఏకంగా 300నుంచి రూ.3000 పెంచుకోవడానికి అనుమతించడం తక్షణం నిలిపి వేయాలి. సహజంగా మనకు సంబంధం లేని సంఘటనలో ఎవరికైనా గాయాలైతే అయ్యోపాపం అంటూ సానుభూతి చూపిస్తాం. కాని సంధ్య థియేటర్ సంఘటనలో ఏకంగా ఒక మహిళ నిండు ప్రాణం పోవడం, ఆమె కుమారుడు అపస్మారకస్థితిలో కొనసాగుతున్నప్పటికీ అల్లు అర్జున్లో కానీ, ఆయన తండ్రి అల్లు అరవింద్‌లో కానీ పశ్చాత్తాపం కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతేకాకుండా సినిమా రంగానికి చెందిన ప్రముఖులు కూడా మృతురాలు గురించి కానీ, చావు బ్రతుకులలో వున్న పిల్లాడి గురించి కనీసం సానుభూతి ప్రదర్శించకపోవడం వింతగా అనిపిస్తోంది. సినీ ప్రముఖులకు అల్లు అర్జున్ ద్వారా లభించే సినిమా కలెక్షన్లు, డబ్బు మినహా మరేమి కన్పిస్తున్నట్లులేదు. కారణంగానే కేవలం కొన్ని గంటలపాటు జైలులో వుండివచ్చిన అర్జున్ పరామర్శించడానికి క్యూకట్టారు. అర్జున్కు ఏం జరిగిందని వీరందరూ పరామర్శించారు? అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నకు సమాధానం చెప్పాలి. సహజంగా ఏదైనా సంఘటనలో బాధితుని పక్షాన మాట్లాడిసానుభూతి వ్యక్తం చేస్తారు. కానీ సినిమా ప్రముఖులు బాధితుల పక్షాన కాకుండా అందుకు కారణమైన వారికి వత్తాసుగా మాట్లాడం దుర్మార్గం. సంధ్యా థియేటర్ సంఘటనకు సంబంధించి పోలీసులు సిసి కెమెరాల నుంచి సేకరించిన దృశ్యాలతో కూడిన వీడియోను చూస్తే అర్జున్ ప్రెస్‌మీట్ పూర్తిగా అబద్ధాలతో సాగిందని, ప్రజలను మోసగించే ప్రయత్నంచేశారని అర్థమవుతోంది.అర్జున్ రోడ్‌షోకి అనుమతించ లేదని, తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయం వెంటనే ఎసిపి స్థాయి అధికారి స్వయంగా తెలియచెప్పినా ఖాతరు చేయకపోవడం,చివరకు డిసిపి స్వయంగా రంగంలోకి దిగి అరెస్టు చేయాల్సి వస్తుందని చెప్పిన తర్వాత మాత్రమే థియేటర్ నుంచి బయటకు వెళ్లిపోవడం వంటి అంశాలను పోలీసులుపూర్తిగా ఆధారాలతో బయట పెట్టారు. పోలీసులు ఈ వీడియో బయట పెట్టకపోతే తాను పోలీసుల అనుమతితోనే ఓపెన్ టాప్ కారులో ప్రయనించినట్లు, పోలీసులే ఓపెన్ టాప్లో ప్రయాణించమని చెప్పారని, తొక్కిసలాటలో మహిళ చనిపోయినట్లు తనకు మరుసటి రోజు ఉదయం వరకు తెలియదనే కట్టుకథలనే ప్రజలు నమ్మేవారు. పేరుకు సినిమా నిర్మించడానికి 24 క్రాఫ్టు కావాలని చెబుతున్నప్పటికీ కేవలం కొంత మంది వ్యక్తులు అన్ని క్రాఫ్టులను తమ గుప్పెట్లో పెట్టుకొంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే సినిమా పరిశ్రమ కేంద్రీకృతమై కొంతమంది వ్యక్తుల చేతులలోనే మగ్గుతోంది. తెలుగు రాష్ట్రాలలో సినిమా థియేటర్లన్నింటిని లీజుకు తీసుకున్న కొంతమంది సినీ ప్రముఖులు సినిమా నిర్మించాలనే ఆశతో సినిమాలు నిర్మించే చిన్న నిర్మాతలకు థియేటర్లు కేటాయించకుండా చుక్కలు చూపిస్తున్నారు. స్వార్థపరులైన సినీపెద్దమనుషులు మాటకుముందు మాట తర్వాత పాన్ ఇండియా స్టార్ అంటూ మాట్లాడటం వింతగావుంది. ఎందు కంటే పాన్ ఇండియా పేరుతో హీరోలు ఇండియామొత్తంగా టిక్కెట్ ధరలు పెంచి ప్రజలు, అభిమానుల శ్రమను దోచు కోవడం మినహా దేశానికి జరుగుతున్న ప్రయోజనం ఏమీ లేదు. అంతేకాకుండా హీరో తనకు తాను 'పాన్ ఇండియా' సినిమాలు ద్వారా తెలుగు జాతికి ఎంతోగుర్తింపు తీసుకువస్తున్నట్లు చెప్పుకోవడంకూడా వింతగా వుంది. ఎందుకంటేకొన్ని వందల సంవత్సరాలు తెలుగుజాతి విరాజిల్లుతూనే వుంది. తెలుగుజాతికి ఎంతో అజరామరకీర్తి గుర్తింపు తెచ్చిన సీనియర్ నటుడు కీ.శే. ఎన్.టి.రామారావు కూడా ఏనాడూ తనవల్లనే తెలుగుజాతికి గుర్తింపు లభించిందనిచెప్పుకోలేదు. సందట్లో సడేమియా అన్నట్టు సంధ్యా థియేటర్ ఘటనను రాజకీయపార్టీలు, ఆ పార్టీలనేతలు తమ స్వార్థానికి వినియోగించుకొనే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఒకనాయకుడు 'సినిమా సక్సెస్ మీట్లో అర్జున్ ముఖ్యమంత్రి పేరు ప్రస్తావించకపోవడం వల్లనే కక్షసాధిస్తున్నారు' అని చెప్పడంలో ఏమాత్రం విజ్ఞత కనిపించడం లేదు. ఎంతో ఉన్నత పదవి బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి ఇంత చిన్నవిషయానికికూడా గుర్తు పెట్టుకొంటాడని పామరులు కూడా అనుకోరు. ఇదే సమయంలో టిక్కెట్ల ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి అనుమతి పొంది కూడా అందుకు కారణమైన ముఖ్యమంత్రి పేరు మరచిపోవడం తప్పేకదా? అది హీరో అహంకారినికి నిదర్శనం కాదా? బిజెపి నేతలు బండి సంజయ్, శ్రీమతి పురంధరేశ్వరి సంఘటన నేపథ్యంలో కనీసం మరణించిన మహిళ గురించి,ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె కుమారుని గురించిమాట్లాడటానికి బదులుగా అల్లుఅర్జున్ బాసటగా మాట్లాడటం వారి పెద్దరికం దెబ్బతిన్నది. ఆ నేతల మాటలు గమనిస్తే బాధితులు బాధ కంటే హీరోకు మద్దతు తెలిపితే భవిష్యత్తులో వారి అభిమానుల నుంచి లభించే ఓట్లుగురించే ఆలోచించినట్టు అనిపించింది. సంధ్యా థియేటర్ సంఘటనలో బౌన్సర్ల వ్యవహారశైలిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. బౌన్సర్లు చట్టానికి అతీతులా? వారిని ఎవరు కంట్రోల్‌చేస్తారు. వారు ఎవరినైనాకొట్టవచ్చా? హైదరాబాద్ సంధ్యా థియేటర్ సంఘటనలో అల్లు అర్జున్ వ్యక్తిగత బౌన్సర్లు, వ్యవహరించిన తీరు గమనించినవారిలో ఈతరహా ప్రశ్నలు తలెత్తాయి. సంధ్యాథియేటర్, అల్లు అర్జున్ సంఘటన మొత్తంలో వున్న అనేకఅంశాలలోబౌన్సర్ల విషయం కూడా ఒకటి. అల్లుఅర్జున్ సంధ్యా థియేటర్ లోపలికి ప్రవేశించే సమయంలో అభిమానులు, సామాన్య ప్రజలను లాఠీలతో దండించడం కనిపించింది. బౌన్సర్లకు లాఠీలను వినియోగించి ప్రజలను కొట్టే హక్కు ఎవరు ఇచ్చారు? ఆరున్నర అడుగుల ఎత్తు,కండలు తిరిగినశరీరం, నల్లటి డ్రెస్ భయంకరంగా వుండే ఈ బౌన్సర్ల దృష్టిలో సామాన్య ప్రజలు చీమలతో సమానం. వారు అభిమానులైన, సాధారణ ప్రజలైన నిర్దయగా తోసి అవతలపాడేస్తారు.వి.ఐ.పి.లు ప్రధానంగా సినిమా నటులు చుట్టూ వుండే బౌన్సర్లనుచూస్తే బీహార్లోని ప్రైవేటు సైన్యం గుర్తుకు వస్తుంది. వీరికి కండలు మినహామెదడు వుండదేమో అన్నట్టు రోబోలు మాదిరిగా వ్యవహరిస్తారు.రేవతి మరణానికి, ఆమె కుమారుడు చావుబతుకుల మధ్య వుండటానికి బౌన్సర్లు విచక్షణారహితంగా తోయడమే కారణమనే వాదన కూడా వినిపిస్తోంది. నిబంధనల ప్రకారం ప్రైవేటు సెక్యూరిటి ఎజెన్సీస్ (రెగ్యులే షన్) యాక్ట్ 2005 (పిఎస్‌ఎఆర్‌ఎ) ప్రకారం బౌన్సర్లను సప్లయి చేసే ప్రైవేటు సెక్యూరిటీ ఎజెన్సీలన్నీ సంబంధిత కంట్రోల్ అథారిటీ నుంచి లైసెన్స్ పొందాలి. లైసెన్స్ ఫీజు 10నుంచి రూ.50 వేలు వుంటుంది. లైసెన్స్ పొందిన ఏజెన్సీలు ప్రతి ఐదు సంవత్సరాలకు రెన్యువల్ చేసుకోవాలి. లైసెన్స్ పొందడానికి ప్రభుత్వపరంగా అనేక నిబంధనలు పాటించాల్సి వుంటుంది. చాలామంది ప్రముఖులు ఎజెన్సీలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగాజీతాలు ఇచ్చి కండలుతిరిగిన వ్యక్తులను బౌన్సర్లుగా పెట్టుకొంటున్నారు. అందువల్ల వీరికి ప్రజలతో సంబంధం లేకుండా స్వామి భక్తి ప్రదర్శిస్తూ సామాన్యులను ఇబ్బంది పెడుతుంటారు.

# ప్రజావాక్కు



## తప్పెవరిది?

సినిమా కేవలం ఒక వినోద సాధనం మాత్రమే. అది నేడు పక్కా కమర్షియల్ అయ్యింది. ఒకవ్యాపార సినిమా బడ్జెట్ వందల కోట్లలోఉంది. మరి ఆ సినిమాలకు బెనిఫిట్ షో ఎందుకు ఇవ్వాలి. అవేమైనా సాంఘిక చరిత్ర కలిగిన నేపథ్యనివా? అంటే అదీలేదు. సమాజానికి హాని కలిగించే విధంగా ఉన్నాయి. వాటికీ అధిక ధరలు పెట్టీ మరీ చూడాలా? ప్రభుత్వాలు రాయితీలు ప్రోత్సాహకాలు ఇవ్వాలా? ఇక సంధ్యా థియేటర్ ఘటనలో తప్పు మాది కాదంటే మాది కాదు. అని అటు హీరో ఇటు సినిమా హాలుయాజమాన్యం అటుపోలీసులు అంటున్నారు. పర్మిషన్ తీసుకున్నామనిహీరో. లేదని పోలీసులు. వాదులాడుకోవడం వల్ల పోయిన నిండు ప్రాణం తిరిగి రాదు. ఇకనైనాప్రభుత్వం,సినిమా హాలు యాజమాన్యం ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## విస్తరిస్తున్న అవినీతి

దేశంలో లంచాలు పుచ్చుకునేవారిలో మంత్రులు, ముఖ్యమంత్రులు అంతకన్న పై పదవుల్లో ఉన్నవారు వారంలో కార్పొరేట్ శక్తులతో స్నేహం చేస్తు వారివద్ద నుంచి డబ్బులు తీసుకుంటూ పైకిమాత్రం తాము నిజాయితీపరులమని నిప్పులాంటి వారిమని చెప్పుకుంటూ ప్రజలను నమ్మిస్తున్నారు. యధారాజా తథాప్రజ అన్నట్టు అధికారులు, చిన్నాచితక ఉద్యోగాలు చేసేవారు లంచాలకు మరిగారు.ఎవరితోను నిజాయితీగా ఉండటంలేదు. న్యాయం, ధర్మం, సమాజంలో ఎక్కడా కనిపించటం లేదు.

-మిథునం, హైదరాబాద్

## కనుమరుగైపోతున్న సాహిత్యం

నేటి సినిమా పాటలలో మచ్చుకైనా మంచి సాహిత్యం, మళ్లీ మళ్లీపాడుకునే, వినాలనిపించే విధంగా ఉండడం లేదు. ద్వంద్వార్థాలు, అశ్లీలం అవే పాటలు అనుకుంటున్నారు నేటి యువత. ఒక్కసారి పాత పాటలు వింటే సాహిత్యం అంటే ఏమిటో తెలుస్తుంది. ఎందరో మహానుభావులు అద్భుతంగా పాటలు వ్రాసి ఆ పాటలు ఇప్పటికి పాడుకునేలా, మనసుకు హాయిని కలిగించే విధంగా రాసేవారు. ఒక్క చిన్న పదం కూడా ద్వంద్వార్థము లేకుండా, అందరికి అర్థమయ్యే విధంగా ఉండేవి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ఆంగ్ల మాధ్యమంగా విద్యాబోధన

కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఇటీవల ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచేఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్య నుంచే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలుచేపడుతున్నాయి.అందుకు అనుగుణంగా,వచ్చే విద్యాసంవత్సరంనుండే ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించటానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది.010లో భారతప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం29(2)లోఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకు మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం (2020) కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## అనవసర రాద్ధాంతం

ఈ మధ్య సినీనటుడు అల్లుఅర్జున్ అరెస్టుపై చర్చోపచర్చలు జరిగాయి. ప్రతిపక్ష పార్టీలు ఇదో పెద్ద అంతర్జాతీయ సమస్య అయినట్టు రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అంటు విమర్శించాయి. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలోను పార్టీల వారు చాలా గొడవచేశారు.ముఖ్యమంత్రిని తిట్టిపోశారు. అలాగే రాజ్యాంగం గురించి లోక్‌సభలో మాట్లాడుతూ దివంగత ప్రధాన మంత్రులను నానా మాటలు అని అవమానించారు. రాష్ట్రంలోను, దేశంలోను ప్రజాప్రతినిధుల తీరు ఇలా ఉంటోంది. ప్రతిదాన్ని రాజకీయంచేస్తున్నారు.ప్రభుత్వంలో ఉన్నవారిని తప్పుపడుతూ విమర్శిస్తున్నారు.ప్రజలకు ఉపయోగపడని విషయాలకు ప్రాధాన్యత ఇవ్వటం చేస్తున్నారు. వీరిలో మార్పు రావాలి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## పొదుపు పాటించడం ముఖ్యం

మహానగరాల్లో చదువుకొని కాస్త అవగాహన ఉన్న వ్యక్తులు వడ్డీపై అత్యాశ, లేక పొదుపు ఇతరులకు తెలియకుండా ఉండాలనే ఉద్దేశంతో లక్షల డబ్బుని వీధిలోని చేటీల పేరుతో చేసి కొంత కాలం తరువాత మొత్తం డబ్బుతో వాటి నిర్వాహకులు పారిపోతున్నారు.పొదుపుకు భారతదేశంలో తొలిబ్యాంక్ భారత తపాలశాఖది.అత్యంత భద్రతాసౌకర్యంతో ఉన్నది. ప్రస్తుతం ఆన్లైన్‌తో నడుస్తున్నది.ప్రజలు వీటినిగుర్తెరిగిపొదుపు చేయాలి.

-బొల్లోజు మేఘనాథము, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థికరంగ నిపుణులతో ప్రధాని మోడీ భేటీ

## బడ్జెట్ సలహాలు, సూచనలపై చర్చలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటవ తేదీనే కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నది. ఈ క్రమంలోనే వివిధ రంగాల నిపుణులతో ఆర్థికమంత్రి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తుండగా ఈక్రమంలోనే ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థికవేత్తలు, నిపుణులతో సమావేశమయ్యారు. 2025-26 సంవత్సరపు అంచనా బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. మోడీ సమీక్షలో ఆర్థిక మంత్రి సీతారామన్, నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్ సుమన్ బేరీ, నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం, ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్, సుర్జిత్ భల్లా, డికె జోషి సహా ప్రముఖ ఆర్థికవేత్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికవృద్ధి మందగమనంతో ఉండటంతో ప్రధాని సమీక్ష చేసారు. సెప్టెంబరు త్రైమాసికంలో భారత ఆర్థికవృద్ధి 5.4శాతానికి పడిపోయింది. సుమారు రెండేళ్ల కనిష్టానికి చేరింది. ఆర్బిఐ, రేటింగ్ ఏజెన్సీల అంచనాల కంటే ఘోరంగా తగ్గింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో జిడిపి ఏకంగా 8.1శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గడచిన ఏప్రిల్ జూన్ త్రైమాసికంలో జిడిపి ఏకంగా 6.7 శాతానికే పరిమితం అయింది. ఈ రెండింటితోనూ పోల్చినా జిడిపి భారీ తగ్గుదల నమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు రేటింగ్ ఏజెన్సీలు కూడా ఆరుశాతం ఎగువన వృద్ధి ఉండొచ్చని అంచనా వేస్తే వాటికంటే తక్కువగానే నమోదయింది. జిడిపి ఏడుశాతం పెరుగుతుందని రిజర్వుబ్యాంకు అంచనావేయగా అంచనాలకు మించి జిడిపి పతనం అయింది. రానున్న బడ్జెట్‌లో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రోత్సాహకాలు ప్రకటిస్తుందా లేక సంస్కరణలే తెస్తుందా అన్న ఆసక్తి అన్నిరంగాల్లోను పెరిగింది. జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్‌ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవలే ట్రంప్ భారత్ చైనా బ్రెజిల్ సహా ఇతర దేశాల వస్తువులపై సుంకాలను పెంచుతున్నట్లు హెచ్చరించారు. మరోవైపు ఈనెల 20న రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలతో ఆర్థికమంత్రి ప్రీబడ్జెట్ సమావేశం నిర్వహించారు. పంజాబ్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులు కేంద్రంనుంచి ప్యాకేజి ప్రకటించాలని కోరారు. దీర్ఘకాలిక మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం కోసం 50 సంవత్సరాల వడ్డీలేని రుణాల కేటాయింపును పెంచాలని కేంద్రాన్ని కోరారు.



## ప్రధాని మోడీకి యుఎస్ గాయని ప్రశంసలు

### క్రిస్మస్ శుభాకాంక్షలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఆఫ్రికా-అమెరికా గాయని, నటి మేరీ మిల్బన్ మంగళవారం ప్రశంసలతో ముంచెత్తారు. ఓ కార్యక్రమంలో ప్రధాని మోడీ జీసస్ క్రీస్ట్‌ను పార్థించడాన్ని ఆమె ప్రశంసించారు. మోడీకి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రధాని మోడీ తాజాగా దేశంలోని క్యాథలిక్ చర్చి హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. దానిపై సింగర్ మేరీ మిల్బన్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో స్పందించారు. 'మీకు శుభాకాంక్షలు. జీసస్ క్రీస్ట్ ఒక గొప్ప బహుమతి. ప్రేమకు ఉదాహరణ. ఇండియన్ బిషప్స్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో మీరు బహిరంగంగా నా రక్షకుడు క్రీస్తును ప్రార్థించినందుకు కృతజ్ఞతలు. వేడుకల్లో మీ మాటలు హృదయాన్ని తాకాయి. భారత్‌లోని సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు' అని మేరీ మిల్బన్ పేర్కొన్నారు. అందుకు ప్రధాని మోడీ స్పందిస్తూ.. క్రీస్తు బోధనలు సమాజానికి ప్రేమ, శాంతి, సోదరభావాన్ని నేర్పాయని రాసుకొచ్చారు. ఆ స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు మనందరం కృషి చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కాగా మేరీ మిల్బన్ ప్రధాని మోడీని తొలిసారి 2023 జూన్‌లో అమెరికాలో కలిశారు. మోడీ అమెరికా పర్యటన సందర్భంగా వాషింగ్టన్‌లోని రోనాల్డ్ రీగన్ బిల్డింగ్‌లో మేరీ మిల్బన్ భారత జాతీయ గీతాన్ని ఆలపించారు. తర్వాత మిల్బన్ ప్రధాని మోడీ పాదాలను తాకి నమస్కరించారు. ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ చర్య ద్వారా ఆమె ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షిం చారు. ఇటీవల మరో కార్యక్రమంలో కూడా మిల్బన్ మహిళా సాధికారత కోసం మోడీ చేస్తున్న కృషిని కొనియాడారు. మణిపూర్‌లో హింసాకాండ సాగుతున్న సమయంలో కూడా మిల్బన్ మోడీని పొగిడారు.

# ఆర్జీకర్ దర్యాప్తుపై హైకోర్టుకు బాధితురాలి తల్లిదండ్రులు



**కోల్‌కత్తా, డిసెంబరు 24:** నగరంలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన పిజి విద్యార్థిని హత్యాచారం కేసులో మృతురాలి తల్లితండ్రులు కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించారు. సిబిఐ దర్యాప్తుపైనా ఆందోళన వ్యక్తం చేస్తూ రాజీ పడినట్లు అనుమానాలు వ్యక్తంచేసారు. హైకోర్టు పర్యవేక్షణలోనే దర్యాప్తును కొనసాగించాలని కోరారు. జస్టిస్ తీర్థంకర్ ఘోష్ పిటిషన్‌ను స్వీకరించి స్పందించారు. ప్రస్తుతం కేసు విచారణ సుప్రీంకోర్టులో ఉందని, సుప్రీంకోర్టు ఈ దర్యాప్తును పర్యవేక్షిస్తున్నట్లు స్పష్టత వచ్చినతర్వాత మాత్రమే విచారణచేస్తామని ప్రకటించారు. జనవరి 15వ తేదీకి కేసును వాయిదావేసారు. డాక్టర్ తల్లితండ్రులు తమ పిటిషన్‌లో బాధితులుగా తాము పూర్తి అసంతృప్తితో ఉనానమని హత్యాచారం సంఘటనలో కేంద్ర దర్యాప్తుసంస్థ రాజీపడుతున్నట్లుగా అనుమానం ఉందని వాపోయారు. ఆరోజు తమ కుమార్తెతో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని వైద్యులను ఇప్పటివరకూ కూడా విచారించకపోవడంపై అనుమానాలు వ్యక్తంచేసారు. కేవలం ఒక్క వ్యక్తినే టార్గెట్‌చేసి దర్యాపునతను కొనసాగిస్తున్నారని సంజయ్ రాయ్‌ను మాత్రమే ఈకేసులో చూపిస్తూ మిగిలిన నిందితులను వదిలేసారని ఆరోపించారు. పోస్టుమార్టం నివేదికనుంచి కూడా సంజయ్‌రాయ్ ఒక్కడే కాదని ఈకేసులో మరి కొందరు ఉన్నారని తాము అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నామన్నారు. కేసు నమోదు చేసిన వెంటనే ముందుగా కోల్‌కత్తాపోలీసులే సంజయ్ రాయ్‌ను అరెస్టు చేసారని, ఆతర్వాత సిబిఐ కేసు టేకోవర్ చేసి ఆతడిని అదుపులోకి తీసుకున్న అంశాన్ని కోర్టు దృష్టికితెచ్చారు. ఆ తర్వాత అనుబంధ ఛార్జిషీట్ దాఖలుచేసి ఆర్జీకర్ మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌ఘోష్, స్థానిక స్టేషన్ ఇన్‌ఛార్జి అభిజీత్ మోండల్‌లను కూడా విచారించారన్నారు. అయితే ఘోష్, మోండల్‌లకు బెయిల్ వచ్చింది. సిబిఐ 90 రోజుల్లోపు ఛార్జిషీటు దాఖలుచేయకపోవడం వల్లనే వారికిబెయిల్ మంజూరయిందన్నారు. 31 ఏళ్ల ట్రైనీ డాక్టర్‌ను ప్రభుత్వ ఆసుపత్రి సెమినార్ హాల్‌లో అత్యాచారంచేసి హత్యచేసినట్లు గుర్తించారన్నారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అంతేకాకుండా మహిళలకు పనిచేసే ప్రాంతంలో రక్షణభద్రత మార్గదర్శకాలను కూడా సుప్రీంకోర్టు జారీచేసింది. ప్రత్యేకించి హెల్త్‌కేర్ స్టాఫ్‌కు నిర్దిష్టమైన మార్గదర్శకాలు విధిగా పాటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.



## మధ్యధరా సముద్రంలో మునిగిన రష్యా కార్గోనౌక

### ఇంజిన్ రూమ్‌లో పేలుడు

**మాస్కో, డిసెంబరు 24:** రష్యాకు చెందిన ఓ కార్గో నౌక మధ్యధరా సముద్రంలో మునిగిపోయింది. ఇంజిన్ రూమ్‌లో పేలుడు సంభవించడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగశాఖ ధ్రువీకరించింది. నౌకలో ఉన్న 16 మంది సిబ్బందిలో 14 మందిని రక్షించామని, ఇద్దరు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఈ ఘటన చర్చనీయాంశమైంది.

ఈ కార్గోషిప్ ఈ నెల 11న రష్యాలోని సెయింట్ పీటర్‌బర్గ్స్ నుంచి బయల్దేరింది. సోమవారం చివరిగా దాని నుంచి సిగ్నల్ అందింది. వ్లాదివోస్తోక్ పోర్ట్‌లో అమర్చడం కోసం అందులో కొన్ని పరికరాలను తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ కంటైనర్లను ఖాళీ చేసుకుని నౌకను సిరియా పంపాలని రష్యా భావించినట్లు కొన్ని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. తిరుగుబాటుదారుల నియంత్రణలో ఉన్న సిరియాలో ప్రస్తుతం కల్లోల పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆ దేశంలో ఉన్న తమ ఆయుధసామగ్రిని స్వదేశానికి తీసుకొచ్చుకునేందుకు మాస్కో ఈనౌకను పంపించాలని భావించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి.



## తుర్కియే ఆయుధ కర్మాగారంలో భారీ పేలుడు

### 12 మంది దుర్మరణం, మరో ముగ్గురికి గాయాలు

**అంకారా, డిసెంబరు 24:** తుర్కియేలోని ఆయుధ తయారీ కేంద్రంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలుకోల్పోగా మరో ముగ్గురు గాయపడినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాదం జరిగిన ఫ్యాక్టరీ బల్కిసెర్ ప్రావిన్స్‌లోని కవక్లి అనే పట్టణ శివార్లలో ఉంది. దీనిలో మందుగుండు, ఫ్లేయర్స్, ఇతర ఆయుధాలను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు.

తుర్కియే కాలమానం ప్రకారం ఉదయం 8.25 గంటలకు జరిగిన ఈ పేలుడు దెబ్బకు భారీ అగ్నిగోళం గాల్లోకి ఎగసింది. జెఎస్ఆర్ ఎక్స్‌ప్లోజీవ్స్ ఫ్యాక్టరీలోని ప్రధాన భవనం పూర్తిగా కుప్పకూలిపోయింది. చుట్టుపక్కల భవనాలు కూడా దెబ్బతిన్నాయి. దీనిని క్యాప్సుల్ ప్రొడెక్షన్ విభాగంగా పేర్కొంటున్నారు. దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు ఆ దేశ ఇంటీరియర్ మంత్రి వెల్లడించారు. ఇప్పుడే ప్రమాదానికి గల కారణాలను వెంటనే చెప్పలేమన్నారు.

పేలుడు జరిగిన వెంటనే భారీగా అగ్నిమాపక సిబ్బంది,అంబులెన్స్‌లు అక్కడికి చేరుకొన్నాయి. ప్రమాదం జరిగిన వేళ ఫ్యాక్టరీలో ఎంతమంది ఉన్నారో తెలుసుకునేందుకు అధికారులు యత్నిస్తున్నారు.

# డ్రగ్‌స్మగ్లర్ సునీల్‌యాదవ్ కాలిఫోర్నియాలో హత్య



**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** రాజస్థాన్‌కు చెందిన పేరుమోసిన డ్రగ్ స్మగ్లర్ సునీల్‌యాదవ్‌ను కాలిఫోర్నియాలో జరిగిన ఒక షూటౌట్‌లో చనిపోయాడు. కాలిఫోర్నియా రాష్ట్రంలో స్టాక్‌టన్ నగరంలో కాల్పులు జరిగాయి. రాజస్థాన్ ప్రభుత్వానికి అనేక కేసుల్లో వాంటెడ్ నేరస్తుడుగా నిలిచాడు. పాకిస్తాన్ రూటులో భారత్‌కు డ్రగ్స్‌ను రప్పించి వాటితో వ్యాపారంచేస్తున్నట్లు అధికారులు ఎకేసులునమోదుచేసారు. ఆతని మాఫియానుంచే సుమారు 300 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకున్నారు. గ్యాంగ్‌స్టర్ రోహిత్ గోదారా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌లో కీలకంగా పనిచేస్తున్న ఈతడు సునీల్ యాదవ్‌ను తామే హత్య చేసామని ప్రకటించాడు. పంజాబ్‌పోలీసులతో కుమ్మక్కయి తన సోదరుడు అంకిత్ భాదు ఎన్‌కౌంటర్లఓ చనిపోయేందుకు కారకుడయ్యాడని తెలిపాడు. ఆ ఎన్‌కౌంటర్‌లో ఆతడిప్రమేయం ఉందని మాకు తెలిసిందేనే సునీల్ యాదవ్ దేశం వీడి పరారయ్యాడని మాసోదరుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు చేరవేస్తున్నాడని చెప్పాడు. రెండేళ్లక్రితమే బోగస్ పాస్‌పోర్టు వినియోగించి అమెరికాకు పారిపోయాడని, రాహుల్‌పేరుతో పాస్‌పోర్టును సంపాదించాడన్నారు. పంజాబ్‌లోని ఫజిల్కాక జిల్లా అబోహర్‌ప్రాంతానికిచెందిన సునీల్ యాదవ్ ఒకప్పుడు లారెన్స్ బిష్ణోయ్ సన్నిహితుడుగాను, రోహిత్ గోదారాకు మిత్రుడిగాను కొనసాగాడు. అంకిత్ భాదు హత్య తర్వాత సునీల్ బిష్ణోయ్ ముఠాకు శత్రువుగా మారాడు. సునీల్ యాదవ్ అంతకుముందు దుబాయ్‌లో ఉండేవారు. రాజస్థాన్ పోలీసులు దుబాయ్ అధికారులతో సంప్రదింపులు జరిపి ఆతడిని అక్కడే అరెస్టు చేసి రప్పించారు. ఆభరణాల వ్యాపారి పంకజ్‌సోని హత్యకు సంబంధించి సునీల్‌ను అరెస్టు చేసారు. ఇపుడు పోలీసులు సునీల్‌యాదవ్ హత్యకేసును విచారణ చేపట్టారు. ఆతడిని ఎలా ఎందుకు హత్య చేసారన్న కోణంలో దర్యాప్తును ప్రారంభించారు.

## బోర్‌బావిలో చిన్నారి

### వెలికితీతకు ఎన్డీఆర్‌ఎఫ్ విఫలయత్నం

**జైపూర్, డిసెంబరు 24:** రాష్ట్రంలోని కోట్‌పుత్లీ బెహ్రార్ జిల్లాలో మూడేళ్ల బాలిక 700 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయింది. గడచిన 20గంటలనుంచి ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ దళాలు రక్షించేప్రయత్నాలు చేస్తున్నాయి. చేతన అనే బాలిక తన తండ్రి పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయింది. సుమారు 150 అడుగుల లోతులో ఆమె చిక్కుకుపోయింది. ఆమె కదలికల్ని కెమేరాలతో గమనిస్తున్నారు. ఆక్సిజన్ సరఫరాచేయడానికి ఒకపైపును



బోర్‌వెల్‌లోకి పంపించారు. అధికారులు మొదట తవ్వడానికి ప్రయత్నించారు. అయితే ఆమె చుట్టూ ఉన్న మట్టి తేమ కారణంగా కుదించబడటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఒక రాడ్‌కి హుక్ బిగించి ఆమెను బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరికొన్ని గంటల్లో ఆమెను రక్షించగలమని అధికారులు చెపుతున్నారు. గడచిన రెండు వారాల్లో ఇది రెండో బోర్‌వెల్ ఘటన. ఈ ఘటనకు ముందు రాజస్థాన్‌లోని దౌసా జిల్లాలోఐదేళ్ల బాలుడు బోరుబావిలోపడిపోయాడు.

56 గంటల తర్వాత అరీనా అనే బాలుడిని బోరుబావినుంచి బయటకు తీసుకువచ్చినా ప్రయోజనం లేకుం డాపోయింది. ఆతడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ ఘటనపై రెండు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది.

# హసీనాపై ఐదు బిలియన్ డాలర్ల కుంభకోణం అభియోగం

## వరుస కేసులు నమోదు చేస్తున్న యూనస్ సర్కార్

**ఢాకా, డిసెంబరు 24:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ప్రస్తుతం మహ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం వరుస వెంబడి కేసులు నమోదుచేస్తోంది. ఆగస్టులో చెలరేగిన విద్యార్థుల అల్లర్లలో మానవత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించి పలువురి నేరాలకు కారణం అయిందన్న అభియోగం మోపారు. షేక్ హసీనాతోపాటు ఆమె పార్టీ అవామీ లీగ్‌కార్యకర్తలపైనా కేసులునమోదయ్యాయి. ఇదిలా ఉంటే తాజాగా షేక్ హసీనా, ఆమె కుటుంబం ఐదు బిలియన్ డాలర్ల అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు మోపింది. ఈకేసులో హసీనాతోపాటు మరో కరిపై అరెస్ట్ వారంట్ జారీచేసింది. బంగ్లాదేశ్‌లోని రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్‌లో ఐదు బిలియన్ డాలర్లు దుర్వినియోగంచేసారన్న ఆరోపణలపై బంగ్లాదేశ్ యాంటీగ్రాఫ్ట్ ప్యానెల్ దర్యాప్తును ప్రారంభించింది. బంగ్లాలో రష్యా



ప్రభుత్వసంస్థ రోసోటామ్ నిర్మిస్తున్న రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్ నిర్మించడంలో భారతీయ కంపెనీలు పాల్గొంటున్నాయి. రాజధాని ఢాకాకు పశ్చిమ దిశలో 160 కిలోమీటర్ల దూరంలో బంగ్లాలోనలే తొలి అణువిద్యుత్‌కేంద్రం నిర్మితమవుతోంది. ఈ కేసులో హసీనాతోపాటు ఆమె కుమారుడు సజీబ్ వాజిద్‌జాయ్, ఆమె మేనకోడలు యుఎస్ ట్రెజరీ మంత్రి తులిప్ సిద్దిక్‌లను కూడా ప్రశ్నించినట్లు అక్కడి ప్రభుత్వం చెపుతోంది. రూప్‌పూర్ అణువిద్యుత్ ప్లాంట్‌లో ఐదు బిలియన్ డాలర్లు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. రూప్‌పూర్ న్యూక్లియర్ పవర్‌ప్లాంట్ ప్రాజెక్టునుంచి హసీనా, జాయ్ తులిప్ మలేషియా బ్యాంకుకు ఐదు బిలియన్ డాలర్లు బదిలీ చేయడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అవినీతి నిరోధక కమిషన్‌ను హైకోర్టు ఆదేశించిన రెండురోజులకే ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణంలో అవకతవకలతను ఎన్డీఎం ఛైర్మన్ బాబీ హజ్జాజ్ వెలుగులోకి తెచ్చారు. షేక్ హసీనా గత ఆగస్టు ఐదున బంగ్లానుంచి భారత్‌కు పారిపోయి వచ్చింది. విద్యార్థుల హింసాత్మక నిరసనల తర్వాత ఆమె భారత్ వచ్చారు. ఆమెఓ సోదరి రెహానాకూడా ఆమె వెంటనే ఉన్నారు. ఆమె కొడుకు జాయ్ ప్రస్తుతం యుకెలో నివసిస్తున్నాడు. ఆమె మేనకోడలు తులిప్ బ్రిటిష్ పార్లమెంటు సభ్యురాలు.



## అధికార లాంఛనాలతో శ్యాంబెనెగల్ అంత్యక్రియలు

**ముంబయి, డిసెంబరు 24:** ప్రముఖ సినీ దిగ్గజ దర్శకుడు శ్యామ్‌బెనగల్ అంత్యక్రియలు ముగిసాయి. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని శివాజీపార్క్ విద్యుత్ స్మశానవాటికలో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో బెనెగల్ అంత్యక్రియలు నిర్వహించారు. శ్యామ్‌బెనెగల్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు అభిమానులు భారీ సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. శ్యామ్ బెనెగల్ కిడ్నీ సంబంధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన భార్య నీరా, పీయాలతోపాటు పలువురు బాలివుడ్ ప్రముఖులు హాజరయ్యారు. నసీరుద్దీన్‌షా, రజిత్‌కపూర్, కుల్‌భూషణ్ ఖర్బందా, ఇలా అరుణ్, గుల్జార్, హన్సల్ మెహతా, గీతరచయిత జావేద్ అఖ్తర్, దివ్యాదత్తా, బొమన్ ఇరాని, కునాల్ కపూర్, అనంగ్‌దేశాయి తదితరులు స్మశానవాటికకు వచ్చారు. కేన్స్‌ఫిలిం ఉత్సవాల్లో 1976నాటి మంతన్‌ను ప్రదర్శించిన శివేంద్రసింగ్ దుంగార్‌పూర్ కూడా వచ్చారు. నటులు శ్రేయాస్ తల్పాడే మాట్లాడుతూ తనకు జీవితాన్నిచ్చిన మహనీయుడు ఇక లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యలు చేసారు.

# కేరళ విద్యుత్ లోటును తీర్చేందుకు న్యూక్లియర్ పవర్‌స్టేషన్



**తిరువనంతపురం, డిసెంబరు 24:** కేరళలో అణువిద్యుత్ కేంద్రం స్థాపించడానికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఈ విషయంపై ఇటీవల రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి కె.కృష్ణన్‌కుట్టి, కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో అత్యున్నత స్థాయి చర్చల్లో పాల్గొన్నట్లు తెలిపాయి. తమ రాష్ట్రంలో సమృద్ధిగా ఉన్న థోరియం నిక్షేపాలను సద్వినియోగం చేసుకుని వాటి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కేరళకు సరఫరా చేయాలని కేంద్ర మంత్రికి సమర్పించిన మెమోలో పేర్కొన్నట్లు వివరించాయి. కేంద్ర ప్రభుత్వం అణువిద్యుత్‌ను మంజూరుచేసే ఆలోచనకు సిద్ధంగా ఉందని దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని సమకూరిస్తే న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మార్గం సుగమం అవుతుందని మనోహర్‌లాల్ ఖట్టర్ సూచించినట్లు పేర్కొన్నాయి. ఈ విషయం చర్చల దశలోనే ఉందని దీనికోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. మరోవైపు రాష్ట్రంలో న్యూక్లియర్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఏర్పాటును కేరళ రాష్ట్ర ప్రభుత్వం కోరలేదని, రాష్ట్రంలోని థోరియం నిక్షేపాలను కేంద్ర ప్రభుత్వం ఉపయోగించుకోవాలని మాత్రమే సూచించిందని రాష్ట్ర విద్యుత్ మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఈ సమావేశం గురించి మంత్రి కె.కృష్ణన్‌కుట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఆర్థికసాయం కోరామని తెలిపారు. ప్రభుత్వ అంచనాల ప్రకారం 2030నాటికి కేరళకు దాదాపు 10,000 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతుంది. స్థానికంగా ఇంత పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయడం జరగని పని. కాబట్టి కేంద్ర లేదా ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 4,260 మెగావాట్ల సరఫరాను మాత్రమే నిలువ చేసే సదుపాయాలు ఉన్నాయి. మరింత విద్యుత్ కొనుగోలు చేయడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు మనకు లేవు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోరాం అని వెల్లడించారు.



## మనాలిపై మంచు దుప్పటి

### 1000కిపైగా నిలిచిపోయిన వాహనాలు

### 174 రోడ్లు మూసివేత

**సిమ్లా, డిసెంబరు 24:** శీతాకాలం కావడం అందులోను వాతావరణంలో వస్తున్న మార్పులతో ఉత్తరభారత దేశం గజగజ వణికిపోతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ప్రముఖ పర్యాటకప్రాంతం మనాలిపై మంచు దుప్పటి కమ్మేసింది. హిమపాతం భారీగా ఉండటంతో పర్యాటకులు తీవ్ర అవస్థలకు లోనవుతున్నారు. రోహ్‌తంగ్‌లోని సొలాంగ్, అటల్ టన్నెల్‌లమధ్య సోమవారం రాత్రి తర్వాత సుమారు 1000కిపైగా వాహనాలు చిక్కుకుపోయాయి. దీనితో అప్రమత్తం అయిన పోలీసులు రెస్క్యూఆపరేషన్ నిర్వహించారు. గడచిన కొన్ని రోజులుగా భారీగా మంచుకుస్తుండటంతో మనాలికి టూరుఇస్టులు పోటెత్తారు. సోమవారం రాత్రినుంచి వాతావరణం పూర్తిగా మారిపోయింది. దట్టమైన మంచు కురుస్తుండటంతో ఎదురుగా ఉన్న వాహణాలు కనిపించడంలేదు. దీనితో ముం దుకువెళ్లలేక భారీగా ట్రాఫిక్ జామయ్ అయింది. ఇక రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు ప్రారంభించారు. ఇప్పటివరకూ 700 మంది టూరిస్టులను సురక్షితప్రాంతాలకు తరలించారు. ప్రస్తుతం అటల్‌టన్నెల్ మార్గంలో వాహనాల రాకపోకలు స్లోగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. రాజధాని సిమ్లాలో కూడా భారీగా మంచుకురుస్తోంది. హిమపాతం వల్ల రాష్ట్రంలోని పలు రోడ్లను అధికారులు తాత్కాలికంగా బంద్‌చేసారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం నేపథ్యంలో ఏటా డిసెంబరు చివరి వారంలో మనాలికి పెద్ద సంఖ్యలో టూరిస్టులు వస్తుంటారు. గత కొద్దిరోజులుగా వేల సంఖ్యలో ప్రాంతానికి వాహనాల్లో పర్యాటకులు తరలివస్తున్నట్లు అధికారులు చెపుతున్నారు. భారీ ఎత్తున మంచుకురుస్తుండటం వల్ల మొత్తం 174 రోడ్లను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

# హమాస్ నేత ఇస్మాయిల్ హనియాను మేమే హతమార్చాం

**జెరూసలెం, డిసెంబరు 24:** హమాస్‌నేత ఇస్మాయిల్ హనియా జులైలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య తామే చేశామని ఇజ్రాయెల్ తాజాగా ధృవీకరించింది. టెల్‌అవీల్ రక్షణ మంత్రి కాట్జ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇటీవల కాలంలో హూతీ ఉగ్రవాద సంస్థ ఇజ్రాయెల్‌పై ఎక్కువగా క్షిపణులు ప్రయోగిస్తుంది. ఈ క్రమంలో వారికి ఓ స్పష్టమైన సందేశం అందించాలనుకుంటున్నా. హమాస్, హెచ్‌బొల్లాలను ఓడించాం. ఇరాన్ రక్షణ, ఉత్పత్తి వ్యవస్థలను నాశనం చేశాం. సిరియాలో బషర్ అల్ అసద్ పాలనను పడగొట్టాం. వారి మౌలిక సదుపాయాలను దెబ్బతీయడంతో పాటు హనియా, సిన్వర్ నస్రల్లాలను హతమార్చాం. యెమెన్‌లోని హూతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదు అని కాట్జ్ హెచ్చరించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఆ దేశ నూతన అధ్యక్షుడి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న హనియా అదే నగరంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. పథకం ప్రకారం ఇజ్రాయెల్ ఈ దాడి చేసిందని ఇరాన్ అప్పుడే ఆరోపించింది. అయితే టెల్‌అవీవ్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. తాజాగా ఈ విషయాన్ని ధృవీకరించడం గమనార్హం. మరోవైపు గాజాలో యుద్ధం మొదలైనప్పటి

## యెమెన్ హూతీలకు కూడా గట్టి దెబ్బ తప్పదు

### ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ వెల్లడి

నుంచి హూతీలు ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులకు పాల్పడుతున్నారు. వీరికి ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. తాము పాలస్తీనియన్లకు సంఘీభావంగా వ్యవహరిస్తున్నామని హూతీ తిరుగుబాటుదారులు పేర్కొంటున్నారు. గాజాపై యుద్ధాన్ని



ఆపేవరకు దాడులు కొనసాగిస్తామన్నారు. దీంతో హూతీల సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ప్రతిదాడులు చేస్తున్నాయి.

25-12Pg6exHMNWJQE.qxd:25-12Pg6exHMNWJQE.qxd 1/1/02 7:28 AM Page 1



# వినియోగదారుల హక్కుల చట్టంపై అవగాహన పెరగాలి:మంత్రి నాదెండ్ల మనోహార్




వినియోగదారుల సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ.డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల హక్కుల చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకుంటే జరిగే మోసాలను సులువుగా అరికట్టవచ్చని ఆహారం, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.. తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కు చట్టంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు ను మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతోపాటు సౌకర్యాలు గురించి, అవగాహన తీసుకురావలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్స వ చట్టంలో ప్రతి ఏడాది అనేక మార్పులు తీసుకుంటున్నామన్నారు. మారుతున్న పరిస్థితుల ధృష్ట్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాల్సి న అవసరం ఉందన్నారు. గతంలో ఈ చట్టం పై ప్రజల్లో అవగాహన లేదన్నారు. వినియోగదారులకు ఈ చట్టం పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందన్నారు. ఈ ఏడాది వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం ఇతి వృత్తంగా తీసుకున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పట్టణాల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో ఏదైనా వస్తువులు తయారు చేసినప్పుడు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకునేవాళ్ళన్నారు. ఇప్పుడు అ పరిస్థితి లేదని, వినియోగదారుల చట్టాలను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఇది ప్రతి ఒక్క వినియోగదారులు ఉపయోగించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఇబ్బందులను గుర్తించి వాట్సాప్ ద్వారా రైతుల వద్ద నుండి 22,80,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి వారికి 48 గంటల్లో నగదు వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కాని అనుకున్న దానికన్నా ముందుగానే రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే రూ. 5,300 కోట్లు జమ చేసామన్నారు. అదేవిధంగా దీపం2 పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసినప్పుడు అనేక ఇబ్బందులు ఉన్నా, వినియోగదారులకు అనుకున్న సమయానికే 75,00,000 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. గతం లో చిన్న చిన్న షాప్స్ లో మనకి ఎక్స్చేంజ్ ఆఫర్ ఉండేది కానీ అలా ఇప్పుడు లేదన్నారు. ప్రతి పౌరుడికి రక్షణ తో పాటు గౌరవం కూడా ఇవ్వాలన్నారు.. మన ప్రధాన హక్కులు మనం ఇపుడు మర్చిపోతున్నామన్నారు. ఈ చట్టం గురించి మనం లోతు గా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలన్నారు. మహిళలకు చట్టంపై అవగాహన పెంచాల్సి న అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుండి వినియోగదారుల పరిరక్షణకు చట్టం తీసుకురావడం గొప్ప కాదని, చట్టాన్ని క్షేత్రం స్థాయిలో ప్రజల ముందుకు తీసుకువెళ్ళినపుడే దానికి న్యాయం జరుగుతుందన్నారు. చట్టాన్ని గ్రామ, మండల, రాష్ట్ర స్థాయిలో అవగాహన కల్పించంచడమే కాక కమిటీలు ఏర్పాటు చేయాలి.

# ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ నరేందర్

## జస్టిస్ జి.నరేందర్ తీర్పులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకం

### వీడ్కోలు సభలో రాష్ట్ర చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్



**విజయవాడ,డిసెంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలను ప్రతిబింబించే విధంగా న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇచ్చిన పలు తీర్పులు భవిష్యత్తు తరాల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మార్గదర్శకంగా ఉంటాయని రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా సేవలు అందజేస్తున్న జస్టిస్ జి.నరేందర్ ఉత్తరాఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులై వెళుతున్న సందర్భంగా మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ సేవలను కొనియాడారు. హైకోర్టు న్యాయ మూర్తిగా స్వల్పకాలమే వీరు పనిచేసినప్పటికీ, పెద్ద సంఖ్యలో పలు కేసులను సునాయాసంగా పరిష్కరించి అందరికీ ఆదర్శనంగా నిలిచారన్నారని అభినందించారు. పలు కేసుల్లో వీరు ఇచ్చిన తీర్పులు న్యాయ వ్యవస్థ ప్రాథమిక సూత్రాలపై వీరికి ఉన్న అపారమైన జ్ఞానాన్ని, అవగాహనను ప్రతిబించే విధంగా ఉన్నాయని, అవి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శంగా ఉంటాయనడంలో ఎటు వంటి సందేహం లేదని ప్రశంసించారు. ఏ.పి. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా జస్టిస్ జి.నరేందర్ స్వల్ప కాలమే పనిచేసినప్పటికీ రెండు సార్లు జాతీయ లోక్ అథాలత్ లను నిర్వహించి దీర...కాలికంగా పెండింగ్ లో ఉన్న పలు కేసులను పరిష్కరించారని అభినందించారు. ఈ ఏడాది సెప్టెంబరు 14 న నిర్వహించిన జాతీయ లోక్ అథాలత్ లో దాదాపు 78,937 పెండింగ్ కేసులను, 48,106 ప్రిలిటిగేషన్ కేసులను పరిష్కరించారన్నారు. ఈ నెల 14 న నిర్వహించిన మరో జాతీయ లోక్ అథాలత్ లో రికార్డు స్థాయిలో 1,22,977 కేసులను పరిష్కరించారని అభినందించారు. విజయవాడ లోని ఒక ప్రైవేటు పాఠశాలలో వైద్య శిభిరాన్ని నిర్వహించి 57 మంది బదిరులకు వినికిడి పరికరాలు పంపిణీచేయించారని, అంధులకు వైద్య పరీక్షలు చేయించి ఇద్దరు అంధులకు తిరిగి చూపు వచ్చేలా వీరు ప్రయత్నించడం ఎంతో అభినందనీయమైన విషయమన్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబరు మాసాల్లో జాతీయ మహిళా కమిషన్ సమన్వయంతో దాదాపు 5,460 మంది మహిళలకు న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారన్నారు. వీరి నేతృత్వంలోని లీగల్ సర్వీసెస్ అథారిటీ మండల లీగల్ సర్వీసుల ద్వారా దాదాపు 110 దివ్యాంగుల పాఠశాలలు, గృహాల్లోని దివ్యాంగుల జీవన స్థితిగతులు, ఆహార భద్రత, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తనిఖీ చేయించారన్నారు. పరిపాలనా మరియు న్యాయ పరంగానే కాకుండా పలు కమిటీల్లో సభ్యులుగా వ్యవహరిస్తూ వీరు న్యాయ వ్యవస్థకు గుణనీయమైన సేవలు అందజేశారని ప్రశంసించారు.

# మహిళపై బంధువులే కీచకులై బరి తెగింపు

## - ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

**చిట్టమూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త** భారత దేశం స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకుంటున్నా మహిళలపై దాడులు ఆగడం లేదు. ఓ మహిళపై బంధువులే కీచకులై బరి తెగింపునకు పాల్పడటం తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం అరవపాలెంలో చర్చనీయాంశమైంది. చీర లాగుతూ.. ఎడాపెడా పిడిగుద్దులు కురిపిస్తూ దమనకాండ సాగించినా ఇసుమంతైనా అయ్యో అని కనికరం చూపని అమానవీయ ఘటన రెండురోజుల క్రితం సచివాలయానికి అత్యంత సమీపంలో చోటుచేసుకుంది. మానవత్వం మంట గలిసేలా వివస్త్రను చేసి, వీధుల్లోకి ఈడ్చిన ఘటనపై బాధితుల మొరను పోలీసులూ పట్టించుకోలేదని తెలిపారు. సచివాలయం సాక్షిగా, మానవత్వం మంట కలిసేలా జరిగిన తీరు, తనపై హత్యాయత్నానికి పాల్పడిన బంధువులపై సాక్షాధారాలతో పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసినా సరైన చర్యలు తీసుకోకుండా నీరుగారేలా కేసు నమోదు చేయడాన్ని తప్పుబట్టారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు చెప్పిన బాధితులు, తమకు జరిగిన అన్యాయం మరో మహిళకు జరగకుండా ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి త్వరలో ఆమరణ నిరాహారదీక్షకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ టోయామా అవగాహన ఒప్పందం పునరుద్ధరణ

## టోయామాలో రాష్ట్ర విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు




**అమరావతి, డిసెంబరు 24.ప్రభాతవార్తప్రతినిధి:** జపాన్‌లోని టోయామా ప్రాంతానికి చెందిన గవర్నర్ హచిరో నిట్టా నేతృత్వంలోని 14 మంది సభ్యుల బృందం ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించింది. ఈబృందం మంగళగిరి ఎపిఐఐసిలో ఇరు ప్రాంతాల మధ్య ఒక కొత్త అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసింది. 2015లో ప్రారంభమైన ఈ సహకార సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా ఈ ఒప్పందం రూపొందించబడింది. ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. వాణిజ్య, వ్యాపార రంగాలలో పరస్పర సహకారం సాంస్కృతిక సంబంధాల పెంపు విద్యార్థులు, పరిశోధకుల మధ్య అనుసంధాన కార్యక్రమాలు డిజిటల్ రంగంలో సాంకేతిక సహకారం., తయారీ రంగంలో సహకారం 2015 నుండి సాధించిన ప్రగతిఇరు ప్రాంతాల మధ్య పలు పరస్పర పర్యటనలు. సకుర సైన్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సాంస్కృతిక వినిమయ కార్యక్రమాలు. టోయామాలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుపడ్డాయి ఔషధ తయారీ రంగంలో సంయుక్త చర్చా వేదికలు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జపనీస్ భాషా కేంద్రం ఏర్పాటు కావడం జరిగింది. ఈఅవగాహనా ఒప్పందం అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 25కి పైగా జపాన్ కంపెనీలు ఒకే ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారతదేశంలోనే ఇది అతిపెద్ద జపనీస్ పారిశ్రామిక కేంద్రాలలో ఒకటని, ముఖ్యంగా ఔషధ తయారీ రంగంలో జపాన్ కంపెనీల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. టోయామా గవర్నర్ నిట్టా మాట్లాడుతూ రాబోయే నాలుగేళ్ల పాటు తాను ఈ పదవిలో కొనసాగనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఒక జపనీస్ జెన్ గార్డెన్ ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. విశ్వవిద్యాలయాల మధ్య సహకారం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ తయారీ, రక్షణ రంగాల్లో ఉమ్మడి పని బృందాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే రాష్ట్ర విశ్వ విద్యాలయాలలో జపనీస్ భాషా పాఠశాలలను ప్రారంభించే అంశంపై చర్చించారు.

# ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ, డిసెంబర్,24 ప్రభాత వార్తప్రతినిధి:** సంతోషంగా ఉండటం అంటేనే క్రిస్మస్‌కు గుర్తు అని, ప్రతి ఒక్కరు క్రీస్తు తత్వాన్ని అనుసరించాలని, ప్రేమను పంచి, పగను తుంచాలని క్రీస్తు సూక్తిని పాటించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్షమాగుణం గల నేత మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. గత ప్రభుత్వం మైనార్టీలకు రూ. 5 కోట్లు ఖర్చు చేస్తే మా ప్రభుత్వ హయాంలో రూ. 70 కోట్లు ఖర్చు చేశామన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రైస్తవుల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి రుణాలు అందించిన, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమేనని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్ మస్ అని అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజల అందరి పైన తన చల్లని దీవెనలు అందించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకుపండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నారావారి పల్లి అభివృద్ధికి ప్రణాళికలు: రోడ్ల విస్తరణ పనులు వేగవంతం

## శ్రీకాళహస్తిలో ముఖ్యమంత్రి కార్యదర్శిచే జిల్లా అధికారులతో సమీక్ష



జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 24 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామం నారా వారిపల్లి అభివృద్ధిపై, జిల్లాలో అమలు జరుగుతున్న రహదారుల విస్తర్ణకు సంబంధించి మంగళవారం ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న శ్రీకాళహస్తిలో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో శ్రీకాళహస్తీశ్వరాలయంలోని సమావేశం హాలులో ఆయన సమీక్షించారు. నారావారి పల్లి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతిని వేగవంతం చేయాలని మంగళవారం జరిగిన సమావేశం లో ప్రద్యుమ్న సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ హాజరయ్యారు. తిరుపతిజిల్లాలో కీలకమైన గ్రామాల్లో నారావారిపల్లి ఒకటని ఈ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది మార్గదర్శకం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించటంతో రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న అధికారులతో సమీక్షించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో సమీక్ష ఏర్పాటు చేసారు. సమావేశంలో శెట్టిపల్లి భూముల, రహదారులు, భూసేకరఅంశాలపై నిర్వహించి కార్యక్రమాలకు సమీక్షించారు.

# వినియోగదారుల హక్కులు సద్వినియోగం చేసుకోవాలి

## జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి

**ఏలూరు,డిశంబరు, 24: ప్రభాతవార్త** వినియోగదారుల శ్రేయస్సుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులకు అనేక హక్కులను సమకూర్చిందని వీటిని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం జిల్లా పౌర సరఫరాల సంస్థ అధికారి ఆర్.ఎస్.ఎస్.రాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వస్తువుల కొనుగోలులో వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే వారు తప్పనిసరిగా వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగివుండటం ముఖ్యమని స్పష్టం చేశారు. వినియోగదారుల సేవలను సులువుగా విస్తరించే క్రమంలో ఈ సంవత్సరం వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం అంశంపై ప్రతి వినియోగదారుడు వస్తువుల కొనుగోళ్లపై అవగాహన పెంచుకోవాలన్నారు. కొనుగోలులో వస్తువుల ఉత్పత్తి నాణ్యతలోను, రేటులోను తదితర విషయాల్లో వినియోగదారులు మోసపోతే వెంటనే వర్చువల్ ద్వారా కేసును వినియోగదారుల ఫోరంకి ఫిర్యాదు చేయవచ్చని ఇది ఎంతో సులభతరమని తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సు లు నిర్వహించారని అదే విధంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు వినియోగదారు న్యాయపాలన వర్చువల్ విచారణకు మరియు డిజిటల్ సౌలభ్యం అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిపించారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అభినందనలు తెలియజేస్తూ జాతీయ వినియోగదారుల దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల ఫోరం ప్రెసిడెంట్ కోదండరామమూర్తి మాట్లాడుతూ ఈరోజు దేశ వ్యాప్తంగా జాతీయ వినియోగ దారుల దినోత్స వం జరుపుకుంటున్నారని అన్నారు. వస్తువుల కొనుగోలులో వినియోగదారులకు మోసం జరిగితే వినియోగదారుల రక్షణచట్టం ఉపయోగించు కోవాలని తెలిపారు. వినియోగదారుల రక్షణచట్టం అనేక మార్గదర్శకాలను రూపొందించిందని దీనిని తెలుసుకొని నాణ్యమైన వస్తువలను కోనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. వినియోగదారుల మోసపూరిత వస్తువుల కొనుగోలు కేసులను వర్చువల్ విధానం ద్వారా తెలిపే అవకాశం ప్రభుత్వం కల్పించిందని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు.

# మొక్కలు నాటి ప్రకృతితో మమేకమవుదాం : మంత్రి సవిత



మొక్కలను పరిశీలిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాత వార్త ప్రతినిధి:** చెట్లు పెంచుతూ, సేంద్రీయ సాగు చేస్తూ ప్రకృతితో మమేకమవుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. చెట్ల పెంపకంతోనే ఆరోగ్యంతో కూడిన ఆయువు లభిస్తుందని వెల్లడించారు. నగరంలోని మొగల్రాజపురంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమైన ఏపీ ఫ్లవర్ షో ను మంత్రి సవిత మంగళవారం సందర్శించారు. ఫ్లవర్ షో ఏర్పాటు చేసిన 70 స్టాళ్లను మంత్రి తిలకించారు. ప్రతి స్టాల్ దగ్గరకెళ్లి మొక్కలు, వాటి రకాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల స్టాళ్లను కూడా మంత్రి సందర్శించి, కొనుగోలు చేశారు. ఏయే ప్రాంతాల నుంచి వచ్చారు...అమ్మకాలు ఏ మేర జరుగుతున్నాయా..? అని స్టాళ్ల యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పలు మొక్కలు, సేంద్రీయ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. మొక్కలు కంటికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయన్నారు. విజయవాడలో వరుసగా అయిదు పర్యాయాలు ఫ్లవర్ షోలు ఏర్పాటు చేసిన నిర్వాహకుడు గరిమెళ్ల జానకీరామ్ ను అభినందించారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో మొక్కలు పెంపకం ఎంతో అవసరమన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో ఉష్ణోగ్రతలు భూమి వేడెక్కుతోందని ఆందోళన వ్యక్తంచేశారు.

# అమరావతికి రూ.11వేల కోట్ల హడ్కో రుణం

## సిఎండీతో చర్చించిన మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్త ;ప్రతినిధి** ;దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. హడ్కో సిఎండి సంజయ్ కుల్‌శ్రేష్ట, జిందాల్ సా చైర్మన్ పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ సమావేశమయ్యారు. రాజధాని అమరావతికి రుణ సమీకరణ ప్రక్రియపై హడ్కో చైర్మన్‌తో నారాయణ చర్చించారు. రాజధాని నిర్మాణానికి రూ.11వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే హడ్కో అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై పృథ్వీరాజ్ జిందాల్‌తో నారాయణ చర్చించారు. ఇప్పటికే గుంటూరు,

విశాఖలో 2 ప్లాంట్ల ఏర్పాటుకు జిందాల్ ఆమోదం తెలిపారు. వీటికి అదనంగా రాష్ట్రంలో మరినిన ప్లాంట్ల ఏర్పాటుపై జిందాల్‌తో నారాయణ చర్చలు జరిపారు.

# క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం - విద్యుత్ వెలుగుల్లో చర్చిలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 24 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పండగలకు నిలయం. కుల మతాలు, వర్గ భేదాలు విస్మరించి ఏమతానికి సంబంధించిన పండగ వచ్చినా అందరూ కలసి మెలసి జరుపుకోవటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో నేడు క్రిస్మస్ పండగ. క్రిస్మస్ సందర్భంగా యువకుల్లోజోష్ చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి నుంచే పట్టణంలోని క్రైస్తవ సోదరుల ఇళ్ళ వద్ద సందడి చోటు చేసుకుంది. వారం రోజులుగా వివిధ చర్చిల్లో ప్రార్థనలు, ఉపవాసదీక్షలు సాగుతున్నాయి. ప్రతి రోజూ పట్టణంలో ప్రదర్శనలు జరుపుతున్నారు. క్రీస్తు జననంకు సంబంధించి పాటల్ని ఆలపిస్తూ భక్తిభావాన్ని కల్పిస్తున్నారు. క్రైస్తవులు కాపొరాలుంటున్న ఇళ్ళకు నక్షత్రాల వెలుగుల్ని నింపారు. ఇక ప్రార్థనాలయాల్ని ఎంతో చక్కగా దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. పండగ వాతావరణం చోటు చేసుకుంది. అప్పుడే శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు. రాత్రికే చర్చిల్లో భక్తులు నిండారు. క్రీస్తు జననానికి సంబంధించి పఠిస్తున్నారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా యువకులు లెక్క చేయలేదు. క్రిస్‌మస్ వేడుకలకు శ్రీకాళహస్తి పట్టణంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. ప్రాచీన చరిత్ర, మతసామరస్యాన్ని కలిగి ఉన్న లూథరన్‌చర్చి, పునీతశౌరివారి చర్చి(కాథలిక్‌చర్చి), ఇసిఐ, పెంతెకోస్తు, ఎల్ఇఎఫ్, బెతస్త్రప్రార్థనామందిరాలు, జెరూసలెంచర్చి, భక్తసింగ్‌చర్చి, పానగల్‌లోని చర్చి, ఎన్‌టిఆర్‌నగర్, చెంచులక్ష్మి కాలనీ, ఎంజిఎం పక్కన చర్చి, తెట్టు వద్ద ఉన్న ప్రార్థనామందిరాలను విద్యుత్‌దీపకాంతులతో దేదీప్యమానంగా అలంకరించారు. ఎటు చూసినా క్రిస్‌మస్ సంబరాలు, కొనుగోళ్ళతో పట్టణం కళ కళ లాడింది. ఈపండుగకు క్రైస్తవసోదరులు ప్రత్యేకంగా కేక్‌లను తయారుచేశారు. పునీతశౌరివారి చర్చి వద్ద ఏసుక్రీస్తు జననాన్ని సవివరంగా తెలియజేసే రూపాలను మట్టిబొమ్మలతో ఆకర్షణీయంగా మలచడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పునీతశౌరివారి చర్చిలో ఉన్న మేరీమాత విగ్రహానికి ప్రత్యేకాలంకరణ చేపట్టారు. ఇక ఇక్కడ బాల ఏసు జననం చిత్రాలను అద్భుతంగా రూపొందించారు. ఇక్కడ చర్చిలో ఫాస్టర్ సారథ్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. క్రైస్తవ సోదరుల ఇంటిపై నక్షత్ర వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రతి ఏడాది డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్‌మస్ పండుగను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. చర్చి అభివృద్దికే కాకుండా నిరుపేదల కోసం చర్చి ప్రాంగణంలో కొత్తగా నూతన పాఠశాలను నిర్మించి వారికి విద్యాబుద్దులు నేర్పుతున్నారు. దీంతో నిరుపేదలు విద్యావంతులుగా మారుతున్నారు.

# ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం: ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ, డిసెం బరు 24, ప్రభాత వార్త ప్రతి నిధి:** శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఏసు ప్రభువు బోధనలు ఎప్పటికీ అనుసరణీయమని తెలిపిన మంత్రి దుర్గేష్‌ప్రేమ భావం, సేవాతత్పరత, క్షమాగుణం బోధించిన క్రీస్తు జన్మదినాన్ని పవిత్ర పర్వదినంగా పేర్కొన్న మంత్రి దుర్గేష్‌రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా ప్రార్థించాలని, శాంతియుత స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చిన మంత్రి కందుల దుర్గేష్‌ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికీ ఆచరణీయమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నేడు క్రిస్మస్ సందర్భంగా విశ్వమానవాళికి తన ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమమూర్తి క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దుర్గేష్ మానవత్వాన్నిచాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేశాయన్నారు. ఏసుక్రీస్తు తన జీవితమే ఒక సందేశం గా జీవించిన దయామయుడని అన్నారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ వంటి ఎన్నో అత్యుత్తమ జీవన మార్గాలను మానవ సమాజానికి అందించి ఇతరుల కోసం జీవించడం అన్నసందేశాన్నిచ్చిన క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదిగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ క్రైస్తవులందరి జీవితాలలో వెలుగులు నింపాలని, త్యాగం, ప్రేమ, కరుణకు ప్రతీకగా జరుపుకునే క్రిస్మస్ పండగను రాష్ట్రంలోని క్రైస్తవ సోదర, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో, సంతోషంగా, కుటుంబసభ్యులతో కలిసి ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఏసు దీవెనలు ప్రజలపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మంత్రి కాంక్షించారు.

# క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్క్ సిస్టమ్ ను పటిష్టంగా నిర్వహించాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్



**విజయవాడ,డిసెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్క్ సిస్టమ్‌ను పటిష్టంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్క్ సిస్టమ్ మరియు ఇంటర్ ఆపరెబల్ క్రిమినల్ జస్టిస్ సిష్టమ్‌లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి అపెక్సు కమిటీ సమావేశాలు సిఎస్ అధ్యక్షతన జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాలకు లోబడి అవసరమైన సాఫ్ట్ వేర్ పరికరాలు, ఇతర భద్రతాపరమైన పరికరాలను కొనుగోలు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అంతేగాక వాటిని ప్రొక్యూర్ చేసే ముందు సాంకేతిక కమిటీ పరిశీలన చేశాక వారి సూచనలకు లోబడి మాత్రమే వాటిని సమకూర్చు కోవాలని స్పష్టం చేశారు. వచ్చే జనవరి 31న సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరగనుందని ఆసమావేశంలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్ వర్క్ సిస్టమ్(దిదిగివిళీ)ప్రాజెక్టు పటిష్ట అమలు, దానికి కేంద్రం నుండి కావాల్సి న మరింత తోడ్పాటు తదితర అంశాలపై రాష్ట్రం తరుపున ప్రస్తావిద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ డిజిపి ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు చెప్పారు. ఈప్రాజెక్టు అమలుకు సంబంధించిన స్టేట్ కార్యాచరణ ప్రణాళికను కేంద్రానికి పంపాలని సూచించారు. ఈప్రాజెక్టు అమలులో కేంద్ర హోంశాఖ నియమ నిబంధనలు, మార్గదర్శాకాలను తుచ తప్పక పాటించాలని సిఎస్ పోలీస్ శాఖకు స్పష్టం చేశారు. అంతకు ముందు సిసిటిఎన్ఎస్ నోడలు అధికారి మరియు విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖర్ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సిసిటిఎన్ఎస్ మరియు ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలు గురించి వివరించారు. సిసిటిఎన్ఎస్, ఐసిజెఎస్ ప్రాజెక్టుల అమలుకు సంబంధించి రాష్ట్రం నుండి 238 కోట్ల రూ.ల అంచనాతో కార్యాచరణ ప్రణాళికను సమర్పించినట్లు తెలిపారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయ్ సాయి రెడ్డిని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేరువ గణేష్ మంగళవారం మర్యాదపూర్వంగా విశాఖలో కలిశారు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డిని సత్కరిస్తున్న పార్టీ సీనియర్ నాయకురాలు పేడాడ రమణకుమారి



సంపత్ వినాయక ఆలయంలో హుండీ లెక్కింపు

8 లో



# విద్యుత్ ఛార్జీల పెంపుపై
# వైసీపీ పోరుబాట

- 27న భారీ నిరసన కార్యక్రమం
- పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు అర్థమవుతుంది. దీనికి సంబంధించి పోరుబాట పోస్టర్ను వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా ఈనెల 27న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ' మేము అధికార పక్షం కాదు..





ప్రతిపక్షం కూడా కాదు.. తటస్థంగా ఉన్నాము' అని విజయసాయి రెడ్డి చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొడతామని ఆయన వెల్లడించారు. జెమిలి ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీలో తాను సభ్యులుగా ఉన్నారని దేశవ్యాప్తంగా పర్యటించి వివిధ రాజకీయ పార్టీలను సంప్రదించి వాళ్ళ అభిప్రాయాలను సేకరించనున్నామని తెలిపారు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి తమ పార్టీ వైఖరిని జగన్మోహన్ రెడ్డి తెలియజేస్తారని విజయసాయి రెడ్డి చెప్పారు. విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు

- తరువాయి 8లో..

## ఒడిశా గవర్నర్ గా కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

దేశంలో పలువురు గవర్నర్లను కేంద్రం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మిజోరం గవర్నర్ గా పని చేస్తున్న కంభంపాటి హరిబాబును ఒడిస్సా రాష్ట్రానికి బదిలీ చేశారు. విశాఖపట్నం కంభంపాటి హరిబాబు రెండోసారి కూడా గవర్నర్గా బాధ్యతలు స్వీకరించడం పట్ల ఈ ప్రాంతవాసులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఐదు రాష్ట్రాల్లో గాను మూడు రాష్ట్రాల్లో బదిలీ చేస్తూ రెండు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు.

# బీచ్ కోత నివారణకు
# శాశ్వత చర్యలు

- రోడ్ల విస్తరణతో భీమిలికి మహర్దశ
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి

భీమిలి, డిసెంబర్, 24, ప్రభాతవార్త

భీమిలి బీచ్ కోతకు గురి కాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. వర్షాల కారణంగా కోతకు గురైన బీచ్ ప్రాంతాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో

- తరువాయి 8లో..



## అరకుకు ప్రత్యేక రైలు




విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఈ పర్యాటక సీజన్లో వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు విశాఖపట్నం తరలివస్తున్నారు. వీరిలో చాలామంది అరకు అందాలను చూసేందుకే వస్తూ ఉంటారు. దీంతో అరకు మార్గంలో వెళ్లే రైళ్లలో రద్దీ బాగా పెరిగింది. దీని దృష్టిలో ఉంచుకొని విశాఖ నుంచి అరకుకు ప్రత్యేక రైలు నడుపుతున్నామని వాల్తేరు డివిజన్ సీనియర్ డిసిఎం కే.సందీప్ తెలిపారు. ఈనెల 28 నుంచి జనవరి 19వ తేదీ

8 లో..

## నేడు పురందేశ్వరి సమక్షంలో
# బీజేపీలో చేరనున్న ఆడారి ఆనంద్

### మరో తొమ్మిది మంది విశాఖ డెయిరీ సభ్యులు



విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, విశాఖ డెయిరీ చైర్మన్ అయిన ఆడారి ఆనంద్ బుధవారం భారతీయ జనతా పార్టీలు చేరనున్నారు. రాజమండ్రిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో ఆనంద్ ఆయనతోపాటు విశాఖ డెయిరీకి చెందిన 9 మంది పాలకమండలి సభ్యులు, ఆనంద్ అనుచరులు పార్టీలో చేరనున్నారు. కొద్ది రోజుల కిందటే ఆనంద్ వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఏ పార్టీలో చేరుతారు అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన తరుణంలో, ఆయన బిజెపిలో చేరడానికి నిర్ణయించుకున్నారు. విశాఖ డెయిరీని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలన్న ఆశయంతో ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బిజెపిలో చేరడం గమనార్హం. కాగా మున్సిపల్ చైర్మన్ హోదాలో ఉన్న ఆడారి ఆనంద్ సోదరి కూడా బిజెపిలో చేరడం చెప్పుకోదగ్గ అంశం.

## రహదారి ప్రమాదాల బాధితులలో
# యువతే అధికం

డ్రైవర్ వెనక కూర్చున్న వారికి హెల్మెట్ ధారణతో రక్షణ



- మిగతా 8లో..

## క్రీస్తును
# ఆరాధించటమే క్రిస్మస్

హోంమంత్రి వంగలపూడి అనిత

ప్రతి ఒక్కరి హృదయంలో క్రీస్తు జన్మిస్తే ఇహలోకమే పరలోకం

ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు



వివరాలు 8లో..

## పిఆర్ఎస్ఐ జాతీయ
# అవార్డుల పంట

విశాఖ చాప్టర్ సభ్యులను అభినందించిన నగర మేయర్



వివరాలు 8లో..


## వినియోగదారుల హక్కులపై
# అవగాహన పెంచాలి

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్




వివరాలు 8లో..

## బాలుడి ప్రాణం తీసిన
# ఆన్‌లైన్ గేమ్



వివరాలు 8లో..

## డేవోప్స్ జర్నీ విత్ జెంకిన్స్: చిట్కాలు , ఉత్తమ పద్ధతులపై
# వెబినార్



వివరాలు 8లో..

## వినియోగదారుల చట్ట పరిధిలోకి
# ఆన్‌లైన్ కొనుగోలుదారులు

### జాయింట్ కలెక్టర్ జాహ్నవి

అనకాపల్లి, డిసెంబర్, 24, ప్రభాతవార్త

వినియోగదారుల చట్టం-2019 పరిధిలోకి ఆన్‌లైన్ వినియోగదారులు కూడా వస్తారని జాయింట్ కలక్టర్ ఎం.జాహ్నవి పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సం సందర్భంగా మంగళవారం రోటరీ క్లబ్ సమావేశం హాలులో 'వినియోగదారుల రక్షణ చట్టం'పై జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఈ-కామర్స్, ఈ-చెల్లింపులపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అన్యైతిక వ్యాపార ధోరణులు, తప్పుదోవ పట్టించే ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన బాధిత వినియోగదారులు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకోవాలన్నారు. బాధిత వినియోగదారులు ఎక్కడ ఉంటే ఆ ప్రాంతంలోని వినియోగదారుల కమిషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయవచ్చని, నాణ్యత, సేవల్లోని లోపాలు, అక్రమ వ్యాపారాలపై కూడా కమిషన్‌ను సంప్రదించవచ్చని, బాధితులు నేరుగా లేకుంటే వారి ప్రతినిధుల ద్వారా కూడా ఫిర్యాదు చేసే వెసులుబాటు వినియోగదారుల రక్షణ చట్టంలో ఉందని ఆమె స్పష్టం చేశారు. అయితే కొనుగోలు చేసి వస్తువులకు బిల్లు తప్పనిసరిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. వినియోగదారులు హక్కులపై అవగాహన పెంచుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వినియోగదారుల హక్కుల ఉల్లంఘనల నుంచి రక్షణ కొరకు, వస్తు సేవల్లో మోసపోయిన వినియోగదారులు నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915, ఏపీ ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ నంబర్ 1967లను




- తరువాయి 8లో..



## లివర్ బాధిత పాపకు రూ.11 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్

గిరిజన ప్రజలకు అన్ని విధాలా ఆదుకుంటున్న ఎంఎల్ఏ శిరీష

వివరాలు 8లో..

## రహదారి ప్రమాదాల బాధితులలో యువతే అధికం

### డ్రైవర్ వెనక కూర్చున్న వారికి హెల్మెట్ ధారణతో రక్షణ

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

దేశంలో ఏటా 4.5 లక్షల రహదారి ప్రమాదాలు జరుగుతుండగా వాటిలో మరణిస్తున్న వారిలో అధిక శాతం మంది 18%-%25 సంవత్సరాల మధ్య యువత ఉంటున్నారని దీనికి మితిమీరిన వేగం ప్రధాన కారణం అని రహదారి భద్రతపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం తేది:24-12-2024న జరిగిన అవగాహన సదస్సులో నిపుణులు పేర్కొన్నారు. కె.జి.హెచ్‌కు చెందిన ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజూరీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.అనిల్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి క్రిటికల్ కేర్ విభాగం అధిపతి డాక్టర్ మోహన్ మహరాజ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 60 శాతం ప్రమాదాలకు కారణం అతి వేగమేనని వారు పేర్కొన్నారు. రహదారి జరిగే ప్రమాదాల వల్ల కుటుంబంతో పాటు సమాజం పై, దేశంపై ప్రభావం పడుతోందన్నారు. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ జరిపిన అధ్యయనం ప్రకారం వాహన చోదకుడితో పాటు వెనక ఉన్న వారు హెల్మెట్ ధరించక పోవడం వల్ల 40 శాతం మంది తీవ్ర గాయాలకు గురవుతున్నారని వారు తెలిపారు. హెల్మెట్ ధరించక పోవడం వల్ల రహదారి ప్రమాదంలో తలకు గాయాలు కావడం బాధితులు కోలుకోలేక పోవడం జరుగుతుందని వారు తెలిపారు. రహదారి ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసరం అనుకుంటే తప్ప బాధితులను అంబులెన్స్ వచ్చే వరకు కదప కూడదని, వెన్నెముక జాగ్రత్తగా ఉండే విధంగా వ్యవహరించాలని, బాధితులకు ధైర్యం చెబుతూ కంగారు పడకుండా చూడాలని వారు సూచించారు. ప్రమాద బాధితులను తక్షణం ఆసుపత్రులకు తరలించడంలో స్థానికులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగవలసిన పరిస్థితి లేకుండా ప్రభుత్వం చట్టం చేసిందని అలాగే బాధితులను సమీప ఆసుపత్రిలో చేర్పించుట్లు తిరస్కరించకుండా తక్షణ చికిత్స ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. గీతం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ రహదారిపై ప్రయాణించే వారు బాధ్యతతో చట్టాలను గౌరవిస్తూ గమ్యాన్ని సురక్షితంగా చేరాలని సూచించారు. విద్యార్థులలో హెల్మెట్ ధారణ పట్ల అవగాహన, అలవాటు పెంచడానికి గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విద్యార్థులతో పాటు బోధన, మరియు బోధనేతర సిబ్బంది తప్పని సరిగా హెల్మెట్ ధరించాలనే నిబంధన అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం విద్యార్థి వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బాలకుమార్, గీతం సెక్యూరిటీ డైరెక్టర్ విక్రమ్ పట్నాయక్, గీతం సెక్యూరిటీ హెడ్ రామనాయుడు, గీతం వివిధ విభాగాలకు చెందిన ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డేవోప్స్ జర్నీ విత్ జెంకిన్స్: చిట్కాలు, ఉత్తమ పద్ధతులపై వెబినార్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS) నైపుణ్యాల కోసం డిమాండ్ సరఫరాను మించిపోయిందని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డీన్-T&P డాక్టర్ బి.ప్రసాద్ అన్నారు. "డేవోప్స్ (DevOps) జర్నీ విత్ జెంకిన్స్: టిప్స్ & బెస్ట్ ప్రాక్టీసెస్ పై వెబినార్ కోసం బ్రోచర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ (AWS)కి ఇప్పుడు చాలా డిమాండ్ ఉందని మరియు క్లౌడ్ కంప్యూటింగ్ జాబ్ పోస్టింగ్‌లలో 60% అమెజాన్ వెబ్ సర్వీసెస్ -సంబంధిత నైపుణ్యాలు అవసరమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఈ వెబినార్ మిలినియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 28న నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఉచిత వెబినార్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు...వెబినార్‌కు విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చెందిన మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం HOD డా. బి కల్పన ముఖ్య అతిథిగా, మిలినియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లోని ట్రైనర్ AWS & DevOps సొంత వక్తగా వ్యవహరిస్తారని మిలినియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ డి.శ్రీనివాస్, RSM తెలిపారు. వెబినార్‌లో పాల్గొనడానికి ఇప్పుడే డిసెంబర్ 24 నుండి డిసెంబర్ 28 వరకు సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటని వెబ్‌సైట్ https://www.millenniumsoftsol.com‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 92487 53099, 91540 84157 నంబర్లలో సంప్రదించాలని శ్రీనివాస్ తెలిపారు.

## క్రీస్తును ఆరాధించటమే క్రిస్మస్..

### హోంమంత్రి వంగలపూడి అనిత

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'క్రిస్మస్' అంటే ప్రతి క్షణం క్రీస్తును ఆరాధించడమేనని హోంమంత్రి పేర్కొన్నారు. క్రీస్తు సువార్త పట్ల సమర్పణ, పరలోకం కోసం ప్రాంతాగాలు చేసేందుకే క్రిస్మస్ సుగుణాలు నేటి మానవ సమాజానికి ఆదర్శమన్నారు. ప్రతి ఒక్కరి హృదయంలో క్రీస్తు జన్మిస్తే ఇహలోకమే పరలోకమవుతుందని హోంమంత్రి అనిత తెలిపారు.

## బాలుడి ప్రాణం తీసిన ఆన్‌లైన్ గేమ్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

బాలుడికి సెల్‌ఫోన్ చూడవద్దని తాత మందలించడంతో షూ లెస్ తో ఆత్మహత్య చేసుకున్న 13 ఏళ్ల విద్యార్థి. వివరాల్లోకెళ్తే నగరంలో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అక్కయ్యపాలెం ఎన్ జి జి ఓ ఎస్ కాలనీలో ఆరుష్ అమన్ (13) తెంపిని స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు. బాలుడు తల్లిదండ్రుల మధ్య తగాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో వారు వేరువేరుగా వేరే ప్రాంతంలో ఉంటున్నారు. తల్లి మోహిత పా గువాతిలో ఉంటున్నారు. అయితే బాలుడు అమ్మమ్మ తాతయ్య ఇంట్లో ఆరుష్ చదువుకుంటూ ఉన్నాడు. సెల్‌ఫోన్ కు ఎక్కువగా బానిసైనా అమన్ ఫోన్లో ఎక్కువగా గేమ్స్ తో పాటు హర్రర్ మూవీస్ కూడా చూస్తూ ఉన్నాడు. దీంతో తాతయ్య ఎక్కువగా సెల్ ఫోను చూడవద్దని హర్రర్ మూవీస్ చూడవద్దని మందలించడంతో తన షూ లేసును ఒకదానికి ఒకటి కట్టి ఒక తాడుగా తయారుచేసి ఉరి వేసుకున్నాడు తర్వాత అమ్మమ్మ తాతయ్య గుర్తించారు. దీంతో తాత 112 ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మరిన్ని వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు.

## సంపత్ వినాయక ఆలయంలో హుండీ లెక్కింపు

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఆశీల్ మెట్టలో వెంచేసి ఉన్న సంపత్ వినాయక ఆలయంలో హుండీ లెక్కింపు మంగళవారం ఆలయ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో కే శిరీష మాట్లాడుతూ గత 38 రోజులకు గాను 23 లక్షల 76, 071 రూపాయలు వచ్చాయని అదేవిధంగా బంగారం 21.400 మిల్లీ గ్రాములు, వెండి 0.107.000 మిల్లీగ్రాములు వచ్చాయని తెలిపారు. వీటితోపాటు 96 అమెరికన్ డాలర్లు, పది సింగపూర్ డాలర్లు, 200 యూఏఈ దీనం, థైలాండ్ 20, 111 దేశస్థులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డిపార్ట్మెంట్ హుండీ సూపర్వైజర్ కె శ్రీనివాసరావు, చైర్మన్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు, బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకర్లు, ఆలయ సిబ్బంది మేనేజర్లు పాల్గొన్నారు.

## పిఆర్ఎస్ఐ జాతీయ అవార్డుల పంట

### విశాఖ చాప్టర్ సభ్యులను అభినందించిన నగర మేయర్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డ్స్ జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలలో జీవీఎంసీతో కలిసి నగరంలోని పలు సంస్థలు జాతీయ అవార్డులను దక్కించుకోవడం అభినందనీయమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో విశాఖపట్నం పి.ఆర్.ఎస్.ఐ. సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఏ నగరంలోనైనా ఆ నగర అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు, సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఎవ్వరో సంస్థల ప్రజలు చైతన్యం పరిచేలా ప్రజా అవగాహన చేరా చేపట్టిన కార్యక్రమాలు నగర భవిష్యత్తుకు ఎంతో దోహదం పడతాయని అన్నారు. జీవీఎంసీతో కలిసి పలు సంస్థలు చేస్తున్న కార్యక్రమాలకు పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా 2024 జాతీయస్థాయిలో రాయపూర్ లో జరిగిన 46వ ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్ నందు వివిధ కేటగిరీలలో దక్కిన 11 అవార్డులు దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డులన్నీ విశాఖ నగర ప్రజలకే దక్కాయని హరి వెంకటకుమారి అన్నారు. "ఉత్తమ ప్రజా అవగాహన కార్యక్రమం" (బెస్ట్ పబ్లిక్ అవేర్నెస్ ప్రోగ్రాం) కేటగిరిలో అవార్డును జీవీఎంసీ సొంతం చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ 2 అవార్డులను, శంకర్ ఫౌండేషన్ ఒక అవార్డును, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ 4 అవార్డులను, జెడి ఫౌండేషన్ కు ఒక అవార్డును, అలాగే లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు కొల్లూరు రామారావుకు దక్కడం చాలా సంతోషమని, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచాలి

### జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

వినియోగదారుల హక్కులపై ప్రజలలో అవగాహన పెంచాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తెలిపారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ హాజరయ్యారు. జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు-1 జి.తనుజా రెడ్డి, అధ్యక్షురాలు-2 జి.వెంకటేశ్వరి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు మయూర్ అశోక్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం వినియోగదారుల కమీషన్ ను జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఏర్పాటు చేసిందని తెలిపారు. తయారీ సంస్థలపై పిర్యాదులకు సంబంధిత శాఖల వివరాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విక్రయ సంస్థలు, తయారీ, సేవా సంస్థల మోసాలను కమీషన్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం పొందవచ్చని ఆయన సూచించారు. మోసాలకు పాల్పడే వారిపై శిక్ష ఉంటుందని, వినియోగదారులకు తగిన నష్టపరిహారం అందుతుందని ఆయన చెప్పారు. 2019 వినియోగదారుల చట్టంలో ఇ కామర్స్ లావాదేవీలను చట్టం పరిధిలోకి తీసుకువచ్చారని చెప్పారు.

## అరకుకు ప్రత్యేక రైలు

(మొదటి పేజీ నుంచి)

వరకు ప్రతి శనివారం ఆదివారాలలో ఈ రైలు నడుస్తుందని చెప్పారు. ఉదయం 8.30 గంటలకు ఈ ప్రత్యేక రైలు విశాఖ నుంచి బయలుదేరి 11: 45 గంటలకు అరకు చేరుకుంటుంది. ఇదే రైలు మధ్యాహ్నం రెండు గంటలకు అరకు నుంచి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు విశాఖకు వస్తుందని సందీప్ వివరించారు.

## లివర్ బాధిత పాపకు రూ.11 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్

### గిరిజన ప్రజలకు అన్ని విధాలా ఆదుకుంటున్న ఎంఎల్ఏ శిరీష

రంపచోడవరం డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, లివర్ బాధిత పాప వైద్యం ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి 11 లక్షల రూపాయలను మంజూరు చేయించిన ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు. రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి తెలుగు యువత అధ్యక్షులు విజయభాస్కర్ దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి, ఎటపాక మండలం నెల్లిపాక గ్రామస్తులైన కొత్తపల్లి జయరాజు కూమార్తె అయిన మోక్షిత 3 సం.లు ఈ పాపకు వైద్యం ఖర్చులకు 22 లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని తెలియగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ ఈ విషయాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రినీ నేరుగా కలిసి సమస్యను వివరంగా తెలియపరచడం జరిగింది. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి లివర్ సమస్య తో బాధపడుతున్న ఆ కుటుంబానికి వెంటనే 11 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది.

## విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాట

(మొదటి పేజీ నుంచి)

విద్యుత్ ఛార్జీలను ఒక రూపాయి కూడా పెంచబోమని కూటమి పెద్దలు హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై కోట్లాది రూపాయల భారం వేసారని విమర్శించారు. వచ్చే నెల నుంచి ప్రతి యూనిట్ కి రూపాయిన్నర అదరపు భారం పడుతుందని అన్నారు. ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం 75 వేల కోట్ల రూపాయలు అప్పు చేసిందని, సంక్షేమానికి ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని అమర్నాథ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్య మంత్రి , బూడి ముత్యాల నాయుడు, మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ సుభద్ర , శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి , కుంభ రవిబాబు , పండుల రవీంద్రబాబు, శాసనసభ్యులు రేగి మత్యలింగం , మాజీ పార్లమెంట్ సభ్యులు జి.మాధవి , మాజీ శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ , వాసుపల్లి గణేష్ కుమార్, కంబాల జోగులు, మళ్ళ విజయప్రసాద్ , అన్నంరెడ్డి అదీప్ రాజ్ , తిప్పల నాగిరెడ్డి , తైనాల విజయ్ కుమార్ , తిప్పల గురుమూర్తి రెడ్డి , చింతలపూడి వెంకట రామయ్య , చెంగల వెంకటరావు, శోభ హైమావతి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరిసతీష్ , పార్టీ కార్యాలయ పర్యవేక్షులు రవి రెడ్డి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు .

## బీచ్ కోత నివారణకు శాశ్వత చర్యలు

(మొదటి పేజీ నుంచి)

మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్, ఆర్ అండ్ బి ఇంజనీర్ సహా సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామని, అనుభవజ్ఞుల సలహాల మేరకు ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు 2026 జూన్ నాటికి అందుబాటులోకి రానుండడంతో భీమిలి బీచ్ మీదుగా ప్రయాణించే వారికి ఆహ్లాదం కలిగించేలా బీచ్ ను తీర్చి దిద్దుతామని చెప్పారు. సాధారణ వర్షమొచ్చినా భీమిలి బీచ్ కోతకు గురి కావడం వల్ల స్థానికులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. భీమిలి లోని మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు విస్తరణతో ఈ ప్రాంత ముఖ చిత్రమే మారిపోతుందని గంటా చెప్పారు. విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి వివిధ రూపాల్లో తగిన నష్ట పరిహారాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్లు విశాలంగా ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని అందించే టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దేశంలోనే ఉత్తమ పాలసీని తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. అన్నవరం గ్రామం వద్ద ప్రతిష్ఠాత్మకమైన ఒబెరాయ్, మే ఫెయిర్, తాజ్ గ్రూపులకు చెందిన రిసార్ట్స్ రానున్నాయని వెల్లడించారు. భీమిలిలో కొత్తగా నిర్మిస్తున్న జీవీఎంసీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఏసీపీ రామకృష్ణ, కూటమి నాయకులు గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ మండపాన్ని పూర్తి చేస్తాం**

పెద్ద రుషికొండ స్వర్ణభారతి నగర్ లో అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపాన్ని తొందర్లోనే పూర్తి చేస్తామని గంటా చెప్పారు. 2014 –19 లో మంత్రిగా ఉన్నప్పుడు రూ.40 లక్షల జీవీఎంసీ నిధులు, కంభంపాటి హరిబాబు, మోపిదేవి వెంకటరమణల ఎంపీ నిధుల నుంచి రూ.60 లక్షలతో కళ్యాణమండపాన్ని మొదలు పెట్టి, 80 శాతం పనులను పూర్తి చేశామన్నారు. గడిచిన అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వం దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కొంత కాలంగా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉన్న కళ్యాణ మండప నిర్మాణాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లొడగల అప్పారావు, చెట్టుపల్లి గోపీ, శాఖారి శ్రీనివాస్, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్ట పరిధిలోకి ఆన్‌లైన్ కొనుగోలుదారులు

(మొదటి పేజీ నుంచి)

సంప్రదించాలని ఆమె సూచించారు. ఆ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ వినియోగదారులు ఫిర్యాదు చేయవచ్చని జాయింట్ కలక్టర్ జాహ్నవి స్పష్టం చేశారు. వినియోగదారుల కమిషన్ల అధ్యక్షులు జి.తనూజరెడ్డి, జి.వెంకటేశ్వరిలు మాట్లాడుతూ వస్తు నాణ్యత, భద్రతల బాధ్యత తయారీ, ఉత్పత్తి, విక్రయదారులపై విధిగా ఉంటుందన్నారు. కొనుగోలుదారు ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలన్నారు. నగదు చెల్లించి వస్తు సేవల్లో నష్టపోయిన వినియోగదారులకు వినియోగదారుల కమిషన్లు అండగా నిలుస్తాయన్నారు. చాలా మంది వినియోగదారులు అవగాహన లేక కమిషన్‌ను ఆశ్రయించకుండా నష్ట పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వినియోగదారుల రక్షణ చట్టం ప్రాధాన్యత, కేసు వేయు విధానం, వినియోగదారుల కమిషన్‌లో బాధిత వినియోగదారులు సాధించిన విజయాలను వారు వివరించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్‌ఓ) కనకమేడల వి.ఎల్.నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఔషధ నియంత్ర, పరిపాలన అసిస్టెంట్ డైరక్టర్ కె.విజయకుమార్, ఎఫ్ఎస్ఎస్ఏఐ గెజిటెడ్ ఫుడ్ ఇనస్పెక్టర్ కె.సతీష్‌కుమార్, లీగల్ మెట్రాలజీ పరిశీలకులు డి.భాస్కరరావు, కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు బి.త్రినాధరాజు, ఎన్.సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ వినియోగదారుల దినోత్సం సందర్భంగా 'వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం' అంశంపై జరిగిన వ్యాసరచన, డిబేట్ పోటీల్లో విజేతలకు జాయింట్ కలక్టర్ ఎం.జాహ్నవి బహుమతులను అందజేశారు.

## పద్మనాభం కె.జి.బి.వి.పాఠశాలలో ఘనంగా వీరబాలల దివస్ కార్యక్రమం.



పద్మనాభం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం గ్రామంలో పద్మనాభం మండల కాంప్లెక్స్ సమీపంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా బి.జె.పి.వైద్య విభాగ కన్వీనరు రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో వీర బాలల దివస్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. వీరబాలలు జొరావర్ సింగ్,ఫతేసింగ్ చిత్రపటాలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర బి.జె.పి.సంఘటన మంత్రి మదుకరతో పాటు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినుద్దేశించి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రణాలన అర్పించిన మహనీయులు భగతసింగ్,ఝాన్సీలక్ష్మీబాయి, రాణీరుద్రమాదేవి, ఆజాద్ చంద్రశేఖర్, స్వామీ వివేకానంద స్వామి తదితరుల వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని అన్నారు. చిన్ననాటి నుండి దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు.వేల సంవత్సరాల కిందట దేశంలో సైన్స్ అభివృద్ధి చెందిదని అన్నారు.పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన,క్విజ్, తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.గంగయ్య, శ్రీను,క్రిష్ణ, మహేష, పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

పద్మనాభం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామంలో పాస్టర్ కాళ్ల సుదాకర్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను దైవజ్ఞులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎంపీపీ కె.రాంబాబు దేవుని సందేశమిస్తూ విశ్వాసంతో నమ్మిన ప్రతి వ్యక్తిపైన ఏసుక్రీస్తు దీవెనలు మెండుగా ఉంటాయని అన్నారు. ఇతర మతాలను, సాంప్రదాయాలను,దేవుళ్లను విమర్శించి మతకల్లోలను సృష్టించకూడాదని ఆయన అన్నారు. అలాగే క్రిష్టియన్లు ఇళ్లపై పెడుతున్న నక్షిత్రాల చరిత్రను వివరించారు. అనంతరం రాంబాబును వారు దుశ్శాలువ, పుష్పగుచ్చాలు,బహుమతులతో ఘనంగా సన్మానించారు. అలాగే పాస్టర్ మాట్లాడుతూ ఏసు భోదనలను వివరించారు.ఈ సందర్భంగా కేకను కట్ చేసారు. ఈ వేడుకలలో పిల్లలు చేసిన నృత్యాలు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.అలాగే గ్రామ పెద్దలు బుగత ఎర్రినాయుడు,కాళ్ల బైరాగినాయుడు, బి.అప్పలనాయుడులను సన్మానించారు.

## రవీంద్రభారతిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జగదాంబ, డిసెంబర్, 24, ప్రభాతవార్త

స్థానిక ఎన్.ఎ.డి రవీంద్రభారతి పాఠశాలలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకుని, ఎంతో పవిత్రంగా భావిస్తారని,జీసస్ జన్మించి నేటికి రెండు వేల ఏళ్లు దాటినా కరుణామయుడుగానూ, దయామయుడుగానూ ప్రపంచంలోని క్రైస్తవులతో ఆరాదించబడుతున్నాడని రవీంద్రభారతి పాఠశాలల చైర్మన్ యం.యెస్.మణి తెలియజేశారు. ఏసు అంటే రక్షకుడు అని అర్థం అని నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్చార్జ్ యన్.వెంకటేష్ అన్నారు. సీ.జీ.యం జీ.ఆర్.వసంత, మాట్లాడుతూ ఒక పసికందు గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో అమ్మ పొత్తిల్లలో పడుకుని ఉంటాడని, ఇవే మీకు ఆనవాళ్లని, అతడే లోకరక్షకుడు' అని చెప్పాడు. గొర్రెల కాపర్లతో ఈ విషయం గురించి చెబుతుండగానే ఆ ప్రాంతమంతా ఆకాశం నుంచి దిగివచ్చిన దేవదూతలతో నిండిపోయింది అని పాఠశాల ప్రిన్సిపాల్ ఆ ర్.సుగుణ కుమారి అన్నారు.కార్యక్రమములో డీన్, టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.చిన్నారులు ధరించిన శాంతా క్లాజ్,మేరీ,జోసెఫ్ వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## పవిత్రత, నిస్వార్థత, ప్రేమలతోనే రామకృష్ణ మిషన్ ఆశ్రమ నిర్వహణ

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



పవిత్రత, నిస్వార్థ త, ప్రేమలతోనే రామకృష్ణ మిషన్ ఆశ్రమాలు నిర్వహిస్తున్నామని విశాఖపట్నం రామకృష్ణ మిషన్ ఆశ్రమ మేనేజ్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ ఎం.సత్యన్నారాయణ రాజు తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరిగిన రామకృష్ణ మిషన్ 115వ వార్షిక సర్వ సభ్య సమావేశం వివరాలను తెలిపేందుకు ఆర్కే బీచ్ రామకృష్ణ మిషన్ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఉన్న 235 రామకృష్ణ మిషన్ కేంద్రాలు, 24 విదేశాల్లో ఉన్న 100 రామకృష్ణ మిషన్ కేంద్రాలు ద్వారా పలు సేవా కార్యక్రమాలు అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సేవా కేంద్రాల ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ రూపాల్లో 1292కోట్ల 3 లక్షల రూపాయలు విలువ గల పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. తమ సేవలను గుర్తించి తమ సేవా సంస్థలకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆ రాష్ట్ర గవర్నర్ ప్రతిభా పురస్కారం, అలాగే అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ అవార్డును ప్రధానం చేశారన్నారు. తిరుపతి జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం అఖిల భారత సంస్కృత విద్యార్థుల ప్రతిభా మహోత్సవంలో బేలూరు వివేకానంద విద్యార్థులు పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారన్నారు. సిబిఎస్ఇ చైర్మన్ త్రిపుర రాజధాని అగర్తల వివేకనగర్ రామకృష్ణ మిషన్ పాఠశాలను ఉత్తమ పాఠశాలగా గుర్తించా రన్నారు. ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు నీతి ఆయోగ్ నిర్వహించిన జాతీయ స్థాయి బూట్ క్యాంపులో 6వ స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. హర్యానాలోని గురుగ్రామ్, పశ్చిమ బెంగాల్ లోని కల్యాణి, దక్షిణేశ్వరం, కర్నాటక లోని వెంకటాపురం, అస్సాంలోని ఖారుపేటియా, మహారాష్ట్ర లోని సక్వార్, తమిళ నాడులోని తిరుముక్కుడల్, మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని, అమరకంటక్ లలో తమ మిషన్ నూతన శాఖలను ఏర్పాటు చేశామన్నారు.

## ఫార్మా ప్రమాదాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఫార్మా పరిశ్రమంలో జరుగుతున్న ప్రమాదాలపై సమగ్ర విచారణ చేసి వాస్తవాలను వెలికి తీయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాజాగా యాక్టర్స్ జనరిక్ ఫార్మా పరిశ్రమలో మణిశంకర్ 29 విధి నిర్వహణలో ఉండగా కంటిలో మెటల్ పడడం వలన ఎల్వి ప్రసాద్ ఆసుపత్రికి విశాఖపట్నం తరలించారు.అలాగే రక్షిత డ్రగ్ ఫార్మా ఇద్దరు కార్మికులు అస్వస్థతకి గురయ్యారని , ఠాగూర్ లాబరేటరీ 30 మంది చికిత్స పొందగా ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ,కెమిక పశ్చిమ బెంగాల్ కి చెందిన ఒక్క కార్మికుడి గాయపడ్డాడు , విజయ శ్రీ ఇద్దరు కార్మికులు ఆసుపత్రి పాలయ్యారు.స్మైల్ ఎక్స్ ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఆల్కలీ మెటల్ ఒక్క కార్మికుడు మృతి చెందగా 5 మంది ఆసుపత్రి పాలయ్యారు. అక్టోరియా ఒక్క కార్మికుడు మృతి చెందాడు. ఫార్మా పరిశ్రమంలో ప్రమాదాల అదుపు చేయవలసిన యాజమాన్య భద్రతా ప్రమాణాలు పాటించడం లేదు. కార్మికులకు రక్షణ కల్పించడం లేదు. ఈ ప్రమాదాలు అన్నిట్ల పైన ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.జరిగినప్రమాదాలను యాజమాన్యాలు గోప్యంగా ఉంచడం నిర్లక్ష్యం వ్యవహరించడం వాళ్లనే ప్రమాదాలు తీవ్రత పెరుగుతుందని గని శెట్టి పేర్కొన్నారు. ప్రమాదాలు అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు అన్ని పరిశ్రమల భద్రత ఆడిట్ నిర్వహించి కార్మికుల విలువైన ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## అనధికార పశు కబేళాలుపై పోలీసులు దాడులు

### రెండు గోవులను కాపాడి... ఒకరిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, డిసెంబర్, 24 ప్రభాతవార్త



గత కొన్నాళ్లుగా ఆరిలోవ ముస్తఫా కాలనీలో నివాసాల మధ్యలో అనధికారికంగా పశువుల కబేళాలను నడుపుతూ, బహిరంగంగా పశువులను వధిస్తూ వ్యాపారాలు సాగిస్తున్న నిర్వాహకులపై ఆరిలోవ సీఐ హెచ్ . మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వధకు సిద్ధంగా ఉన్న రెండు గోవులను కాపాడి, కబేళా నిర్వాహకుడైన మొహమ్మద్ ఇబ్రహీం ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటి గ్రౌండ్ ఫ్లోర్ లో పశువులను వధించేందుకు కబేలాలను ఏర్పాటు చేసుకుని అనధికారికంగా మాంసాలను విక్రయిస్తున్నారని ఫిర్యాది రావడంతో దాడులు నిర్వహించినట్టు శాంతిభద్రతల ఎస్సై రాందాస్ తెలిపారు. ఇకపై ఎవరైనా అనధికారికంగా పశువులను వధించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## క్రిస్మస్ , న్యూఇయర్ వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### సి ఐ హెచ్. మల్లేశ్వరరావు

ఆరిలోవ, డిసెంబర్, 24 ప్రభాతవార్త



క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వరరావు అన్నారు. రోడ్లపై గాని, బహిరంగ ప్రదేశాలలో గానీ మద్యం సేవించిన, అదేవిధంగా గొడవలకు పాల్పడిన కేసులు నమోదు చేస్తామని, ముఖ్యమైన ప్రదేశాలైన ఆరిలోవ ఆఖరి బస్టాండ్, చిన గదిలి, పెదగదిలి, గాంధీనగర్ డైరీ ఫారం, టిఐసి పాయింట్ హనుమంతువాక తదితర ఏరియాలలో ఎక్కడికక్కడే గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ట్రాఫిక్ వారితో అనుసంధానమై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళల్లో అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని యువతకు సూచించారు. అదే కాకుండా ఎక్కడికక్కడే పెట్రోలియం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రోడ్లపై డీజేలు, పెద్ద పెద్ద సౌండ్ లతో డాన్సులకు అనుమతులు లేవని ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆరిలోవ లో 26న వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ



ఆరిలోవ, డిసెంబర్, 24 ప్రభాతవార్త

ఈ నెల 26వ తేదీ గురువారం ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద కూటమి నాయకులు తీర్మానించి వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణను ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్తరాంధ్ర రాధారంగ కాపు సేవా సంఘం నాయకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ మేరకు ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదలపాటి పెన్నిధి వంగవీటి మోహన రంగ 36వ వర్ధంతి సందర్భంగా ఆరిలోవ ఆఖరి బస్ స్టాండ్ లో విగ్రహావిష్కరణ నిర్వహించినున్నట్లు తెలిపారు. ఈ యొక్క విగ్రహ ఆవిష్కరణకు మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు కూటమి నాయకులు తరుపు నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విగ్రహ దాత ఏడువాక సన్యాసిరావుకు కృతజ్ఞతలు తెలిపారు. 9, 10, 11, 12, 13 వార్డుల కాపు నాయకులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాత్రికొండ ధర్మారావు, ఏడువాక సన్యాసిరావు, మజ్జి రమణి, మూది అప్పారావు, మధుపాక సన్యాసిరావు, పేపర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్‌తో కేఎన్ఆర్ భేటీ

గాజువాక, డిసెంబర్, 24, ప్రభాతవార్త



బిజేపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకర్ జీ ని విశాఖ జిల్లా బీజేపీ కార్యాలయంలో మంగళవారం గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన ప్రతి పనిని అందరం బాధ్యతగా తీసుకొని విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. గాజువాక నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని ఆయనకు తెలిపామని అన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తగిన గుర్తింపు ఇస్తుందని మధుకర్ జీ భరోసా ఇచ్చారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు,బొత్స జగదీష్ ,ఒమ్మి రంగనాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించండి :ఎంపీ సీఎం రమేష్‌కు కోసూరి వినతి

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



నక్కపల్లి గ్రామ శివారులో ఉన్న రాజీవ్ నగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించేందుకు సహక రించాలని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ దృష్టికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు కలసి వినతి పత్రం అందజేసి పూర్తిస్థాయిలో వివరించారు. గత 12 సంవత్సరంలో నుండి కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులు వర్షాకాలంలో కాలనీలోకి నీరు చేరడం వలన పడే అవస్థలకు గురించి సవివరంగా తెలియజేశారు. సమస్యలపై స్పందించిన ఎంపీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీను తెలిపారు. వీరితో పాటుగా సీఎం రమేష్ ను కలిసిన వారిలో నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగ రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, మండల అధ్యక్షులు వేముల వెంకటరమణ, కనకరాజు, జోగినాయుడు, పాల్గొన్నారు.

## వేంపాడు సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు సచివాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా ఆయన చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించి వర్మ కంపోస్ట్ ద్వారా తయారైన ఎరువులను రైతులకు విక్రయించినట్లు చర్యలు చేపట్టాలని కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావుకు ఆదేశించారు. ఈ సర్వీస్ ఆధార్ కేంద్ర నిర్వహణ ఈ కేవైసీ అంశాలు పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. పిఎసిఎస్ రైతులందరికీ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఆయనతోపాటు కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

## బీజేపీలోకి నేడు చేరనున్న విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి డైరీ డైరెక్టర్లు

ఎలమంచిలి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కొద్ది రోజుల కిందట వైసీపీకి రాజీనామా చేసిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డైరీ డైరెక్టర్లు. బుధవారం నేడు రాజమండ్రిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బిజెపిలోకి చేరుతున్నట్లు పిల్ల రమాకుమారి మంగళవారం తెలియజేశారు. పట్టణంలోని స్వర్గీయ ఆడారి తులసిరావు ఇంటి ఆవరణలో ఏర్పాటుచేసిన ఆత్మీయుల సమావేశంలో ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. స్వర్గీయ ఆడారి తులసిరావుతో అనుబంధం ఉన్న ఉన్న పట్టణానికి చెందిన పలువురు ఆడారి ఆనంద్ కుమార్, పిల్లా రామకుమారి వెంటే తాము కూడా బిజెపిలోకి చేరుతున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ఎలమంచిలి రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని వార్తలు వినిపిస్తున్నాయి.

## ఆక్రమణలు తొలగించండి -రెవెన్యూ సదస్సులో గ్రామస్తులు వినతి

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, తక్షణమే వాటిని తొలగించాలని ఆ గ్రామానికి చెందిన పలు రైతులు తాసిల్దార్ నరసింహమూర్తికి వినతి పత్రం అందజేశారు. గ్రామ సర్పంచ్ సాది రెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి సారథ్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సదస్సు



ప్రాధాన్యతను సమస్యలు పరిష్కారానికి సంబం ధించిన వివరాలను తాసిల్దార్ నరసింహమూర్తి వివరించారు. ఈ మేరకు గ్రామంలో దళితులకు సంబంధించిన స్మశాన వాటిక స్థలం అక్రమంగా గురైందని దానివల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని వాటిని తొలగించాలని కోరగా స్కూలు ఆట స్థలానికి సంబంధించిన స్థలం కూడా ఆక్రమణకు గురైందని తొలగించాలని ఈ సదస్సులో పలు రైతులు కోరారు. పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా రైతులు పొలాలకు వెళ్లేందుకు రహదారి మార్గం లేకుండా చేశారని, ఆ రహదారి మార్గం ప్రభుత్వాన్ని అది ఆక్రమణకు గురైందని సభలో రైతులు మొరపెట్టగా స్పందించిన తాసిల్దార్ నరసింహుమూర్తి సంఘటన స్థలానికి వెళ్లి సమస్యను సకాలంలో పరిష్కరించారు. తాసిల్దార్ స్పందించిన తీరు పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు రెవెన్యూ సదస్సులో భూములు ఆన్లైన్ కొరకు సర్వే కొరకు వినతి పత్రాలు అందజేశారు. సర్వేయర్ సత్తిబాబు, ఆరే.కన్నబాబు, వీఆర్వో తదితరులు ఉన్నారు.

## కుటుంబ భూ వివాదాల పరిష్కారానికి మండల కమిటీలు ఏర్పాటు : జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు(అనకాపల్లి), డిశంబరు 24, ప్రభాతవార్త



రెవెన్యూ సదస్సులను వినియోగించుకొని భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళ వారం కె.కోటపాడు మండలం ఎ.భీమవరం గ్రామంలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు కార్య క్రమంనకు మాడుగుల శాసన సభ్యులు బండారు సత్య నారాయణమూర్తితో కలిసి హాజరయ్యారు. రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టరు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ద్వారా భూములకు సంబంధించిన మ్యూటేషను, సర్వే, భూవిస్తీర్ణం తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని భూవివాదాల పరిష్కారానికి కోర్టులకు వెళ్లవలసి ఉంటుందని దానివలన ప్రజలకు సమయం, డబ్బు వృదా అవుతుందని, కావున భూవివాదాలను సామరస్యకంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కుటుంబ భూవివాదాల పరిష్కారానికి మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారి, తహశీల్దారు, ఎంపిడిఒ, పోలీసు అధికారి పత్యేక కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీ ప్రతి శనివారం సమావేశమవుతుందని, కావున ఈ అవకాశాన్ని వినియోగించుకొని వివాదాలు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆస్తుల గూర్చి కుటుంబ సభ్యుల మధ్య గొడవలు పడకూడదని, కుటుంబాలు ప్రేమాభిమానాలతో జీవించాలని, వివాదాలను పరిష్కరించుకోవాలని తెలిపారు. మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లా డుతూ భూమిపై సంపూర్ణహక్కులు పొందుటకు, వివాదాలు రాకుండా ఉండుటకు సాగుతో పాటు, భూమి రికార్డులను కూడా సక్రమంగా నిర్వహించుకోవాలని, భూసమస్యలపై ప్రజలు అవగాహన పెంచు కోవాలని తెలిపారు. భూమి కొన్న వెంటనే మ్యుటేషను చేయించుకోవాలని, కొంత మంది సంవత్సరాల తరువాత కూడా భూమి రికార్డులను మార్పు చేసుకోవడం లేదని, తద్వారా భూవివాదాలు తలెత్తు తున్నాయని తెలిపారు. భూ రికార్డులు డిజిటలీకరణ, ఇక్రాప్ బుకింగు వంటి ఆధునికీకరణ ప్రక్రియ ద్వారా రైతులు రుణాలు సులభంగా పొందుటకు వీలవుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వసేవలను పొందడం వారి హక్కని, రైతులు వారికి ఎటువంటి సమస్యలు ఎదురైనా పరిష్కారం గూర్చి నేరుగా అధికారులను కలవవచ్చునని తెలిపారు. రెవెన్యూ సంబంధిత విషయాలలో యితరులు జోక్యం చేసుకో కూడదని, అధికారులు రెవిన్యూ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, కె.కోటపాడు మండల ప్రత్యేక అదికారి, డుమా ప్రోజెక్టు అదికారి పూర్ణిమాదేవి, తహశీల్దారు వి.భాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డును రాష్ట్రపతి చేతుల మీదగా అందుకున్న న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఘనంగా సత్కరించిన సందర్భంగా.. డిపిఓ శిరీష రాణి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజులను అభినందించిన దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## యాక్టిస్ ఫార్మాలో ప్రమాదం చిన్నదే..

పరవాడ (అనకాపల్లి), డిశంబరు 24, ప్రభాతవార్త

పరవాడ ఫార్మాసిటీలో గల యాక్టిస్ జనరిక్ ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదం చిన్నదేనని ప్రమాదవశాత్తు కంటిలో ద్రావణం పడిన మణికంఠ అనే కార్మికునకు ఎటువంటి ప్రమాదం లేదని పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ జివివిఎస్ సత్యనారాయణ తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాలమేరకు సంఘటనపై విచారణ చేయడం జరిగిందని, ప్రమాదం జరిగిన వెంటనే కర్మాగారంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యసేవలు నిమిత్తం విశాఖపట్నంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి కర్మాగార యాజమాన్యం తరలించిందని అన్నారు. వైద్య పరీక్షలు అనంతరం కార్మికునకు ప్రమాదం లేదని వైద్యులు తెలియజేసారని, కార్మికుడు రేపటినుండి కర్మాగార విధులకు హాజరగుతారని పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## రెడ్డి వరహాలను అభినందించిన మాజీ మంత్రి గంటా

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఉత్తమ గ్రామ పంచాయతీగా నక్కపల్లి మండలం న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వర హాలు జాతీయస్థాయిలో రాష్ట్ర పతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు అభినందించారు. మంగళవారం విశాఖపట్నంలోని ఆయనను మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు కలిసి అవార్డును ఫీల్డ్ చూపించారు. అవార్డుకు గల కారణాలు ఈ విధంగా జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది అనేది ఆయనకు వివరించారు. ఈ పంచాయతీ జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో సంతోషదాయకమని ఇదే స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆకాంక్షం చారు. ఆయనను కలసిన వారిలో బొల్లం విష్ణు ఉన్నారు.

## హంస వాహనంపై ఆనందరూపుడు

నక్కపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హంస వాహనంపై ఆనందరూపుడి తిరువీధి సేవ కన్నుల పండువగా జరిగింది. ఉభయ దేవేరులతో కూడిన స్వామివారిని హంస వాహనంపై పట్టు పీతాంబరాలు, పుష్పమాలలతో అలంకరించగా, పల్లకీలో గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తిని అలంకరించి మాఢ వీధుల్లో మంగళ వాద్యాల మధ్య ఊరేగించారు. తిరువీధుల్లో అనేక మంది భక్తులు ఉపమాక వెంకన్నను దర్శించుకున్నారు. తిరువీధి ఉత్సవం అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక హారతులిచ్చారు. తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చక బృందం. అధికారులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అంద చేసిన పూర్వ విద్యార్థులు

కసింకోట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కసింకోటలోని స్థానిక డిపి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువు తున్న పదవ తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కె.వి. కామేశ్వర రావు, ఒవిఎల్ఎన్ మూర్తి, ఎస్ గౌస్ మోహిద్దీన్, తాకాసి శ్రీనివాసరావులు మంగళవారం పరీక్ష సామాగ్రి అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శాశ్వత అభివృద్ధి- కూటమి ప్రభుత్వ ధ్యేయం


మాకవరపాలెం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్రంలో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయ మని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గిడుతూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు అయ్యన్న పాత్రుడు శంకుస్థాపన చేశారు. గిడుతూరు మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు శ్రీరం రెడ్డి వెంకట చినబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు పాల్గొని మాట్లాడారు. మాకవరపాలెం మండలం గిడుతూరు నుంచి కోటవురట్ల మండలం సుంకపూరుకు 2.5 కిలోమీటర్లు మేర తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. రూ.1కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించే తారు రోడ్డు వలన రెండు మండలాల ప్రజలకు దూరాన్ని తగ్గించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల్లో శాశ్వతమైన పనులు ప్రారంభించి,శరవేగంగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మాకవరపాలెం మండలంలో గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఎండపల్లి నుంచి కొండల అగ్రహారం, గిడుతూరు నుంచి జంగాలపల్లి మీదుగా కోటవురట్ల రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పైడిపాల జంక్షన్ నుంచి బూరూగుపాలెం మీదుగా తూటిపాల తారు రోడ్డు, రాచపల్లి జంక్షన్ నుంచి కోడూరు మీదుగా చౌడువాడ వరకు పక్కాతారు నిర్మించడం జరిగిందన్నారు. శాశ్వతమైన రోడ్లు నిర్మాణం వలన రైతులకు చెందిన, భూములు ధరలు విపరీతంగా పెరిగిన విషం ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. మారుమూల గ్రామానికి సైతం పక్కాగా రహదారులు నిర్మాణం చేయడం వలన మెట్టు భూములు సైతం విపరీతమైన ధరలు పలుకుతున్నాయ న్నారు. నర్సీపట్నం నియోజవర్గంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమై పనులు జరుగు తున్నాయి అన్నారు. ప్రతి గ్రామానికి 10 లక్షల వ్యయంతో స్మశాన వాటికలు అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. గత వైసిపి పాలనలో అధ్వానంగా తయారైన రోడ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లాలం కాశి నాయుడు, జనసేన పార్టీ నర్సీ పట్నం నియోజవర్గం ఇన్చార్జి రాజాన సూర్యచంద్ర, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్‌వై పాత్రుడు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు చిటికెల బుచ్చి రాంప్రసాద్ (బుచ్చి నాయుడు) పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ ఈశ్వరరావు జంగాలపల్లి మాజీ సర్పంచ్ సింగంపల్లి రమణ టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీవధార్ రక్తదాన శిబిరానికి అధికారులకు ఆహ్వానాలు

చోడవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



చోడవరంలో సి.డి.వి.ఎం కమ్యూనిటీ, సద్భావ టీం ఆధ్వర్యం లో జనవరి ఐదున నిర్వహించనున్న జీవధార్ రక్తదాన శిబిరం విజయవంతం చేయవలసిందిగా కోరుతూ మంగళవారం సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి పలువురు అధికారులకు ఆహ్వానాలు అందజేశారు. సద్భావ టీం సభ్యురాలైన సబ్ రిజిస్ట్రార్ గీతాలక్ష్మి జీవధార్ రక్తదాన శిబిరం ఆహ్వానాన్ని చోడవరం తహశీల్దార్ రామారావు, సబ్ ట్రెజరీ అధికారులకు అంద జేశారు. గీతాలక్ష్మి మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదాన మన్నారు. తమ సద్భావ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 25వ సామాజిక సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నా రు. జనవరి 5న స్థానిక హార్డింజి రెస్ట్ హౌస్ వద్ద నిర్వహించనున్న స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఆమె వెంట సద్భావ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్రమణదారుని నుంచి రక్షణ కల్పించండి

అనకాపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

తమ షాపులోకి అక్రమంగా చొరబడి దౌర్జన్యం చేస్తున్న వ్యక్తి నుంచి రక్షణ కల్పించాలంటూ మంగళవారం వెదుర్ల పరమేశ్వరి అనే మహిళ ఈ మేరకు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రామచంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న పాత భవనాన్ని తన కుమార్తె ధనలక్ష్మి కొనుగోలు చేసిందని, అప్పటికే అందులో అద్దెకు ఉంటున్న వ్యక్తిని ఖాళీ చేయమని కోరామన్నారు. అందుకు 11 నెలల సమయం కావాలని కోరగా ఇచ్చామని, గడువు మీరినా ఖాళీ చేయకపోవడంతో పోలీసులను ఆశ్రయించామన్నారు. పోలీసులు అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారని, మరలా ఇపుడు నిర్మాణం పూర్తి అయ్యేసరికి తనకు షాపు తిరిగి ఇవ్వాలంటూ దౌర్జన్యంగా షాపులోకి ప్రవేశించారని తన నుంచి రక్షణ కల్పించాలని కోరారు.




## ఘనంగా సెమీ క్రిస్మస్ సెలబ్రేషన్స్

చోడవరం,డిసెంబర్ 24, ప్రభాతవార్త:




చోడవరం ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సెమి క్రిస్టమస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఏసుప్రభు, మేరీమాత ఒడిలో ఉన్న బాల యేసు విగ్రహం పూరిపాకలో గల ప్రతిమలు అనేక మందిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జే.రమణాజీ పాల్గొని మాట్లాడుతూ ప్రభు యేసు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని “ప్రతి మతము మంచిని చేయు మంచిని పంచు”అనేటటువంటి నానుడితో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు దేవదూతలు రూపంలో క్రిస్మస్ తాత రూపంలో వస్త్రధారణ పలువురిని ఆకర్షించింది.. ఈ కార్యక్రమంలో ఉషోదయ డీన్ ఎస్ వి.వాసు, కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు వివిఎస్ అప్పారావు ఉషోదయ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు..

## పేటలో 28 మెగా జాబ్ మేళాకు సర్వం సన్నద్ధం

పాయకరావుపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త



రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనా సంస్థల, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 28న అసెంబ్లీ ముఖద్వారం పాయకరావుపేట, శ్రీప్రకాష్ (స్పెసెస్) డిగ్రీ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సర్వం సన్నద్ధం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీప్రకాష్ కళాశాల ఆవరణలో చేపట్టే ఏర్పాట్లను మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహణకు కావలసిన ఏర్పాట్లకు సంబంధించి విధానాలు, అక్కడకు విచ్చేసే నిరుద్యోగ యువత దరఖాస్తుల నమోదు, పరిశీలన సహా వారికి అవసరమైన సదుపాయాల కల్పన తదితర కీలకాంశాల గురించి అక్కడకు విచ్చేసిన అధికారులకు టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు తగిన సూచనలు సలహాలను అందజేశారు. రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత సారధ్యంలో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాను విజయవంతంకి అధికారులు కృషి చేయాలని చిట్టిబాబు కోరారు. ఈ మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొననుండగా రెండు వేల ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. టెన్త్, ఇంటర్మీడియట్, డిగ్రీ సహా బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, డిప్లొమా, ఐటి తదితర కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించి 18 నుంచి 40 ఏళ్ల నిరుద్యోగ యువత 28 తేదీ ఉదయం 9గంటల నుంచి నిర్వహించే మెగా జాబ్ మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత నైపుణ్యం డాట్ ఏపీ డాట్ జీవోవి డాట్ ఇన్‌సైట్లో తప్పనిసరిగా నమోదు చేసుకొని వివరించారు. తప్పనిసరిగా అడ్మిట్ కార్డుతో పాటుగా ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లతో జాబ్ మేళాకు హాజరుకావాలని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. సీఐ జి.అప్పన్న బాబు, మండల పరిషత్ పరిపాలన అధికారి చింతలపాటి రవికుమార్ వర్మ, స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏఆర్కె రెడ్డి, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్, ఎంపీటీసీ వేములపూడి అప్పారావు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో గర్భిణి మృతి

నర్సీపట్నం, డిసెంబర్ 24,ప్రభాతవార్త




మంగళవారం ఉదయం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఒక గర్భిణీ స్త్రీ, గర్భంలో ఉన్న శిశువు మరణించిన ఉదంతం తీవ్ర సంచలనం కలిగించింది. కడుపులో నవ మాసాలు మోసిన బిడ్డతో సహా తన భార్య చనిపోయింది అని తెలిసిన, భర్త నానాజీ షాక్కు గురై అదే ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు. వీరిద్దరిదీ ఎస్.రాయవరం మండలం చిన్నగుమ్ములూరు గ్రామం. మతాంతర వివాహం చేసుకున్నారు. భర్త కంటే నానాజీ హిందూ మతానికి భార్య సయ్యద్ మహామునిస (దేవి) ముస్లిం కుటుంబానికి చెందినవారు. ఈ ఘటన ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన రోగులను, బంధువులను కలచి వేసింది. ఎస్.రాయవరం మండలం చిన్న గుమ్ములూరు గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ రెండవ కాన్పు కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి సోమవారం మధ్యాహ్నం వచ్చింది. ఆమెను ప్రిపరేషన్ వార్డులో ఉంచారు. రాత్రి 12 గంటల సమయం లో ఒక డాక్టర్ వచ్చి టాబ్లెట్ ఇచ్చి వెళ్లారు. విపరీతమైన నొప్పులు రావడంతో భరించలేకపోతున్నాని ఆపరేషన్ చేయాలని గర్భిణీ ఎంత మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆమె అత్త లక్ష్మి విలపిస్తూ చెబుతుంది. రైట్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఎవరు ప్రిపరేషన్ వార్డులో లేరని, తాను వెళ్లి మూడు గంటల సమయంలో లేపి తీసుకువచ్చానని చెబుతున్నారు. అప్పటికే తమ కోడలు నొప్పులు భరించలేకపోతున్నామని ఆపరేషన్ చేయమని వేడుకున్నా, ఏం పర్వాలేదు. డెలివరీ అయిపోతుందని చెప్పి వెళ్లిపోయారని తెలిపింది. ఉదయం 7గంటల సమయంలో గర్భంలో ఉన్న బిడ్డతో సహా గర్భిణీ స్త్రీ మరణించింది. తమ కోడలు మరణానికి వైద్య సిబ్బంది, డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని బంధువులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. వారికి నచ్చ జెప్పడానికి వచ్చిన డాక్టర్లను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు, డాక్టర్లు మరణానికి కారణాన్ని వివరించే ప్రయత్నం చేసారు. ప్రిపరేషన్ వార్డులో ఉన్న గర్భిణీ స్త్రీని బిపి చెక్ చేయకపోవడం, ఉమ్మ నీరు పోతుందని తెలిసిన డెలివరీ వార్డుకి తరలించకపోవడం. కనీసం నొప్పులు భరించలేకపోతున్నాను బాబు.. ఆపరేషన్ చేయండి అని గర్భిణీ స్త్రీ గగ్గోలు పెడుతున్నా, చెవికి ఎక్కించు కోకుండా వదిలేయడం పట్ల మృతురాలి బంధువులు తీవ్ర ఆగ్రహా వేశాలు వ్యక్తం చేశారు. ఏరియా ఆసుపత్రి లోపల బంధువులు ఆగ్రహావేశాలతో రగిలిపోతున్న విషయం తెలిసిన పోలీసులు వచ్చారు. అక్కడ బంధువులను కుటుంబీకులను బయటికి పంపించారు. జరిగిన సంఘటనపై ఏరియా ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డా.సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంఘటన బాధాకరమైనదని వ్యాఖ్యానించారు. ఎక్కడా తమ డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని అన్నారు. బంధువులు, కుటుంబీ కులు చేస్తున్న ఆరోపణలు నిజం కాదని చెప్పారు. తమ సాయిశక్తుల గర్భిణీని కాపాడడానికి ప్రయత్నించామని అన్నారు.



## గోవాడ సుగర్స్ క్రషింగ్‌లోగా కార్మికులు, కర్షకుల బకాయిలు తక్షణమే చెల్లించాలి..

చోడవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



గోవాడ సుగర్స్‌లో సభ్య రైతులు, కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు క్రషింగ్‌కు ముందుగానే చెల్లించాలని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మీడియాతో సమావేశమైన రెడ్డిపల్లి మాట్లాడుతూ గత ఏడాది సభ్య రైతులు సరఫరా చేసిన చెరకుకు చెల్లించాల్సిన బకాయిలు, కార్మికుల వేతన బకాయిలు కలిపి సుమారు రూ.15 కోట్ల మేర తక్షణమే చెల్లించాలన్నారు. సర్వసభ్య సమావేశంలో గత ప్రభుత్వం కంటే చెరకు మద్దతు ధర అధికంగా ఇస్తామని హామీలు ఇచ్చిన కూటమి రాజులు (స్థానిక ఎమ్మెల్యే రాజు, జనసేన నేత పి.వి.ఎస్.ఎన్.రాజు) మాటలు మారుస్తూ కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. సుమారు రూ.9 కోట్ల మేర మొలాసిస్, కో-జనరేషన్ నిల్వలు ఉన్నప్పటికీ కార్మికులు కర్షకుల బకాయిలు చెల్లించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. అధికారం రాక ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట ఆడిన కూటమి రాజులు రైతాంగాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో క్రషింగ్‌కు ముందుగానే ఎటువంటి బకాయిలు లేకుండా కార్మి కులు కర్షకులకు బకాయి చెల్లింపులు కోసం రూ.89 కోట్ల 80 లక్షలు నిధులు తీసుకు వచ్చి ఫ్యాక్టరీను ఆదుకున్నారన్నారు. కూటమి నేతలు మాటలు తూటాలతో రైతాంగాన్ని, కార్మికులను నమ్మబలికే ఊకదంపుడు ప్రసంగాలే తప్ప, రైతాంగానికి భరోసా కల్పించే విషయాలు లేవన్నారు. గడిచిన మూడేళ్ళుగా చనిపోయిన సభ్య రైతులకు కనీసం నష్టపరిహారం చెల్లించకపోవడం, రైతుల దురదృష్టమా, యాజమాన్యం మొండి వైఖరియా అని ప్రశ్నించారు. కార్మికులు, కర్షకులకు చెల్లించవలసిన బకాయిలు రూ.15 కోట్లు తక్షణమే చెల్లించి క్రషింగ్ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరకు రైతులు అనుబంద రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముసురుతో ముద్ద అయిన మన్యం

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 24, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వీడని ముసురుతో మన్యం ముద్దయ్యింది. రెండు, రోజుల నుంచి వర్షంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతు న్నారు. రాగులు, వరి కుప్పల్లో టార్ పాలిన్స్ కప్పి భద్రపరిచిన తడిసి ముద్దవు తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి వర్షంతో ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. క్రిస్టమస్ పండుగ కారణంగా బయట మార్కెట్లో బట్టలు, తినుబండారాలు కొనుగోలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తారు.

## కాఫీ గింజలను దళారీలకు విక్రయించి అధిక ధరను రైతులు నష్టపోరాదు..

చింతపల్లి, డిసెంబరు 24, ప్రభాతవార్త



కాఫీ గింజలను దళారీలకు విక్రయించి అధిక ధరను రైతులు నష్టపోరాదని గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్ పి.దేవరాజు అన్నారు. మంగళవారం మండలంలోని జున్నుల గ్రామా న్ని సందర్శించిన డీ.ఎం. స్థానిక గిరిజన కాఫీ రైతులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఈఏడాది గిరిజన సహకార సంస్థ కాఫీకి మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తుందన్నారు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో 650టన్నుల కాఫీ గింజల కొనుగోలు లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా ఈఏడాది గరిష్ట ధరలు రైతులకు అందజేస్తున్నామన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా అపెక్స్ కమిటీ నిర్ణయించిన ధరలకు కాఫీ గింజలను కొనుగోలు చేస్తున్నామన్నారు. అరబిక కాఫీ పార్చిమెంట్ కిలో రూ.320 అరబిక చెర్రీ రూ.170, రొబస్టా చెర్రీ రూ.100 ధరలకు కొనుగోలు చేస్తున్నామన్నారు. జీసీసీ ఉద్యోగులు గిరిజన రైతుల వద్దకు వచ్చి కాఫీ గింజలను కొనుగోలు చేస్తార న్నారు. కచ్చితమైన ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలను వినియోగించడం జరుగుతుందన్నారు. రైతులు జీసీసీకి గింజలు అప్పగించిన మరుసటి రోజే రైతుల ఖాతాలోకి నగదు జమచేయం జరుగుతుందన్నారు. జీసీసీ సేవలను సద్వినియోగు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మన్యంలో ప్రతి ఒక్కరికి 4జి సేవలు అందివ్వడమే లక్ష్యం

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మన్య ప్రాంతంలో ప్రతి గిరిజనుడికి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు అందివ్వ డమే లక్ష్యంగా చర్యలు తీసు కుంటు న్నట్లు బిఎస్ఎన్ఎల్ ఫ్రాంచేజీ విభాగం ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పి.పాల్ విలియమ్స్ తెలిపారు. అరకులోయ బిఎస్ఎన్ఎల్ కార్యాల యంలో ఇటీవల డివిజనల్ స్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మన్యంలో ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందివ్వ డానికి వందల కోట్ల రూపాయలను సంస్థ వెచ్చిస్తున్నట్లు సమావేశంలో తెలిపారు. కాగా మన్యంలో ఇటీవల కాలంలో ఇతర నెట్వర్కల నుంచి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కు ఎక్కువగా మారుతున్నట్లు తెలుస్తోంది.

## గిరిజన కాఫీ రైతులకు గరిష్ఠ ధరలు..

చింతపల్లి, డిసెంబరు 24, ప్రభాతవార్త



గిరిజన కాఫీ రైతులకు ధింసా ఆర్గానిక్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా గరిష్ఠ ధరలు అందిస్తున్నట్టు సీఈవో వి.దేవీ ప్రవళిక తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేక రులతో మాట్లాడుతూ గిరిజన రైతులు పండిం చిన కాఫీ గింజలకు ధింసా ఆర్గనిక్ ఎఫ్పీవో మార్కెటింగ్ సదుపాయం కల్పి స్తుందన్నారు. ప్రధానంగా కాపీ పార్చిమెంట్ కిలో రూ.335, అరబిక చెర్రీ రూ.175, రొబస్టా రూ.103, కాఫీ పండ్లు కిలోల రూ.55 ధరలకు కొనుగోలు చేస్తున్నామన్నారు. గిరిజన రైతులు దళారీలను ఆశ్రయించి గరిష్ట ధరలను నష్టపోరాదన్నారు. కాఫీ గింజలను ధింసా ఆర్గానిక్ ఎఫ్పీవో ద్వారా మార్కెటింగ్ చేసుకోవడం వల్ల అధిక ధర పొందవచ్చు నన్నారు. కాపీతోపాటూ పచ్చి పసుపును కొనుగోలు చేస్తున్నామన్నారు. కిలో పచ్చి పసుపు రూ.20 ధరకు కొనుగోలు చేస్తున్నామన్నారు. రైతులు గింజలను విక్రయించిన వెంటనే నగదు చెల్లించడం జరుగుతుంద న్నారు. ధింసా ఆర్గానిక్ ఎల్పీవో ప్రతినిదులు రైతుల గృహాల వద్దకు వచ్చి పండను కొనుగోలు చేస్తున్నా రని, రైతులు ధింసా ఆర్గానిక్ ఎపీపీవో సేవలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. పూర్తి వివరాల కోసం 7081637171 నంబర్కి కాల్ చేయాలన్నారు.

## పెసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసుకుందాం..

పాడేరు, డిసెంబర్24, ప్రభాతవార్త



పెసా చట్టం (పంచాయతీ రాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణ చట్టం-1996)ను గుత్తులపుట్టు పంచాయతీ పరిధిలో పటిష్టంగా అమలు చేసుకుందామని తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి రెహమాన్ ఆధ్వర్యంలో పెసా చట్టం ఆమోద దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. గ్రామ సభలో సురేష్ కుమార్ మాట్లాడాతూ గిరిజన ప్రజల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, సంస్కృతి పరీ రక్షనకు, గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండటానికి ఈ చట్టం పనిచేస్తుందనీ అయన అన్నారు. త్వరలో జరిగే పీసా కమిటీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు పంచాయతి ప్రజలు సహకరిం చాలని ఆయన కోరారు. దిలీప్ సింగ్ బూరియా ఆధ్వర్యంలో పెసా చట్టాన్ని రూపొందించారని, 1996 డిసెంబర్ 24 నుంచి ఈ చట్టం అమలులోకి వచ్చిందనీ అన్నారు. ప్రభుత్వం నుంచి ప్రజలకు రావాల్సిన పథకాలు అందించేందుకు, అటవీ ఉత్పత్తుల క్రయ, విక్రయం, పంచాయతీ పరిధిలోనీ గనులకు అనుమ తులు మంజురు వంటివి చెయ్యటానికి పెసా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి, తీర్మానం అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన యువత పీసా చట్టంపై అవగాహనా పెంపొందించుకోవాలని అయన పిలుపు నిచ్చారు. గత వైస్సార్సీపీ ప్రభుత్వం పెసా కమిటీ లను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత ఎన్డిఏ ప్రభుత్వం రాకతో మరల ఊపిరి పోస్తుందన్నారు, జనవరి మూడు నుంచి జరిగే పెసా కమిటీలో గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహనా కలిగిన వ్యక్తులు పోటీలో నిల్చోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగిన బాబూరావు పడల్, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, ఎంపీటీసీ సన్యాసిరావు, విఆర్వో రమనతల్లి పంచాయతి సిబ్బంది, వార్డు సభ్యులు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు స్తంభించునున్న ఏపీజీవీబీ బ్యాంకు సేవలు..

పాడేరు,డిసెంబర్ 24,ప్రభాతవార్త



భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఆదేశాల మేరకు వరంగల్ ప్రధాన కార్యాలయం కేంద్రంగా ఏపీజీవీబీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల్లో తమ కార్యకలాపాలను విభజించడం జరుగుతుం దని బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎస్.సతీష్ చంద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకూ బ్యాంక్ సేవలు, ఏటీఎం కార్డులు, ఆన్లైన్ నగదు లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకు కార్య కలాపాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 1వ తేదీ నుంచి బ్యాంక్ సేవలు వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## మండలంలో చురుగ్గా పీసా గ్రామసభలు

కొయ్యూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



మంగళవారం మండలంలోని 33 పంచాయతీలలో ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ నేతృత్వంలో పీసా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగంలోని విభాగం 5లోని నిబంధనలను అనుసరించి భారత ప్రభుత్వం రూపొం దించిన షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీ విస్తరణ వీసా చట్టం 1996 డిసెంబర్ 24న అమలులోనికి వచ్చిన నేపథ్యంలో ఈ దినోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో ఎస్కేవి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా మండలంలోని 33 పంచాయతీలలో పీసా దినోత్సవాలు సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పంచాయతీలోని వివిధ సమస్యలతో పాటు, పీసా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని రాజేంద్రపాలెంలో సర్పంచ్ పీటా సింహాచలం అధ్యక్షతన జరిగిన ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి మౌనిక కమల, ఉప సర్పంచ్ అంబటి రాజా, అలాగే స్థానిక పెద్దలు కురుజు శ్రీను బాబు, కాకర స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుండి పెసా గ్రామసభల ఎన్నికలు

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని 14 పంచాయతీల పరిధిలో 56 పెసా గ్రామ సభలకు వచ్చేనెల 3 వ తేదీ నుండి రెండు రోజులపాటు ఎన్నికలు జరగనున్నట్లు స్థానిక ఎంపీడీవో కె.లోవరాజు తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పెసా గ్రామసభల ఎన్నికలకు సంబంధించి పంచాయితీ కార్యదర్శులతో ప్రత్యేక రివ్యూ సమావేశం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు అరకులోయ మండలంలో వచ్చేనెల 3, 4 తేదీల్లో 56 పీసా గ్రామసభలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఈ ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శులను ఎన్నుకుంటారని తెలిపారు. ఈ ఎన్నికలకు మండలంలోని గజిటెడ్ అధికారులను ఎలక్షన్ అధికారులుగా నియమించడం జరుగుతుందన్నారు.

## వలసగెడ్డలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం

గూడెంకొత్తవీధి, డిసెంబరు 24, ప్రభాతవార్త



సిమెంటు రోడ్ల నిర్మాణంతో గ్రామాలలో బురద నుండి ఉపశమనం లభిస్తుందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. మంగళవారం దుప్పులవాడ పంచాయితీ వలసగెడ్డ గ్రామంలో ఐదు లక్షల అంచనా వ్యాయంతో మంజూరైన 100 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సిమెంటు రహదారుల నిర్మాణంతో గ్రామాలలో బురద నుండి ప్రజలకు ఉపశమనం లభిస్తుందని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు, తాము పనిచేస్తున్నామని ఆమె అన్నారు. సాధ్యమైనంతవరకు అన్ని గ్రామాలకు సీసీ రోడ్డు నిర్మాణాలకు ప్రయత్నం చేస్తున్నామని సిసి రోడ్డు లేని గ్రామాలను గుర్తించి ప్రతిపాదనలు పంపామ న్నారు. దుప్పులవాడ సర్పంచ్ కుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆ విద్యార్థి మృతికి కారణాలేమిటో...?

### గురుకులాన్ని సందర్శించిన డి.ఎస్.పి- సంఘటన స్థలానికి క్లూస్ టీం

కొయ్యూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



కొయ్యూరు గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి వంతల మనోజ్ పన్నెండు రోజుల క్రితం అదృశ్యమై, ఎట్టకేలకు సోమవారం రాత్రి పాఠశాలకు దరిలోని ఓ నీటి కుంటలో అనుమానా స్పదంగా మృతి చెంది ఉండడం తెలిసిందే. దీనితో సోమవారం అర్ధరాత్రి కొయ్యూరు సీఐ వెంకటరమణ నేతృత్వంలో కొయ్యూరు, మంప ఎస్సైలు కిషోర్ వర్మ, శంకర్రావు తమ సిబ్బందితో కలిసి శ్రమించి మృతదేహాన్ని నర్సీపట్నం పోస్టుమార్టానికి తరలించారు. ఈ సమయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు తన వంతు సహకారాన్ని అందించారు. ఇదిలా ఉండగా అసలు విద్యార్థి ఎలా మృతి చెంది ఉంటాడు? అనే విషయమై నిగ్గు తేల్చేందుకు మంగళవారం గురుకుల పాఠశాలను చింతపల్లి డి.ఎస్.పి షేక్ సహబాజ్ అహ్మద్ సందర్శించి విద్యా ర్థులతోనూ, సిబ్బందితో మాట్లాడి పలువిషయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల్లో పూర్తి విషయాలను వెల్లడిస్తామని, అపోహలకు తావివ్వొద్దని, విద్యార్థి మరణానికి గల కారణాలను వెతుకుతున్నామని అన్నారు. ఇదిలా ఉండగా పాడేరు క్లూస్ టీం ఎస్ఐ రహీం ఆధ్వర్యంలోని సిబ్బంది సంఘటన జరిగిన నీటికుంట వద్దకు వచ్చి క్షుణ్ణంగా పరిశీలించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను తలపించిన పెసా చట్టం ఎన్నిక

వి.ఆర్.పురం, డిశంబర్ 24, ప్రభాతవార్త



మండల కేంద్రం రేఖపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం స్థానిక సర్పంచ్ పూనెం సరోజిని అధ్యక్షతన, ఎన్నికల అధికారి వివి.లక్ష్మీ నారాయణ (ఎంఇఒ) పర్యవేక్షణలో జరిగిన పెసా చట్టం ఎన్నిక స్థానిక సంస్థల ఎన్నికలను తలపించింది. ఇక్కడి పెసా ఎన్నికలను సిపిఎం,వైసిపి రెండు రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటి పడ్డాయి. స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని సిపిఎం కు చెందిన మహిళా నాయకురాలు కావటంతో, కీలకమైన పెసా గ్రామ కార్యదర్శి,ఉపాధ్యక్ష పదువులను సిపిఎం మద్దతు దారులకే గెలుచుకున్నారు. కార్యాదర్శిగా ఎన్నికైన వేటగాని.సూరిబాబు సిపిఎం రేఖపల్లి శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యాదర్శి శివప్రసాద్, సంభందిత శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. సూరిబాబు, పాండురాజు ఎన్నిక పట్ల సిపిఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పద్మాపురం గార్డెన్ అభివృద్ధి పనులను పరిశీలించిన పిఓ అభిషేక్

అరకులోయ, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అరకలోయ మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన పద్మా పురం గార్డెన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం పాడేరు ఐటిడిఏ పిఓ అభిషేక్ పరిశీలించారు. గార్డెన్లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికా రులకు ఈ సందర్భంగా పి.ఓ ఆదేశించారు. అలాగే అరకులోయ కంఠంబౌంసు గుడ గిరిజన సంక్షేమ పాఠశాలలను పీవో అభిషేక్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో కేరీర్ గైడెన్స్ గురించి కొద్దిసేపు మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే మంచి విద్యను అవగాహనతో అభ్యసించాలని, అప్పుడే విద్యార్థులు అనుకున్నది సాధించడానికి అవకాశం ఉంటుందని పీవో చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా సూచించారు. కాగా డుంబ్రిగూడ మండలం అరకు గ్రామంలో పిఓ గ్రామసభ నిర్వహించి, పెసా ఎన్నికల చరిత్ర, నియమ నిబంధనలు, ఎన్నికల షెడ్యూల్ వివరాలను తెలియజేశారు.

## ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న ఒడిశా మద్యం పట్టివేత..

ముంచంగిపుట్టు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఒడిశా నుండి ఆంధ్ర వైపు అక్రమంగా తరలిస్తున్న ఒడిశా మద్యాన్ని ముంచంగి పుట్టు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జె.రామకృష్ణ, స్టేషన్ సిబ్బంది మంగళ వారం లబ్బూరు జంక్షన్ వద్ద పట్టుకు న్నారు. అందుకు సంబంధించి స్థానిక ఎస్సై జె.రామకృష్ణ అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రం మాచ్ ఖండ్కు చెందిన దొంబ్రు ధర్ హంతాల్ అనే వ్యక్తి మారుతి ఆల్టో 800 అనే కారులో అక్రమంగా ఒడిస్సా మద్యాన్ని తరలిస్తుండగా అదే సమయంలో లబ్బూరు జంక్షన్ వద్ద వాహన తనిఖీ చేస్తున్న స్థానిక ఎస్సై జె.రామకృష్ణ పోలీస్ సిబ్బంది కారును ఆపి తనిఖీ చేయగా అందులో అక్రమమద్యాన్ని గుర్తించారు. ఒడిశా మద్యం మ్యాన్సన్ హౌస్-24 బాటిల్లు (180 ఎంఎల్), మెక్ డాల్-24 బాటిల్స్ (189 ఎంఎల్), కింగ్ ఫిషర్ 48 టీన్స్ (500 ఎంఎల్), ఈ ఒడిస్సా మద్యాన్ని పట్టుకోవడం జరిగిందని వీటి విలువ రూ.14000 వేల ఉంటుందని ఈ మద్య సీజ్ చేసి, మద్యాన్ని తరలిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని స్థానిక ఎస్సై జె.రామకృష్ణ తెలిపారు. ఎవరైనా ఒడిస్సా మద్యం తరలించిన అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపిన, బెల్ట్ షాపులు నిర్వహించిన అటువంటి వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## డీఎడ్ కళాశాలలో విద్యార్థులు సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త



గిరిజన విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవ ర్తించిన డీఎడ్ కళాశాల పిడీపై చట్టపరంగా శిక్ష పడాల్సిందే అని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం ప్రభుత్వ ఉపా ధ్యాయ శిక్షణ కళాశాల (డీఎడ్ కళాశాల)లో పనిచేస్తున్న కె పోతు రాజు (పి.డి) కళాశాల విద్యార్థుల పట్ల అసభ్య కరంగా ప్రవర్తించిన తీరును విద్యా ర్థులు మీడియాకు తెలియపరచడంతో విషయం తెలుసుకున్న రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి కళాశాల వద్దకు వెళ్లి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరి గింది. విద్యార్థులందరూ కళాశాల పీ.డి పోతురాజు విద్యార్థిలను ఇబ్బంది పెట్టిన తీరును, ఎక్కడబడితే అక్కడ ముట్టుకోవడం, అసభ్యకరంగా ప్రవర్తించిన తీరును, విద్యార్థి నులతో కులాలను, మతాల అంశాలను మాట్లాడుతూ ఉండేవాడని ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శిరీషదేవి విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల పట్ల సభ్యకరంగా ప్రవర్తించటం హేయమైన చర్య అని, ఆ రకంగా ప్రవర్తించిన వారిపై చట్ట పరంగా శిక్ష పడాల్సిందేనని మీడియా ముఖంగా మాట్లాడడం జరిగింది. మరీ ముఖ్యంగా ఆ వ్యక్తి తను చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి గిరిజన సంఘం నాయకుల మద్దతు కోరడం తప్పు అని, గిరిజన సంఘం పెద్దలందరూ కూడా వాస్తవాలు తెలుసుకొని ఇటువంటి ఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ తెలు గుయువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కుర్లా రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## 73వ రాజ్యంగ సవరణ బుర్య కమిటీ నివేదిక వల్ల ఆదివాసులకు అనేక హక్కులు..

ముంచంగిపుట్టు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అల్లూరి సీతరామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయితీలో మంగళ వారం సర్పంచ్ ఆధ్వర్యంలో పిసా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భం గా సర్పంచ్ పాండు రంగస్వామి మాట్లాడుతూ దేశానికీ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యంగం తదుపరి దేశం లో పరిపాలన వ్యవస్థ ఒక పద్దతి ప్రకారం ఉండాలని 1992 73వ భారత రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగం లో ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం మూఢంచేలా వ్యవస్థ గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ అలాగే 72వ రాజ్యంగా సవరణ ద్వారా మున్సిపల్ పరి పాలన వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అలాగే 73వ రాజ్యాంగం సవరణ ద్వారా మహిళలకు రిజర్వేషన్స్ వెనక బడిన ఎస్సి ఎస్టీ బీసీ రిజర్వేషన్స్ అలాగే పంచాయితీలో వార్డ్ మెంబెర్స్ మొదలు కొని పదవి కాలం ఐదు సంవత్సరాలు ఉండే విధంగా నిర్ణయాలు అలాగే నిధులు కేటాయింపు పైనాన్స్ కమి షన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని 1992 రాజ్యంగా సవరణ ద్వారా రాష్ట్రాలకు చట్టం చేసే అవకా శం వచ్చిందని 1994లో ఏపీ పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడిందని ఆర్టికల్ 243 ప్రకారం ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు జీవన విధానం జీవన సైలిపై అధ్యయన కమిటీ 1993లో మధ్య ప్రదేశ్ ఎంపీ, బుర్య కమిటీ నివేదిక కేంద్రం కొరిందని 1995లో బుర్య కమిటి నివేదికలో ఆదివాసీ కొండల్లో నివసించె ఒక్క ఇల్లు ఉన్న ఒక గ్రామంగా గుర్తించాలని ఆదివాసీ ప్రాంతంలో అధ్యక్ష గ్రామ మండల అధ్యక్షా స్థానా ల్లో గిరిజనులకే కేటాయించలని జనాభా ప్రత్తిపాధికానా నిధులు కేటీయించాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో సగం కంటే ఎక్కు స్థానాలు గిరిజనేతరులకు కేటాయించకూడదని బురియా కమిటీ నివేదిక ఇచ్చిందని 1996లో పిసా పంచాయితీ రాజ్ షెడ్యూల్ ప్రాంత విస్తరణ చట్టం వచ్చిందని గ్రామ సభ అనుమతి లేకుండా ఏ పని చెయ్యకూడదని ల్యాండ్ ఎక్విజిషన్ గ్రామ సభ అనుమతితోనే జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1998లో ఏపీ పిసా చట్టం ఏర్పాటు చేసిందని అయితే 1996 యాక్ట్ ప్రకారం గ్రామ పంచా యతీకీ పూర్తి అధికారం ఉందని మళ్ళీ 1998 యాక్ట్ ప్రకారం ల్యాండ్ ఎక్విజిషన్ మండల పరిషత్కీ ఇచ్చారని 1998 నుండి 2011 వరకు అంటే 13 సంవత్సరాలు పట్టిందని పిసా గ్రామాల ప్రకటన రెండు సంవత్సరాలు పట్టిందని 2014లో పిసా ఎన్నికలు జరిగాయాని మళ్ళీ 10 సంవత్సరాల తరవాత కూటమి ప్రభుత్వంలో ఎన్నికలలు వచ్చే నెల జరుగుతయాని ఎన్నికల ద్వారా గిరిజన హక్కులు చట్టాలు కాపాడుకొనే అవకాశం పిసా కమిటీకి ఉందని సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి అన్నారు. పంచాయితీ కార్యదర్శి భాస్కర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, వీఆర్వో శ్రీనివాస్, వెల్ఫేర్ అసిస్టెంట్ గణపతి, వార్డు మెంబెర్స్, సచివాలయ సిబ్బంది,గ్రామ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

పాడేరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



ఈ నెల 25వ తేదీ క్రిస్మస్ పండుగ వేడుకలు జరుపుకోవడానికి క్రిస్టియన్ సోదరులు, సోదరీమణులు సిద్ధం అవుతున్నారు. క్రిస్మస్ సందర్భంగా మన్యంలో ఉన్న చర్చీలన్నింటికీ ఆకర్షణీయంగా ఉండేలా ఆయా చర్చి నిర్వాహకులు రంగులు వేసి విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. బ్రిటీష్ వారు సుంకంమెట్ట వద్ద నిర్మించిన చర్చికు ఎంతో ఖ్యాతి నెలకొని ఉంది. ఈ చర్చి నిర్మించి 90 ఏళ్లు పైనే కావడంతో క్రిస్మస్ రోజు క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ క్రిస్మస్ పండుగ వేడుకలను జరుపుకుంటారు.అలాగే అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణం సిబిఎం చర్చికు ఉంది. ఈ చర్చి పాడేరు పట్టణంలో పూర్వం నిర్మించబడి ఉంది.పాడేరులో మొట్టమొదటి చర్చిగా గుర్తింపు పొంది ఉంది. క్రిస్మస్ పండుగ వేడుకలు నిర్వహించి కోవడానికి ఏజెన్సీ నలుమూలల నుంచి క్రైస్తవులు ఈ చర్చికి వచ్చి ప్రత్యేక పార్దనలు నిర్వహిస్తూ ఉండేవారు. అయితే ఏజెన్సీ లో ప్రస్తుతం గ్రామ గ్రామాల్లో పాడేరులో పలు చోట్ల చర్చిలు నిర్మించడంతో ఈ చర్చికి ఆదరణ నిర్వాహకులు ఈ ప్రాంతంలో లేకపోవడంతో ఆదరణ తగ్గింది. అయినా క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ చర్చికి నిర్వాహ కులు రంగులు వేయించి క్రిస్మస్ రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ పండుగను క్రైస్తవ సోదరీసోదరీ మను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. పాడేరు పట్టణంలో క్రిస్మస్ సందర్భంగా చర్చీలన్నీ విద్యుత్ దీపాలు అలంకరణతో ఆకర్షణీయంగా రూపుదిద్దుకున్నాయి. అయితే తుపాన్ ప్రభావం కారణంగా క్రిస్మస్ వేడుకలపై ప్రభావం చూపుతుందని ఆందోళనలో క్రైస్తవులు నిరాశతో ఉన్నారు. బుధవారం తుఫాన్ ప్రభావం లేకుండా ఎండకాస్తే పండుగను సరదాగా జరుపుకోవచ్చని క్రైస్తవులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.వర్షం ప్రభావం ఉంటే చర్చిలకే పరిమితంగా ఉంటుందని అంటున్నారు.

## సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో ఏనుగురాయి పంచాయతీలో పెస దినోత్సవ వేడుకలు..

ముంచంగిపుట్టు, డిసెంబర్ 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామపంచాయతీలో పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పెస డే దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన చట్టాలు, హక్కులు చట్టాలు ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై ప్రత్యేక సమావేశంలో గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, సచివాలయం సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, ఎంజీ ఎనర్జీ సిబ్బంది, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ ప్రజలు, పాల్గొన్నారు.

## జడ్డంగి పీసా గ్రామసభ

రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త



మంగళవారం జడ్డంగి సచివాలయం వద్ద పీసా కమిటీ ఎన్నికల గ్రామసభ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన ఎం.ఇ.ఓ.టి సూరయ్య రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. పీసా కమిటీ ఉపాధ్యక్షులు గా దబ్బా దివాకర్, కార్యదర్శిగా తెడ్ల రాంబాబుల ను ఎన్నుకోవడం జరిగింది. ముందుగా పీసా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డా.బి.ఆర్. అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, కోమరంభీం చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పూలమాలలను వేసారు. సర్పంచ్ కె.మురళీ కృష్ణ, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, ఉపసర్పంచ్ లోతా దుర్గ, ఎన్నికల అధికారి టి.సూరయ్యరెడ్డి, సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, విఆర్వో సీతారపు నానాజీ, ఇన్ చార్జ్ కార్యదర్శి రొంగల కిషోర్, వాసం శెట్టి గంగాధర్, మఠం సత్తిబాబు, బారంగి అనుదీప్, పొడుగు లక్ష్మి, తెడ్ల అబ్బాయి, దబ్బకోట కాసుల మ్మ, తాటికొండ సత్తిబాబు, పులిమెట్ల వెంకటరమణ, గుండెబిల్లి చంద్రకుమార్, మం గారి అమ్మన్న, గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి పీసాకమిటీ ఎన్నికల గ్రామసభ కోరం లేక వాయిదా వేయడం జరిగిందని ఎన్నికల అధికారి చక్రధర్ తెలిపారు.

## జిల్లాలో ఘనంగా జాతీయ పీసా దినోత్సవ వేడుకలు

పాడేరు, డిశంబరు 24, ప్రభాతవార్త



జాతీయ పీసా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పీసా వర్తించే గ్రామా పంచాయ తీలలో పీసా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా పాడేరు గ్రామా పంచా యతీలో శ్రీ మోద కొండమ్మ ఆలయం ఆడి టోరియంలో సర్పంచ్ కె.ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమ మునకు ముఖ్య అతిదిగా జిల్లా కలక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం పీసా వర్తించే గ్రామాలకు కమిటీలను తయారుచేసి వచ్చే నెల జనవరి 3 నుండి 7వరకు గ్రామసభలు ద్వారా పీసా ఎన్నికలు జరిపి వైస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ ఎన్నుకోబడునని తెలిపారు. పీసా యాక్ట్ ద్వారా ప్రత్యేకంగా ఆదివాసి గ్రామాలకు గ్రామ సభలకు ప్రత్యేక అధికారాలు సంక్రమిస్తాయని, ఈ అధికారాలను స్థానిక గిరిజనులు వారి గ్రామాభివృద్ధికి సవ్యంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి గ్రామస్తులుచేత మత్తుపదార్ధరహిత గ్రామంగా పాడేరును తీర్చిదిద్దాలని అందరిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి బి.లోవరాజు, మండల అభివృద్ధి అధికారి ఎస్.డేవిడ్ రాజు, ఇఒఆర్ డిఆర్.వి.ఎస్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుందరకోట రోడ్డు పనులను ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, డిసెంబర్ 24,ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సరుగుడు సుందరకోట పంచాయతీలో రోడ్డు నిర్మాణానికి శం కుస్థాపన కార్యక్రమం జరిగింది. స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు గ్రామంలో తొలిసారిగా ప్రవేశించడంతో గిరిజన మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్క రించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ఎన్నికల హామీ మేరకు రూ.2.05 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటం ద్వారా మరింత అభివృద్ధి సాధించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో సౌరశక్తి ఆధారంగా తాగు నీరు. అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. నాతవరం మండలంలో గత ఆరు నెలల్లో రూ.26.80 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేసినట్లు వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో తాండవ రిజర్వా యర్ గేట్లు, కాలువల మరమ్మత్తుల కోసం రూ.1.80 కోట్ల నిధులు కేటాయించామన్నారు. 53 వేల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యమని తెలిపారు. పోలవరం నీటిని తాండవకు తరలించేందుకు ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వివరించారు.మండలంలోని మూడు హాస్టళ్లకు రూ.38 లక్షల వ్యయం తో మరమ్మత్తులు చేస్తుండటంతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారానికి అదనపు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని స్పీకర్ తెలిపారు. సరుగుడు జలపాతాన్ని పర్యాటక ఆకర్షణగా అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు వివరించారు.అర్హులైన గిరి జనులకు భూ పట్టాలను నెలరోజుల్లో పంపిణీ చేస్తామని స్పీకర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, నాతవరం ఎమ్మార్వో వేణుగోపాల్, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి రమ, నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, బిజెపి నాయకులుతో పాటు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## వారం రోజులుగా అదృశ్యమైన విద్యార్థి మృతదేహం లభ్యం



నర్సీపట్నం, (కొయ్యూరు), డిసెంబర్ 24, ప్రభాతవార్త

మృతి చెందిన విద్యార్థి తమ కుమారుడు కాదంటున్న తల్లిదండ్రులు. మృతదేహం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలింపు. ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు, బంధువులు. హాస్టల్ వార్డెన్ ఆసుపత్రి వద్దకు రాకపోవడం తో పలు అనుమానాలు వ్యక్తం. అల్లూరి జిల్లా కొయ్యూరు ఏపీఆర్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి వంతాల మనోజ్ రెండు వారాలుగా అదృశ్యం.మంప సమీపంలో విద్యార్థి మృతదేహం లభ్యం అయినట్టు సమాచారం. విద్యార్థిది పాడేరులో పాతపాడేరు.

## దూసరపాములో రెవెన్యూ గ్రామసభ

రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త



మంగళవారం దూసరపాము గ్రామంలో రెవిన్యూ గ్రామసభ సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన జరిగింది. ఇ. పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లు, ఎఫ్ లైన్ సమ స్యలపై 14 అర్జీలు వచ్చాయని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చెల్లయ్యమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఎంపీటీసీ సత్యనారాయణ, పిసా ఉపా ధ్యక్షులు పరంజ్యోతిరాజు, మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ఎన్. చెల్లయ్యమ్మ, గ్రామ రెవెన్యూ అధికారి అన్నిక శ్రీనివాస్, సర్వేయర్లు రాంబాబు, అప్పన్నరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. శరభవరం రామాలయం వద్ద సర్పంచ్ లోతా రాజ్యలక్ష్మి అధ్యక్షతన రెవిన్యూ గ్రామసభ జరిగింది. అర్జీలను డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణరావు, విఆర్వో నాగేశ్వరరావు, ప్రజలు పాల్గొన్నారు.

## పీసా చట్టాలతో గిరిజనులకు మేలు : సర్పంచ్ రామకృష్ణ



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 24, ప్రభాతవార్త

పీసా చట్టాలతో గిరిజనులకు మేలు జరుగుతుందని పీసా చట్టంపై గిరిజనులందరూ అవగాహన కలిగి ఉం డాలని సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. మంగళ వారం దామనాపల్లిలో పీసా గ్రామసభను ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాం తాలలో గిరిజనులకు పీసా చట్టం శ్రీరామరక్ష లాంటిదని పీసా చట్టం ద్వారా గిరిజనులకు ప్రత్యేక హక్కులు ఉంటాయ న్నారు. గిరిజనులు కొండ కోనలలో జీవనం సాగిస్తున్నారంటే పీసా చట్టమే కారణమన్నారు. 1/70 వంటి చట్టాలపై హక్కులు పొందేందుకు పీసా చట్టం ఎంతగానో దోహదపడుతుందని గిరిజన ప్రాంతాలలో బాక్సైట్, లెటరైట్ మొదలగు ఖనిజ సంపద అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడానికి పీసా చట్టం కీలకమన్నారు. గిరిజన హక్కులను సాధించేందుకు పీసా చట్టంపై అవగాహన ఎంతో అవసరమన్నారు. గిరిజనులుగా మనకు రక్షణ కవచాలుగా నిలుస్తున్న చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట శివలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ శేఖర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పాత్రుడు, సచివాలయ సిబ్బంది వీఆర్వో ప్రజలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..

చింతూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త



బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పిలుపునిచ్చారు. మంగళవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన బాల వికాస కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో జరిగే అనర్థాల గురించి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్ని శాఖలు సమన్వయం చేసుకొని బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కిశోరి వికాసం కార్యక్రమం 11 నుండి18 సంవత్సరాల కిశోరి బాల బాలికల హక్కులు, ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ఇది మంచి కార్యక్రమం అని ఆయన అన్నారు.కిశోరి బాలికలు అందరూ చక్కగా చదువుకొని అన్ని రంగాల్లో పైకి ఎదిగి అభివృద్ధి చెందేవిధంగా అన్ని శాఖలు కృషి చేయాలని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత అన్ని శాఖ అధికారుల పై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు అధికారులు మాట్లాడుతూ యుక్త వయసు బాలికల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, పౌష్టికాహారం, స్వేచ్ఛ గురించి తల్లిదండ్రులకు బోధించాలన్నారు. యుక్త వయసు బాలికల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమం లేకపోవడం వలనే ఎంతోమంది యువతి యువకులు బాల్యవివాహాలు చేసుకుంటున్నారని, 12-18 వయసుగల కిశోరి బాలికలు పెళ్లి చేసుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అని వారు గుర్తు చేశారు. బాల బాలికల హక్కులు చట్టాలు, ఆరోగ్యం, వారి హక్కులపై సిడిపిఓ విజయ గౌరీ,చింతూరు సిఐ దుర్గాప్రసాద్,ఎస్సై రమేష్, విద్యాధికారి వెంకటేశ్వరరావు, వైద్యాధికారి ఉదయ్ వివిధ హక్కుల గురించి వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సిబ్బంది, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్ సంరక్షకురాళ్లతో సమన్వయం చేసుకొని గ్రామాలలో బాల్యవివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మోటివేషన్ అండ్ సైబర్ క్రైమ్, బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006, న్యూట్రిషన్, ఓవరాల్ హెల్త్ మెనుస్ట్రువల్ హైజిన్, డిహెచ్ఎస్, యోగ, హ్యూమన్ ట్రాఫికింగ్, విద్య, ప్రాముఖ్యత, పోక్సో చట్టం మొదలగు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు., వివిధ శాఖల నుండి విచ్చేసిన సచివాలయ జీఎంస్, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఏఎన్ఎం, హైస్కూల్ ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వ్యాధులు సర్వే వేగంగా పూర్తి చేయాలి : డా.యామిని ప్రియ

రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త



గ్రామాల్లో అంటు వ్యాధులు కాకుండా ఇతర వ్యాధులు గుర్తించడానికి చేస్తున్న సర్వే వేగంగా పూర్తి చేయాలని జడ్డంగి పి.హెచ్.సి డా.యామినిప్రియ వైద్య సిబ్బందికి సూచించారు. జడ్డంగి పి.హెచ్.సి లో సెక్టార్ సమావేశం మంగళ వారం జరిగింది. ఈసందర్భంగా డా. యామిని ప్రియ మాట్లాడుతూ గ్రామాల్లో అనుమానిత టి.బి కేసులను పి.హెచ్. సికి పంపించాలని అన్నారు. రక్తపోటు, మధుమేహం, నోటి కాన్సర్, రొమ్ము కాన్సర్, గర్భాశయ కాన్సర్ వంటి వ్యాధుల సర్వే వివరాలను ఎప్పటికప్పుడు అందించా లన్నారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు తగు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్య క్రమంలో డా.యామినిప్రియ, ఎంపిహెచ్.ఇ.ఓ లక్ష్మనరావు, ఎం.టి.ఎస్ పల్లాల సోమరాజురెడ్డి, హెచ్.వి.లు రమణ, చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, సింగిరెడ్డి పద్దరాజు, పి.ఎస్.ఎంలు పాల్గొన్నారు.

## ఓఎస్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



ఆనందపురం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

ఓ ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగివలస ఎన్ఆర్ఐ ఆస్పత్రి యాజమాన్యం సౌజన్యంతో మండలంలోని పెద్దిపాలెంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 20 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఓ ఎస్ జి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దళాయి శివ మాట్లాడుతూ తలసేమియా చిన్నారులను ఆదుకోవడానికి రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా పిల్లలతో పాటు, గర్భిణిలు, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి, కిడ్నీ రోగులకు అందిస్తామని తెలిపారు. రక్త దానం చేయడం వలన ఇతరుల ప్రాణాలను కాపాడడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఎన్ఆర్ఐ బ్లడ్ బ్యాంక్ సభ్యులు పాల్గొన్నారు.

## విజయసాయి రెడ్డిని కలిసిన వాసుపల్లి

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ ఇన్చార్జ్, రాజ్యసభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డితో వాసుపల్లి గణేష్ కుమార్ బేటి అయ్యారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ సాయి రెడ్డి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రలో మళ్లీ వైసిపి పార్టీ కి పూర్వ వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రవీంద్ర భారతి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



ఆనందపురం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకిలో ఉన్న రవీంద్ర భారతి పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి మాట్లాడుతూ యేసు క్రీస్తు అందరివాడని ఆయన బోధనలు అనుచరణీయమని చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారులు శాంతా క్లాజ్, మేరీ, జోసఫ్ వేష దారణలతో ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్ చార్జి ఎన్. వెంకటేష్, సిజిఎం జిఆర్ వసంత, ప్రిన్సిపాల్ మహాలక్ష్మి, డీన్ ఉమా మహేష్ పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కరుణా కటాక్షం నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె విశాఖపట్నం బురుజుపేట పరిధిలో ఉన్న శ్రీ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మార్గశిర మాసంలో దర్శిస్తే సిరిసంపదలతో పాటు సకల పాపాలు నశించడమే కాకుండా మానసిక ప్రశాంతత ఆరోగ్యం సమకూరుతాయని తెలిపారు.

## వైసిపి ఎస్సీ సెల్ నాయకుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు బోని శివరామకృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో జరిగియి . ఉత్తరాంధ్ర పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో విశాఖజిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ , పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన విఎంఆర్‌డిఏ చైర్మన్

విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో కాపు ప్రీమియం లీగ్ సీజన్-2 పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ను వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అబినందనలు తెలిపారు. టోర్నమెంట్ లో కాపు సామాజిక వర్గానికి సంబంధించిన క్రీడాకారులు మాత్రమే పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో 12 ఫ్రాంచైజ్ జట్ల తరుపున 180 మంది తో ఈ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. పూర్వ రంజీ ఆటగాడు గంధం ప్రసాద్ పాల్గొన్నారు. మంగళవారం నుండి ఐదు రోజులు పాటు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## వెలగలపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం



రాజవొమ్మంగి, డిసెంబరు 24, ప్రభాతవార్త

మంగళవారం రెండు వెలగలపాలెం గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమాలను నిర్వహించారు. 45 మంది రోగుల కు ఎం.ఎల్.హెచ్.పి.రమ్య వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎం.ఎల్. హెచ్.పి.రమ్య, హెచ్.వి.చిన్నయ్యమ్మ, 104 డి.ఇ.ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.5వేలు జెకె సిటీ వితరణ

చింతూరు, డిసెంబర్ 24, ప్రభాతవార్త




మండలంలోని సరివెల గ్రామంలో గత కొన్ని రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మొర్రం రాజయ్య (55) బాధిత కుటుంబానికి చిం తూరు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఐదువేల రూపాయలను బాధిత కుటుం బానికి మంగళవారం అందజేశారు. కుటుంబ పెద్ద మృతి చెందడం పట్ల ఆ కుటుంబం ఎన్నో ఇబ్బందులకు గురవుతుందని అటువంటి కుటుంబానికి ఆసరాగా తోచినదిగా సహాయం చేసి ఆదు కోవాలని ఉద్దేశంతోటే జైకెసిటి ట్రస్ట్ ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తెలి పారు. ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్, గ్రామ పెద్దలు ముత్యాల శ్రీరామ్, పొదిలి రామారావు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు పోస్టర్ ఆవిష్కరణ



కూనవరం, డిసెంబర్ 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కూనవరం మండల విద్యా వనరులు కేంద్రంలో 17వ విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన పోస్టర్ను యుటిఎఫ్ కూనవరం మండలం కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరిం చడం జరిగింది. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 1974 ఆగస్టు 10న ఒక చారి త్రక అవసరంగా ఆవిర్భవించింద న్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయ సాధనే లక్ష్యంగా ఏర్పడిన యుటిఎఫ్ విద్యా రంగం వికాసం, ఉపాధ్యాయ సంక్షేమం తద్వారా సమాజాభివృద్ధికి కృషి చేస్తుంద న్నారు. ప్రాంతీయ, మేనేజ్మెంట్ క్యాడర్ వంటి పరిమిత సంకుచిత అడ్డుగోడలను బద్దలు కొట్టి రాష్ట్రంలోని ఉపాధ్యాయులం దరికీ ఒకే సంఘం ఉండాలనే ధ్యేయంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరిం చిన మొదటి సంఘం యుటిఎఫ్ అని కొనియాడారు. 7వేల మందితో ప్రారంభమైన యుటిఎఫ్ రాష్ట్ర విభజన నాటికి ఉమ్మడి రాష్ట్రంలో లక్షా పదివేల మంది సభ్యత్వం కలిగి అతిపెద్ద సంఘంగా గుర్తింపు పొందిందన్నారు. యుటిఎఫ్ ఆర్థిక క్రమశిక్షణ కలిగి రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు చేస్తుందని అన్నారు.

## కోడి కూసింది....పైసా పట్టింది..

ఎటపాక, డిసెంబర్ 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని కృష్టరం,చలం పాలెం,పట్టు చీర, విస్సా పురం మాధవరావు పేట తోట పల్లి తదితర గ్రామాలలో కోడి పందాలు జోరుగా సాగుతున్నాయి. ఆటగాళ్ళు జుదలతో అప్పుల ఊబిలోకి పడి ఆర్థికంగా కుటుంబాలు చిదిగిపోయి రోడ్డున పడుతున్నారు. అధికారుల అండదండలతో జూదం నిర్వా హకులు యదేచ్చగా జూదాలు నిర్వహిస్తున్నారు. అన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి. వారికి ముడుపులు కూడా అందిస్తున్నారు అన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జుదలను కట్టడి చేయాలని మండల వాసులు కోరుతున్నారు.

## వర్ష బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

పద్మనాభం, డిసెంబర్, 24, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో పాండ్రంగి గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లల లబ్దిదారులకు మంగళవారం దాతల సహాయంతో టీడీపీ నాయకుడు మహంతి అప్పలరమణ నిత్యావసర సరుకులు అందజేశారు. పాండ్రంకి అప్పారావు, ఇంటి లక్ష్మి, బండారు సత్యవతిలకు సుమారు ఐదు వేల రూపాయల విలువ గల బియ్యం, నూనె, కందిపప్పు,ఉల్లిపాయలు,కూరగాయలు ఆయన అందజేశారు.

## కూచిపూడి కళాకారిణి అపర్ణను అభినందించిన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు




మాధవదార, డిసెంబర్, 24, ప్రభాతవార్త

సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్ అవార్డు గ్రహీత కూచిపూడి కళాకారిణి అపర్ణను కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అభినందించారు..మంగళవారం విశాఖ ఎయిర్పోర్ట్ లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ను కూచిపూడి కళాకారుని అపర్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు..ఈ నెల 22 న బెంగుళూరులో తనకు మరకతమని సౌత్ ఇండియా ఉమెన్ అచివర్ అవార్డు 2024ను ప్రదానం చేసినట్టు మంత్రికి తెలియజేసింది.. భవిష్యత్తులో మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని ఈ సందర్భంగా కూచిపూడి కళాకారుని అపర్ణను అభినందించారు..ఇప్పటికే జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పలు బహుమతులు అందుకున్న అపర్ణ సుమారు 500 ప్రతిష్టాత్మక వేదికలలో ప్రదర్శన ఇచ్చి సన్మానాలు సత్కారాలు అవార్డులు అందుకుంది..

## విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్యే పల్లాకు వినతి

గాజువాక, డిసెంబర్, 24, ప్రభాతవార్త



ఎస్పీడీసీఎల్, సిపిడిసిఎల్, ఈపీడీసీఎల్ విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ మీటర్ రీడర్లగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు వినతి పత్రాన్ని అందజేశారు. అధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యాచరణ కమిటీ ప్రతినిధులు మంగళవారం గాజువాక లోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్స్ వలన గత 20 సం లుగా విద్యుత్ మీటర్ రీడర్స్ గా విధులు నిర్వహిస్తున్న తమకు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కంప్యూటర్ ఆపరేటర్లుగా, వాచ్మెన్లు గా, అటెండర్లుగా, డ్రైవర్లగా నియమించాలని, కొత్త సబ్ స్టేషన్లలో ఖాళీగా ఉన్న సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమించాలని, అలాగే విద్యుత్ శాఖలో కొత్తగా ఏర్పడుతున్న సర్కిల్ ఆఫీసులో ఔట్సోర్సింగ్ సిబ్బంది కింద మీటర్ రీడర్లను నియమించాలి. మీటర్ రీడర్లకు నెలవారి వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఎస్క్రో అకౌంట్ ద్వారా జీతాలు చెలించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ స్పందించారని మీటర్ రీడర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కార్యాచరణ కమిటీ ప్రతినిధులు శివారెడ్డి, ఎల్ రామకృష్ణ, క్రాంతికుమార్, పి శ్రీనివాస్, గుప్తా తదితరులు ఉన్నారు.

## ఎన్.హెచ్.జి. మేళాను విజయవంతం చేయండి

**నగర ప్రజలు తప్పకుండా సందర్శించాల్సిన మేళ - జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**



జీవిఎంసి, విశాఖపట్నం, డిసెంబర్, 24, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో 'న్యూ మిషనర్ ఫర్ అర్బన్ ప్రాపర్టీ అలివియేషన్' పేరట సంజ: ఉత్సవ్ అప్నోకా ఉత్సవ్ ఎస్.హెచ్.జి. మేళాను 2024 ఉత్సవాలను విశాఖపట్నం ఎం.వి.పి. కాలనీలోని ఏ.ఎస్. రాజా కాలేజీ గ్రౌండ్లో జీవీఎంసీ మరియు మెప్మా ఆధ్వర్యంలో డిసెంబర్ 25 సాయంత్రం గంటలు 4:30 ప్రారంబించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా ఈ ఉత్సవ్ ఎస్.హెచ్.జి. మేళా స్వయం సహాయక సంఘాలతో తెలియపరిచేందుకు పలు స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మేళా ప్రజలకు ఇప్పటికే ఆటోలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ మేళ డిసెంబర్ 25 నుండి 29 వరకు (5 రోజులు) నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ ఎస్.హెచ్.జి. మేళాను తప్పకుండా సందర్శించి ఆనందించాలని, స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమీషనర్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్లు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారని కమిషనర్ తెలిపారు

## ఫార్మా కంపెనీలో మృతి చెందిన వారి కుటుంబాలకు చెక్కుల పంపిణీ

పెందుర్తి, డిసెంబర్, 24, ప్రభాతవార్త



పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో గతంలో ప్రమాదం జరిగిన ఠాగూర్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీ లో విషవాయువు పీల్చి ప్రాణాల కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులకు పరవాడ మండలం రెవెన్యూ ఆఫీసులో చెక్కులు పంపిణీ చేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, వీరితోపాటు మండల రెవెన్యూ ఆఫీసర్ అంబేద్కర్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు, వియ్యపు చిన్న , విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బిగిడి రామ గోవిందరావు , పరవాడ గ్రామ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు, తానా గ్రామ సర్పంచ్ రమణ, ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, పరవాడ మండలం మాజీ ఎంపీపీ సభ్యులు మాసరపు అప్పల నాయుడు,ఫార్మా కంపెనీ యాజమాన్యం మరియు పరవాడ మండలం ఉమ్మడి ఎన్ డి ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

### ప్రభుత్వ ప్రోత్సాహకాలను

## పాడి రైతులు వినియోగించుకోవాలి

ఆనందపురం, డిసెంబర్, 24, ప్రభాతవార్త





పాడు రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డి.రామకృష్ణ చెప్పారు. మండలంలోని తర్లవాడలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ నిధులతో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగదూడల ప్రదర్శనను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేసిన పశు వీర్యాన్ని 60 శాతం రాయితీతో అందిస్తున్నామని చెప్పారు. బహువార్షిక పశుగ్రాసం పెంచుకోవడానికి 100 శాతం రాయితీ ఉందని అందుకు ఉపాధి హామీ నిధులు అందిస్తామని చెప్పారు. నేటి లేగ దూడలే రేపటి పాడిపశు వులని, వాటికి సకాలంలో నట్టల నివారణ మందులు వేసి , దూడలను శాస్త్రీయ యజమాన్యం ద్వారా పెంచడం వలన రైతుకు ఎంతో ఆర్థిక లాభం చేకూరుతుందని వివరించారు. లేగ దూడల ప్రదర్శనలో రైతులు 42 దూడ పెయ్యిలను ఉంచారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో పాల్గొన్న రైతులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక, సర్పంచ్ బిఆర్ బి నాయుడు, నాయకులు తాత్రాజు అప్పారావు, మజ్జి వెంకట్రావు, సహాయ సంచాలకులు సజ్జ శ్రీనివాస్ రావు, మదీనా ప్రసాద్, డి ఎల్ డి ఎ పశువైద్యాధికారి సౌజన్య, ఆనందపురం మండలం పశువైద్యాధికారి పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# వాగ్దేవి విద్యాసంస్థల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు

కొత్తవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త



వాగ్దేవి విద్యాసంస్థల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులతో పాటుగా కళాశాల కరస్పాండెంట్ కోటిని మహేశ్వరరావు, కళాశాల డైరెకటర్స్ సి.హెచ్ ప్రవీణ్‌కుమార్, ఎస్ఇకుమార్‌బాబు కళాశాల ప్రిన్సిపల్స్ ఎం.లక్ష్మణరావు, ఎ.శంకరరావు, జి.ప్రసాద్ పాల్గొన్నారు. విద్యార్థులు బ్రదర్స్ ప్రత్యేకమైన ప్రార్థనల చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి విద్యార్థులకు స్వీట్స్ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కె.మహేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రత్యేకతను తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా సోదర బావంతో మెలగాలని కుల మతాలకు అతీతంగా జీవించాలని, మానవ సేవయే మాదవ సేవ అని తెలియజెప్పిన జీసెస్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. అన్ని మతాలను గౌరవించాలని తెలియజేశారు.

# కౌముది పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

శృంగవరపుకోట, డిసెంబర్ 24 ప్రభాతవార్త



క్రిస్మస్ వేడుకలు ఎస్.కోటలోని మొహంతి కౌముది గ్లోబల్ పాఠశాలలో కరస్పాండెంట్ శాంతి మొహంతి ఆధ్వర్యంలో ముందుగా మంగవారం ఘనంగా నిర్వహించారు. శాంతి మొహంతి మాట్లాడుతూ యేసుక్రీస్తు జననం గురించి విద్యార్థులకు వివరించారు. డిసెంబర్ 25వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్‌పండుగ జరుపుకుంటారని ఆమె విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంతాక్లాజ్ ఏంజెల్ వేషదారణలతో వచ్చి అందరినీ అలరించారుఏ. అలాగే క్రిస్మస్ పాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉసూరు మంటున్న ఉద్యాన రైతులు

చీపురుపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



అకాల వర్షాల కారణంగా చీపురుపల్లి మండలంలో ఉద్యానవన పంటలు పండిస్తున్న రైతులు ఉసూరుముంటున్నారు. ఎడతెరపి లేకుండా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలు కారణంగా ప్రధానంగా బొప్పాయి తోటలు చిన్న మొక్క దశలోనే నీటి నిల్వల కారణంగా రంగు మారి యువకు పట్టి పంట నాశనం అయ్యే పరిస్థితి నెలకొందంటూ బొప్పాయి రైతులు వాపోతున్నారు. చీపురుపలి మండం మొత్తం సుమారు ఇరవై ఎకరాల్లో బొప్పాయి పంట సాగు చేస్తుండగా ఎక్కువ శాతం పేరిపి, అలజంగి, కెల్లపాలెం తదితర ప్రాంతాల్లో బొప్పాయి సాగుపైన ఈ ఏడాది రైతులు దృష్టి సారించారు. వర్షాలకు ముందు నాటిన బొప్పాయి సాగుపైన ఈ ఏడాది రైతులు దృష్టి సారించారు. వర్షాలకు ముందు నాటిన బొప్పాయి మొక్కలు సుమారు రెండు నెలల కాల వ్యవధిలోనే ఆకస్మిక వర్షాలు కారణంగా బొప్పాయి పంట నీరు ఎక్కువ అవడంతో మొక్కదశలోనే బొప్పాయి పంట నాశనం అయ్యే ప్రమాదం ఉందంటూ రైతులు వాపోతున్నారు. చీపురుపల్లి మండలంలో సుమారుగా 42.52 ఎకరాల వరకు కూరగాయల పంటలు సాగు చేస్తుండగా అకాల వర్షాల కారణంగా ఆ పంటలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఆకుకూరలు క్యాబేజి బుట్ట, క్యాబేజి పువ్వు వంటి పంటలకు వర్షం కారణంగా తెగులు సోకే అవకాశం ఉందంటూ సంబందాలు వివరిస్తున్నారు. చీపురుపల్లి మండలంలో సుమారు 70 నుంచి 80 ఎకరాలు అరటిపంట చేస్తున్నప్పటికీ అకాల వర్షాలతో పాటు గాలి తోడు కావడంతో అరటి పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లిక పోవడం వల్ల రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కమర్షియల్ వ్యవసాయ సాగూతూ లాభాలు సాధించాలనుకున్న రైతులకు అకాల వర్షాలు పిడుగుగా మారి తీవ్ర నష్టాలకు గురి చేసిందంటూ పలువురు రైతులు వాపోతున్నారు. ఉద్యానవన పంటల కారణంగా నష్ట పోతున్న రైతులను ప్రభుత్వం గుర్తించి తగిన సహకారం అందించాలని పలువురు కోరుతున్నారు.

# దువ్వాం ఇనాం భూముల సమస్య పరిష్కరించండి

గరివిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



దువ్వాం పంచాయతీ పరిధిలో గల 51 ఎకరాల ఇనాం భూముల సమస్య పరిష్కరించాలని దువ్వాం గ్రామ రైతాంగం తహశీల్దార్ చింత బంగార్రాజుకి విన్నవించారు. మంగళవారం దువ్వాంలో జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామ రైతాంగం పలు సమస్యలను అదికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉండి సాగు చేసుకుంటున్న భూముల ఇనాం భూముల పరిధిలో ఉండటం వల్ల పట్టాదారు పాసుపుస్తకాలు పొందలేక పోతున్నామని రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం లేదని తహశీల్దార్‌కి రైతులు మొరపెట్టుకున్నారు. సమస్య పరష్కరించాలని అన్నదాతలు కోరారు. నీలిసాగరం, కొత్తచెరువు మద్య కల్వర్టు నిర్మించాలని రైతులు కోరారు. తోటపల్లి కాలువ వద్ద రాకపోకలకు ఇబ్బందిగా ఉందని, కల్వర్టు నిర్యించాలని కోరారు. గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్న నేపథ్యంలో ఐదు ఎకరాలు స్థలాన్ని ఆటస్థలానికి మంజూరు చేయాలని గ్రామస్తులు తహశీల్దార్‌కి కోరారు. గ్రామ స్మశానానికి వెళ్ళేందుకు రహదారి లేని దయనీయ పరిస్థితి నెలకొందని, రహదారి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకి కోరారు. సదస్సులో తహశీల్దార్ చింత బంగార్రాజు, డిటి శివకుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అచ్యుతరావు, తెలుగు దేశం నాయకుడు, మాజీ ప్రాదేశిక సభ్యుడు కలిశెట్టి జోగినాయుడు, సర్పంచ్ తోట స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు లక్ష్యం

దత్తిరాజేరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త



దత్తిరాజేరు రైతుల పెండింగ్ భూముల పరిష్కారం చూపడమే రెవెన్యూ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని తహశీల్దార్ విజయ బాస్కర్ అన్నారు. మంగశారం కె.కొత్తవలస ఎస్.బూర్జివలస గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు వెంటనే మంజూరు చేయడం వల్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. రైతులు భూ సమస్యలు దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు. రెవెన్యూ అధికారులందరూ గ్రామంలోకి వచ్చి రైతుల భూ సమస్యలు తెలుసుకుని రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట నాయుడు, మాజీ సర్పంచ్ ఎం.రాము, విఆర్ఒ అప్పలనాయుడు రైతులు పాల్గొన్నారు.

# విప్రో టెక్నాలజీ ద్వారా ఇండ్ల సర్వేను విజయవంతం చేయాలి

గరుగుబిల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో విప్రో టెక్నాలజీ ద్వారా ఇండ్లను సర్వే చేఏసే అసైన్మెంట్ చేయాలని మండల పరిషత ఇవోపి ఆర్‌డి లెంక గోపాలరావు మంగళవారం కొత్తూరు గ్రామ పంచాయతీలో సర్వే విధానాన్ని సచివాలయ సిబ్బందతో సమావేశమయ్యారు. ఈ విధానంలో ఐదుగురు సభ్యులు కమిటీగా ఉంటారు. వీరు 1 గ్రామ సర్వేయర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ ఈ ఐదుగురు కమిటీతో సర్వే నిర్వహిస్తామని ఆయన అన్నారు. కొత్తూరు గ్రామంలో గ్రామ కంఠం 1062 ఎకరాలు, ఎస్‌డబ్ల్యూఎల్ఏ బీసీ కాలనీ 1.95 ఎకరాలు ఎస్.సి కాలనీ 6.74 ఎకరాలు భూమి కలదు ఇందులో భాగంగా బీసీ ఇళ్ల సంఖ్య 257, ఎస్.సి ఇళ్ల సంఖ్య 94, ఎస్.టి ఒకటి, హౌస్ ఓల్డ్ సర్వీసులు ఉన్నాయి. ఈవోపిఆర్‌డి మాట్లాడుతూ ఈ సర్వే వలన గ్రామంలో ఇళ్లను అమ్మకాలు కొనుగోలు చేసుకోవచ్చు. దీంతో పాటు యాజమాన్య హక్కులను కలిగిస్తూ బ్యాంకు రుణాలు పొందవచ్చునని ఇది ్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన ఆనరు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సి.హెచ్.వి కూర్మినాయుడు, అంబటి ప్రసాదరావు, గ్రామ సర్వే రామ్మోహనరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం.సంతోష్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ గణేష్, సచివాలయ పోలీస్‌శాఖ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారం

గుర్ల, డిసెంబర్ 24 ప్రభాతవార్త :

రెవెన్యూ సదస్సులో భూముల సమస్యలు పరిష్కరిస్తామని రెవెన్యూ సదస్సుల ప్రత్యేక అధికారి రాజేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం గుజ్జింగివలస గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తహశీల్దార్ ఆదిలక్ష్మి ప్రజలకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రెడ్డి అప్పలనరసయ్య, గొర్లి రామునాయుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా తాతదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములను రికార్డుల తప్పులు ఉండటంతో వాటిని పరిస్కారం చూపాలని అధికారులకు సూచించారు. అవసరమైతే అధికారులకి నివేదిక ఇవ్వాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ రెవెన్యూ పరమైన సమస్యలకు దరఖాస్తులు చేసి సమస్యల పరిష్కరించుకోవాలన్నారు. ఉచితంగా అన్ని రకాల భూ సమస్యలు ముటేషన్లు, దృవపత్రాలు జారీ చేస్తారని చెప్పారు. భూ సరిహద్దులు సమస్యలు భూములు ఆక్రమణలు సరిహద్దు సమస్యలు,. ముటేషన్ల ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా 20 వినతులు అందుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంపడాపు సూర్యనారాయణ, కూటమి నేతలు, రెవెన్యూ సిబ్బంది సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ళ సిసి రోడ్డు లక్షల ప్రజాధనం వృధా

లక్కవరపుకోట, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండలంలోని గంగుబూడి గ్రామంలో 4.9 లక్షలు ఖర్చు చేసి రెండేళ్కిఇ డ్రైన్, అ్పఓచ్ రోడ్డును అధికారులు వేశారు. ఈ విధంగా లక్షన్నర ఖర్చు ఆ రెండేళ్ళ రోడ్డు కోసం ఖర్చు చేయడంపై గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. వడించే వారు మనవడు అయితే ఏదైనా మన దగ్గరకు వస్తుందన్న చందంగా ఇక్కడి అధికారులు కాంట్రాక్టర్ కలిసి నిజం చేశారు. ఇఆగైతే ప్రతీ రెండేళ్ళకు ఒక ఇంటికి కూడా రోడ్డు వేయవచ్చు మనదేశంలో కూడా విదేశాల్లోలాగా ఎక్కడ చూసినా రోడ్డు లేని ఇల్లు గ్రామాలు కనిపించవు కదా అని కొందరు వ్యగ్యంగా విమర్శిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణంపై సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ని అలాగే మండల పిఆర్‌జెఈ వరలక్ష్మిలను వివరణ కోరగా డ్రైన్ నిర్మాణానికి 4.9 లక్షలు ఎస్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు కాగా డ్రైన్ పని పూర్తికాగా ఇంకో పదిమీటర్ల రోడ్డుతో కలిపి మొత్తం నిధులు ఖర్చు చేశామని అలా అయితే ఈ నిధులు సరిపోతాయని ఉద్దేశ్యంతో చేశామని వృదా చేయాని కాదన్నారు. అయితే నిధులు మిగిలిపోతే గ్రామంలో మరెక్కడయినా అత్యవసర పని ఎక్కువమందికి ఉపయోగపడే పనిని చేయాలని అంతేగానీ ఇలా ఇష్టం వచ్చినట్లు నిధులను ఖర్చు చేయడం ఎందుకు అని గ్రామంలో చాలా చోట్ల రోడ్డు లేవని పలువురు విమర్శిస్తున్నారు.

# స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అక్క, తమ్ముడు

బోగాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



స్కేటింగ్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన అక్క, తమ్ముడు భోగాపురం మండలంలోని దల్లిపేట పంచాయతీ బొల్లింకలపాలెం గ్రామానికి చెందిన అక్క, తమ్ముడు ఇటీవల జరిగిన 62వ రోలర్‌స్కేటింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించారు. బిల్లింకల కార్తీక శరణ్య, లోహిత్ రెడ్డి వీరిద్దరూ విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు స్కూల్లో చదువుతున్నాడు. ఈ పోటీలు ఈ నెల ఐదు నుంచి 15 వరకు తమిళనాడులోని కొయంబత్తూరులో జరిగాయి. ఈ పోటీల్లో వీరిద్దరూ పాల్గొని ఆర్టిస్టిక్ స్కేటింగ్ విభాగాల్లో గోల్డ్‌మెడల్స్ సాదించారు. ఇప్పటి వరకు జిల్లా రాష్ట్ర స్థాయిలో 45 పతకాలు కార్తీక శరణ్య, లోహిత్ రెడ్డి 28 పతకాలు సాదించారు. తల్లిదండ్రులు అప్పన్నరెడ్డి, రత్నకుమారి వారికి స్కేటింగ్ పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి అవసరమైన తోడ్పాటు అందిస్తున్నారు. ప్రస్తుతం కోచ్‌లు సత్యనారాయణ, చిట్టిబాబు దగ్గర శిక్షణ పొందుతున్నారన్నారు. అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఇండియా తరపున ఆడాలనే లక్ష్య సాధనతో ఉన్నారని తండ్రి అప్పన్నరెడ్డి తెలిపారు.

# గిరిజన విద్యార్థులు చదువులు కాపాడాలి

కురుపాం, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



విద్యార్థులు చదువులు కాపాడాలంటూ కురుపాంలో గల గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.న మంగళవారం బోరున కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తడుస్తూ పాఠశాల వద్ద తమ నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశా విద్యాకమిటీ చైర్మన్ సీతారాం మాట్లాడుతూ గత నెల రోజులుగా గురుకుల పాఠశా ఉపాధ్యాయులు వారు హక్కుల కోసం దర్నా చేస్తూ పోరాటం చేస్తున్నారన్నారు. కనీసం ప్రభుత్వం పట్టించుకోకుంఠ విద్యార్థుల భవిష్యత్‌ను చూడకుండా వారి స్థానంలో మరొకరిని నియమించకపోవడంతో విద్యార్థులు చదువులు పూర్తిగా వెనుకబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధ్యాయులను సమ్మె విరమింపజేసి పాఠశాలకు పంపించాలని వారి స్థానంలో డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను నియమించాలని ఆయన కోరారు. నిరసనలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూములు అమ్మకంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

వేపాడ, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



మండలంలోని చామలాపల్లి గ్రామ దళితులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పొందిన భూమి అమ్మకాలపై సమగ్ర దర్యాప్తు జరిపి, దళితులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ జిలా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మంగవారం చామలాపల్లి గ్రామంలోని దళితులకు కొనుగోలు చేసి అప్పగించిన 24 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తసీఉకున్న రుణాలను కట్టేందుకు భూములు అమ్మాలని దళారులు దళితులను మోసం చేసి అదే భూములను వేరే పెద్దలు రిజిస్ట్రేషన్ కూడా చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు దూరమైన భూమిని తిరిగి దళితులకు అప్పగించాలని ఎటువంటి అనుమతు లేకుండా విలువైన టేకు దొగలను మాయం చేసిన వారిపై చర్యతీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి.అప్పారావు, సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశంస పత్రం అందుకున్న ఎస్.ఐ వెలమల ప్రసాద్‌రావు

రామభద్రపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



మండల సబ్ ఇన్‌స్పెక్టర్ వెలమల ప్రసాదరావు అకుంటిత దీక్షతో గంజాయి అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతూ నిలువరిస్తున్నందుకు జిల్లా ఎస్పీ వకుల్‌జిందల్ ఎస్.ఐ సమయ స్ఫూర్తిని గుర్తించి రెండు ప్రశంస పత్రాలు అందుకున్నందుకు మండలంలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎన్నో నేరాలను అరికట్టే గొప్ప ప్రశంస పత్రాలు అందుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆరు నెలల్లో చంద్రబాబు బాదుడే బాదుడు

విజయనగరం, డిసెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నెలల్లోనే కరెంట్ చార్జీల రూపంలో ఏకంగా రూన.15,485 కోట్ల బారాన్ని మెపారని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. చంద్ర బాబు పాలన చంద్రబాబు బాదుగా మారిం దని అన్నారు. మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సిపి పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మీడియాతో మాట్లాడుతూ ముందుగా ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారని ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరిస్తున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. కరెంటు చార్జీలు కూడా పెంచారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెల్లోనూ రూ.15,485 కోట్ల బారాన్ని ప్రజలపై మోపిందన్నారు.ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభమై పవర్ ఆఫీస్ వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలోకి వచిచన ఆరు మాసాల్లోనే రూ.85వేల కోట్ల అప్పు తెచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎస్.సి, ఎస్.టిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విదు్యత్‌ను అందించాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం

వార్త 25 Glorious years

# రామతీర్థంలో నిత్య కళ్యాణం టిక్కెట్ ధరలు తగ్గించాలి

## సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద వినతి

నెల్లిమర్ల, డిసెంబరు 24 ప్రభాతవార్త :



నవ్యాంధ్ర భద్రాద్రి, ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో నిత్య కళ్యాణోత్సవం టిక్కెట్ ధరలు తగ్గించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎపి సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి, రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతి ప్రసాద్ నెల్లిమర ఎంఎల్ఎ లోకం నాగమాధవిని కోరారు ఈ మేరకు ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒకేసారి 1500 రూపాయిలకు టిక్కెట్‌ధరలు పెంచారని, అదనంగా పూజా సామగ్రి, పూలదండలు సైతం భక్తులే తేవాల్సి రావడంతో వ్యయ ప్రయాసలుగా ఉందని భక్తులు తమ దృష్టికి తెచ్చారని వివరించారు. ప్రముఖ ఆలయాల్లోనూ వెయ్యి రూపాయిల టిక్కెట్‌తో కళ్యాణం టిక్కెట్‌లు అందుబాటులో ఉంటున్నాయని అందరికీ అందుబాటులో టిక్కెట్ రేటు వెయ్యికి తగ్గించాలని కోరారు. గిరి ప్రదక్షిణ కోసం తారు రోడ్డు నిర్మాణానికి నిధులు తెప్పించి పనుల వేగవంతానికి కృషిచేస్తున్న ఎంఎల్ఎ నాగమాధవిని శ్రీనివాసానంద సరస్వతి, జ్యోతి ప్రసాద్ దుశ్శా లువతో సత్కరించారు. ఎంఎల్ఎ నాగమాధవి మాట్లాడుతూ రామతీర్థంలో వచ్చే శ్రీరామనవమి వేడుకలు,కళ్యాణోత్సవం వైభవంగా జరిపించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నానని చెప్పారు. ఆలయం చుట్టూ మాడవీధులు నిర్మాణం కోసం, గ్రామంలో మంచి రోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# కరెంటు చార్జీల మోతతో ప్రజలపై భారం : మాజీ డిసిఎం

సాలూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త :



అంతన్నారు.. ఇంతన్నారు. తీరుమాను చూస్తే ప్రజలపై విద్యుత్ చార్జీలు మోతతో కూటమి ప్రభుత్వం మోయలేని బారం వేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ప్రభుగ్వాన్ని విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నిక ముందు ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు విద్యుత్ చార్జీలు పెంచమని అలాగే కరెంటు చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పుడు పదవిలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం ఏరాప్టఉ చేసి విద్యుత్ చార్జీలు పేరుతో సుమారు 15,489 ప్రజలపై బారాలు వేసి బాదుడే బాదుడు కార్యక్రమం మొదలు పెట్టిందని తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచితమన్నారు. కానీ వేలకొలది బిల్లులు కరెంటు బిల్లులు వస్తున్నాయన్నారు. ఈ నెల 27వ తేదీ కరెంటు ఆఫీస్ దగ్గర చార్జీలు బారం తగ్గించాలని విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేస్తామని కాబట్టి అలందరూ పెద్ద ఎత్తున రావాలని విజ్ఞప్తి చేశారు.

# వాహనాల ద్వారా బియ్యం పంపిణీ నిషేధించడంతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

చీపురుపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ వాహనాల ద్వారా పంపిణీ చేస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని పంపిణీ చేయడం నిషేధించడం ద్వారా అక్రమ రవాణాను అడ్డుకోవచ్చనని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కమిటీ డైరెక్టర్ గద్దే బాబూరావు అన్నారు. ఈ నెల 23వ తేదీన విజయవాడలో జరిగిన రాష్ట్ర సివిల్ సప్లయి బోర్డు కమిటీ మొదటి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర సివిల్ సప్లయిశాఖ మంత్రి దానం నాగేందర్ అధ్యక్షతన జరిగిన సివిల్ సప్లయి కమిటీ మొదటి సమావేశంఓ గద్దె కొన్ని సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డీలర్లకు ఉన్నటువంటి సమస్యలను వారికి వచ్చే కమిషన్‌పై చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఫుడ్ కమిటీ సమావేశాలను జరిపి వారం రోజులు ముందర అజెండాను సభ్యులందరికీ తెలియజేయాలని ఆయన సూచించారు. రాష్ట్ర ఫుడ్ కమిటీ సమావేశాలు ఎప్పుడూ విజయవాడలోనే కాకుండా రాజమండ్రి, విశాఖపట్నం రాయలసీమం, తదితర ప్రాంతాల్లో కూడా నిర్వహించాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలులో తేమశాతం మట్టి తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాన్నారు. దాన్యం సేకరణలో రైతులకు ఎప్పటికప్పుడు డబ్బులు వేస్తున్నది లేనిది పరిశీలించాలని ఆయన సూచించారు.

# తెలుగు మాస్టారు కాళ్ల అప్పారావుకు కవితా ప్రశంసా పత్రం

నెల్లిమర్ల, డిసెంబరు 24 ప్రభాతవార్త



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేట కు చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కాళ్ల అప్పారావుకు రాష్ట్ర స్థాయి కవితల పోటీల్లో ప్రశంసా పత్రం లభించింది. సాహితి చైతన్య కిరణాలు ఆధ్వర్యంలో పరవస్తు చిన్నయ సూరి 218 వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఆన్‌లైన్ కవి సమ్మేళనంలో అప్పారావు పాల్గొనడంతో పాటు తను రాసిన 'వ్యాకరణ విధ్వాంసుడు సూరి' కవిత కు ప్రశంసా పత్రం, జ్ఞాపిక లభించింది. అప్పారావు మాస్టారు ప్రస్తుతం మొయిద విజయరాంపురం ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రశంసా పత్రం అందుకున్న అప్పారావు మాస్టార్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని బేతా మహాలక్ష్మి, సహ ఉపాధ్యాయులు, జరజాపుపేట గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందించారు

# గుండెపోటుతో ఉపాధిహామీ ఉద్యోగి మృతి

చీపురుపల్లి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



పట్టణంలోని రామాంజనేయ కాలనీలో నివాసముంటున్న కొన్న శంకరరావు (40) అనే ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ మంగళవారం తెల్లవారుజామున ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. పూసపాటిరేగ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా శంకరరావు విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి ఒంటి గంట తరువాత అస్వస్థతకు గురికావడంతో చీపురుపల్లిలోని ఆసుపత్రిలో చూపించి అనంతరం వైద్యుల సలహా మేరకు విజయనగరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతూ తెల్లవారుజామున శంకరరావు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. మృతునికి భార్య నాగమణి, తండ్రి విమల ఆనంద్ ఉన్నారు. శంకరరావు ఆకస్మిక మృతితో కుటుంబంలో విషాదచాయలు అలుమున్నాయి. శంకరరావు గతంలో తెర్లాం, చీపురుపల్లి మండల్లోని జాతీయ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహించారు. చిన్న వయస్సులో శంకరరావు మృతి చెందడంతో కాలనీవాసులతో పాటు వారి స్వగ్రామమైన మెరకముడిదాం మండలం బిల్లలవలస గ్రామంలో పలువురు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

# ఇదేరా స్నేహమంటే మిత్రునికి 35 వేలు ఆర్థిక సాయం

శృంగవరపుకోట, డిసెంబర్ 24 ప్రభాతవార్త



ఎన్నోఏళ్ల నుంచి కలిసి మెలిసి చదువుకున్నాం. తిరిగాం... ఒక కుటుంబం సభ్యుల్లాగా కలిసి పోయాం... అయితే తరువాత ఉద్యోగ, వ్యాపార రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డాం. అయినప్పటికీ పాత స్నేహం అనుభవాలు ఎప్పటికీ మరిచిపోలేం ఇవన్నీ బాగానే ఉన్నాయి. మరి మనలో ఏ మిత్రుడుకైనా ఏ సమయంలోనైఔనా ఎటువంటి సమస్య వచ్చినా ఆదుకోవాలనే మనస్తత్వం మిగిలిన స్నేహితులో ఉండాలి ఈ రకంగా ఒక పూర్వ స్నేహితుడిని ఆదుకోవానే మంచితనం మిగిలిన స్నేహితులో ఉండాలి ఈ రకంగా ఒక పూర్వ స్నేహితుడు అనారోగ్యానికి గురయ్యాడు. ఎస్.కోట పట్టణానికి చెందిన మునగపాక రమణ పుట్టకతో అంగవైకల్యం అయతే ఇటీవల రమణ పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి మిత్రులందరూ కిసి తమ శక్తి మేరకు విరాళాలు సేకరించారు. మంగళవారం పూర్వపు స్నేహితులు అందరూ కిసి 35వేల రూపాయలు నగదును ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, ఎస్.కోట టీడీపీ పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, పలువురు పూర్వపు స్నేహితులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా దండాసి రాంబాబు

శ్రీకాకుళం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులుగా లావేరు మండలం గురగుబెల్లి గ్రామానికి చెందిన దాండాసి రాంబాబు (జాన్)ను ఎంపిక చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులను మంగళవారం జిల్లా ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసులో తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దండాసి రాంబాబు (జాన్) దళిత సామాజికవర్గంకు చేసిన సేవను గుర్తిస్తూ నన్ను ఎంపిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నా జాతి దళిత ప్రజల కోసం మరిన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దండాసి రాంబాబు (జాన్) ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఎంపిక పట్ల బి.మురళీకృష్ణ సీనియర్ న్యాయ వాది, ప్రెసిడెంట్ ఎస్సీ, ఎస్టీ జిల్లా న్యాయవాదులు అసోసియేషన్, శ్రీకాకుళం, కె.జీవరత్నం, పిఎస్ గాంధీ, పొన్నాడ రాము, జె.శ్రీను, ఎం.ఢిల్లేశ్వరరావు, ఎర్ర చలపతిరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక అవసర విద్యార్థులకు అలవెన్సులు



కవిటి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ద్వారా ప్రత్యేక అవసర విద్యార్థులకు 2లక్షల 17వేల రూపాయలు అందించినట్లు కవిటి ఎంఈఓ1, 2 ధనుంజయ మజ్జి, చిట్టిబాబులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రత్యేక అవసర విద్యార్థుల తల్లిదండ్రులకు మంగళవారం కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో గల భవిత కేంద్రం ద్వారా అందజేయబడుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పి 1 కృష్ణారావు, సిఆర్‌పిటిలు పాల్గొన్నారు.

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు ప్రధానం

కవిటి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



కవిటి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో గణిత శాస్త్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు కళ్యాణి స్కూల్ కరస్పాండెంట్ లోళ్ల రాజేష్ మంగళవారం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రతి అడుగు లెక్కలకు ముడిపడి ఉందని, ప్రతి అంశం లెక్కలతోనే ఉంటుందని ఆయన చెబుతూ ఉదాహరణకు కొన్ని మెలకువలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే శ్రీనివాస రామానుజన్ ఎటువంటి లెక్కలతో జాతీయ స్థాయిలో ఎదిగారు అనే విషయం విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోరుబాట విజయవంతం చేయండి



కంచిలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రాధాకృష్ణ మందిరంలో పోరుబాట కార్యక్రమం గోడపత్రికను విడుదల చేశారు. ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంలో పెరిగిన విద్యుత్ చార్జీలు పెంపును తగ్గించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన సోంపేట విద్యుత్ కార్యాలయం వద్ద చేపడుతున్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలో గల వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు పాల్గొనవల్సిందిగా కోరారు.

## 27న విద్యుత్ చార్జీలు పెంపుపై నిరసన ర్యాలీ చేపడుతున్న వైసీపీ శ్రేణులు

రాజాం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి ఎన్నికలైన ఆరు నెలలకే కూటమి ప్రభుత్వం సుమారుగా 15వేల కోట్ల విద్యుత్ భారం మోపినందుకు నిరసనగా ఈ నెల 27 శుక్రవారం రాజాం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తలే రాజేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేశారు. కావున రాజాం నియోజకవర్గంలో ఉన్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు, మండలపార్టీ అధ్యక్షులు, వైఎస్సార్ కార్యకర్తలు, అభిమానులు, అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, మాజీ కార్పోరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న అందరు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని భాగస్వామ్యం కావాలని కోరారు.

## దోమల నివారణకు చర్యలు తీసుకోండి మహాప్రభో!

### -వేడుకుంటున్న నగర వాసులు

రాజాం, డిసెంబర్ 24 ప్రభాతవార్త

అకాల వర్షాలు పడడంతో మున్సిపాలిటీలో మురుకు కాలువల్లో చెత్తా చెదారంతో నిండి ఉండడంతో దోమలు విపరీతగా వ్యాప్తి చెంది, రోగాలు బారిన పడకుండా ముందస్తుగా చర్యలు చేపట్టలేదు. ఈ విధంగా దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవతున్నామని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు.

## మన్యంలో ఘనంగా పీసా దినోత్సవం

సీతంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో పీసా దినోత్సవాన్ని అన్ని సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సచివాలయంలో మంగళవారం నిర్వహించిన పీసా కార్యక్రమంలో మంగళవారం నిర్వహించిన పీసా కార్యక్రమంలో ఎంపీడీఓ గీతాంజలి ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. పీసా చట్టం 24 డిసెంబర్ 1996న సాంప్రదాయ గ్రామ సభల ద్వారా షెడ్యూల్డ్ ప్రాంతాలని పిలువబడే గిరిజన ప్రాంతాల్లో నివశించే ప్రజలకు స్వయం పాలనను నిర్ధారించడానికి రూపొందించబడింది. మండలంలోని 41 షెడ్యూల్డ్ గ్రామపంచాయతీల్లో పీసా దినోత్సవాన్ని సంబంధిత పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు సహకారంతో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి బి.రాంప్రసాద్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహాశీల్దార్ మధుసూదనరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, సర్పంచ్ కళావతి, పంచాయతీ కార్యదర్శి బి.రామకృష్ణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నష్టపోయిన గిరిజన రైతులకు పరిహారంగా రూ.30వేలు ప్రభుత్వం చెల్లించాలి

కొత్తూరు, డిసెంబర్ 24 ప్రభాతవార్త




తుపాన్ ప్రభావంతో ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు కారణంగా నష్టపోయిన ఆదివాసీ గిరిజన రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మారుమూల గొట్టిపల్లి గిరిజన గ్రామంలో ఆదివాసీ గిరిజనుల వరి పంటలను ఆదివాసీ గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న నేరుగా పరిశీలించినట్లు తెలిపారు. అలాగే గిరిజనులు పండిస్తున్న వరి పంట అకాల వర్షాలు వలన పూర్తిగా నేలకొరిగిందన్నారు. పంట కాలంలో గిరిజన రైతులు అప్పులు చేసి మరీ వేలల్లో మదుపులు పెట్టడం జరిగిందన్నారు. తుఫాన్ కారణంగా పడుతున్న అకాల వర్షాలకు గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వరి పంట నష్టపరిహారం కింద ఎకరాకు రూ.30వేల రూపాయలు చెల్లించాలనిన ప్రభుత్వాని కోరారు. దీంతో పాటు వరి పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొని గిరిజనులను ఆదుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం శ్రీకాకుళం జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కార్యక్రమంలో గిరిజన రైతులు నిమ్మక అప్పన్న, నిమ్మక లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్లు వాడకంపై వాహనదారులకు అవగాహన



సీతంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త

వాహనదారులు హెల్మెట్ వాడకం వలన కొంత వరకు ప్రమాదాలను నివారించడానికి ఆస్కారం ఉంటుందని స్థానిక ఎస్సై అమ్మన్నరావు స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేటలో వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదాల్లో అనేక మంది మృత్యువాత పడుతున్నారని వీటిని దృష్టిలో పెట్టుకుని జిల్లా ఎస్పీ ఆదేశాలు ప్రకారం హెల్మెట్ వాడకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్మెట్ వాడకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వాహనదారులు పోలీసులను సహకరించాలని కోరారు.

## శ్రీకాకుళంలో శాఖను తెరవనున్న యుటిఐ మ్యూచువల్‌ఫండ్

టెక్కలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (యుటిఐ ఎఎంసి) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం సరస్వతి థియేటర్, మెయిన్‌రోడ్డు వద్ద తమ యుఎఫ్‌సిని ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. 26 డిసెంబర్ 2024న దక్షిణ, తూర్పు, ఉత్తర భారతదేశం అంతటా 16 కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను (శాఖలు) ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ద్వారా ప్రధాన స్రవంతి ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోకి బి 30 నగరాల నుంచి పెట్టుబడిదారులను తీసుకు రావడానికి దేశ వ్యాప్తంగా తమ పరిధిని విస్తరించాలని యుటిఐ లక్ష్యంగా పెట్టుకుందని ఇమ్తైయాజుర్ రెహమాన్, ఎండి మరియు సీఈఓ మాట్లాడుతూ వ్యూహాత్మకంగా యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను ప్రారంభిస్తున్నామని, ఆఫరింగ్‌ల యొక్క పూర్తి శ్రేణిని వినియోగదారులకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండేలా చూస్తామని చెప్పారు.

## పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులుగా బంగారు బాబు

వీరఘట్టం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



వీరఘట్టం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షునిగా ఏ.బంగారుబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో భాగంగా ఆయన్ను కార్యదర్శులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా టి.సుధాకర్, కోశాధికారిగా ఈ.చక్రధరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారందరినీ ఎంపీడీఓ బి.వెంకటరమణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలోల పంచాయతీ కార్యదర్శులతో పాటు మండల ప్రజాపరిషత్ ఏఓ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ ఉదయాన శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు చార్జీలపై వైఎస్సార్‌సీపీ పోరుబాట

### -పోస్టర్ విడుదల చేసిన చింతాడ



ఆముదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త

ఈ నెల 27వ తేదీన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతి నియోజకవర్గంలో తలపెట్టిన కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆముదాలవలస వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ మరియు నియోజకవర్గ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో మంగళవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచం ఇంకా వీలైతే తగ్గిస్తామని ఎన్నికల ముందు అనేక సభల్లో మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే పదిహేను వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపడం చంద్రబాబు మోసపూరిత పాలనకు నిదర్శనమని రవికుమార్ అన్నారు. అలాగే ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు ఆముదాలవలస రైల్వేస్టేషన్ దరిలో గల వన్‌వే జంక్షన్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ అభిమానులు మరియు వివిధ ప్రజా సంఘాలు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, సీనియర్ నాయకులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సువ్వారి నేతాజీ, గురుగుబెల్లి అప్పలనాయుడు, పొడుగు శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

వీరఘట్టం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌ను పాలకొండ డిఎస్పీ ఎం.రాంబాబు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. నేరాలు అదుపుకు తగిన సూచనలు చేశారు. రాత్రుళ్లు పోలీస్ గస్తీలను పకడ్బందీగా నిర్వహించాలని, రహదారుల ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, మాదకద్రవ్యాల నియంత్రణకు గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం.చంద్రశేఖరరావు, స్థానిక ఎస్సై జి.కళాధర్‌లు ఉన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనూష పర్యటన



కంచిలి, డిసెంబర్ 24 ప్రభాతవార్త

కంచిలి మండలం జాడుపూడి మరియు బూరగాం గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనూష వరి పంట నష్టాన్ని అంచనా వేయడానికి సందర్శించడం జరిగింది. ఆమెతో పాటు సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహన్, సోంపేట వ్యవసాయాధికారి నరసింహమూర్తి, కవిటి వ్యవసాయాధికారి దుర్గాప్రసాద్, కంచిలి వ్యవసాయాధికారి ధనుంజయ, వీఏఏలు, విహెచ్ఎఎస్ గ్రామపెద్దలు, శాస్త్రవేత్తకు పంట నష్టం గురించి వివరించడం జరిగింది.

## వెండర్ వ్యవస్థతో పంచాయతీ రాజ్ నిర్వీర్యం చేస్తారా?

ఇచ్ఛాపురం, డిసెంబర్ 24 ప్రభాతవార్త



గ్రామ పంచాయతీల్లో ఇటీవల వెండర్ అనే కొత్త వ్యవస్థను తీసుకొచ్చి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తారా అంటూ ఈదుపురం సర్పంచ్ నర్తు వరప్రసాద్ అధికారులను నిలదీశారు. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. ఇటీవల పల్లెబాట పేరుతో గుంతలు లేని రోడ్లు అనే కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కింద నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు పూనుకుందని అన్నారు. సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా కూటమి నాయకులను వెండర్‌లుగా నియమించి నిధులు ఎలా ఖర్చు పెడతారని నిలదీశారు. దీనిపై ఎంపీడీఓ రామారావు మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం తర్వాతే పనులు చేపట్టామని వెండర్ వ్యవస్థ రాష్ట్ర వ్యాప్తంగా ఉందని అన్నారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు రైతుల వద్ద తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని ఎంపీటీసీలు దక్కత ఏకాంబరిదేవి, గుజ్జు ఢిల్లీరావు కోరారు. సచివాలయానికి రెండు చొప్పున 80 పరదాలు 650 రూపాయలకు అద్దెకు ఇచ్చి తిరిగి తీసుకుంటున్నారని రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సభ్యులు డిమాండ్ చేశారు. చనిపోయిన వ్యక్తి పేరున రేషన్ అందిస్తున్నారని వారి పేర్లు తొలగించాలని దక్కత ఏకాంబరిదేవి సిఎస్‌డిటి సంతోష్‌కుమార్ ను కోరారు. తేలుకుంచిలో 30 కుటుంబాలకు ప్రతినెల రేషన్ అందడం లేదని ఇందుకు కారణం గొడౌన్ నుంచి డీలర్‌కు, డీలర్ నుంచి ఎండియు ఆపరేటర్‌కు 47 కిలోల బస్తాలు మాత్రమే ఉంటున్నాయని దీని వల్ల అందరికీ బియ్యం అందించలేకపోతున్నారని తేలుకుంచి సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి సిఎస్‌డిటి సంతోష్ దృష్టికి తీసుకు వచ్చారు. కేశుపురంలో 64 రేషన్‌కార్డులు సన్యాసిపుట్టుగలో కలపడం వల్ల కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఒకేచోటుకు మార్చాలని సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు కోరారు. అధికారులు సమస్యలు వింటున్నారే తప్పా వచ్చే సమావేశం నాటికి పరిష్కారం దిశగా చర్యలు చూపడం లేదని కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి అన్నారు. హౌసింగ్ ఇళ్లు పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ అందాలని సర్పంచ్‌లు నర్తు ప్రసాద్, గుజ్జు జోగారావులు హౌసింగ్ ఏఈ విశ్వనాథ్‌ను కోరారు. పూడికతీత పనులు చేపట్టాలని, మోటార్లు ద్వారా నీరు తోడేందుకు కరెంట్ సరఫరా ఇవ్వాలని ఇరిగేషన్ ఏఈ పాణిగ్రాహిని దక్కత ఏకాంబరిదేవి కోరారు. జలజీవన్ మిషన్‌లో నాలుగుచోట్ల ఉన్న లీకేజీలను అరికట్టాలని సభ్యులు కోరారు. కేశుపురంలో ట్యాప్‌లు బిగించినప్పటికి నీటి సరఫరా జరగడం లేదని ఉద్దానం ఏఈ ఆర్‌జి వర్మను కోరారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్తు రామారావు రైతుల సమస్యపై పార్టీలకు అతీతంగా సభ్యులు వస్తే కలెక్టర్ దృష్టికి, మంత్రి దృష్టికి సమస్యను తీసుకు వెళ్తామని చెప్పారు. జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

కోటబొమ్మాళి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 27వ తేదీన వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ ఆధ్వర్యంలో టెక్కలి విద్యుత్‌శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరుగుతుందని మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా విద్యుత్ చార్జీలు పెంచబోమని చంద్రబాబునాయుడు వాగ్దానం చేసి ప్రజల దగ్గర ఓట్లు వేయించుకుని ఆరు నెలల్లోనే మోసానికి పాల్పడ్డారని విద్యుత్ చార్జీలు పెంపుతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. పెంపును నిరసిస్తూ వెంటనే విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ టెక్కలిలో ఈ నెల 27వ తేదీ ఉదయం 9 గంటలకు ర్యాలీ నిర్వహించి విద్యుత్‌శాఖ ఏడి కార్యాలయం వద్ద నిరసన చేపట్టి విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, వినియోగదారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కట్టాచార్యులపేటలో ఉచిత వైద్యశిబిరం



ఆముదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. మండలంలో కట్టాచార్యులపేట గ్రామంలో రాగోలు జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. వైద్యులు సూచించిన మేరకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్, నేత్ర పరీక్షలు 70 మంది రోగులకు నిర్వహించారు. ఇందులో పది మంది రోగులను మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేసినట్లు డాక్టర్ శ్రీనివాసరావు చెప్పారు. శీతాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్యుల సూచన మేరకే మందులను వాడకం చేయాలన్నారు. మంచులో అతిగా తిరగడం వలన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని, వేడి పదార్థాలను, నీళ్లను స్వీకరించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ మెంబర్‌గా ధనుంజయరావు

ఆముదాలవలస, డిసెంబర్ 24 ప్రభాతవార్త



జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్‌గా స్థానిక మండల కన్స్యూమర్ ఫోరం అధ్యక్షుడు, ఆముదాలవలస పట్టణానికి చెందిన తాళాబత్తుల ధనుంజయరావును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా ఎంపీ, ఎమ్మెల్సీ, శాసనసభ్యులు, కీలక ప్రతినిధులుగా ఉంటారు. ఇదే కమిటీలో ధనుంజయరావు మెంబర్‌గా నియమింపబడ్డారు. ఈ కమిటీలో తనకు చోటు కల్పించినందుకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు డిప్యూటీ డైరెక్టర్‌కు ధనుంజయరావు కృతజ్ఞతలు తెలియజేశారు. మెంబర్‌గా ఎంపిక కాబడిన ధనుంజయరావును కుటుంబ సభ్యులు, స్నేహితులు, పట్టణవాసులు, జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ధనుంజయరావు మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో పని చేస్తానని అన్నారు.

## క్షయ వ్యాధిని తరిమేద్దాం

రేగిడి, డిసెంబర్ 24 ప్రభాతవార్త



క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని వంద రోజుల క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చలమయ్య, రీనా చౌదరిలు తెలిపారు. కొండవలస మరియు కోడిస గ్రామాల్లో క్షయ వ్యాధి కరపత్రాలను చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయవ్యాధి లక్షణాలు ఉన్నవారు కఫం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలలో టీబీని కలిగి ఉన్నవారు, 60 సంవత్సరాలు పైబడిన వారు టీబీ వ్యాధి ఉన్న వారితో పరిచయం ఉన్నవారు, ధూమపానం, పోషకాహార లోపం, మధుమేహ వ్యాధి, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా కఫం పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ వేణుగోపాలరావు, ఈఓ రాధాకృష్ణ, సీహెచ్ఓ కాంచన, ఆరోగ్య కార్యకర్త ధనలక్ష్మి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారి బాధ్యతలు స్వీకరణ

సీతంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త

సీతంపేట ఐటీడీఏ ఉప విద్యాశాఖ అధికారిగా కె.రవిప్రసాద్‌కుమార్ బాధ్యతలను మంగళవారం చేపట్టారు. మూసురువిల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సీతంపేట ఐటీడీఏ ఉపవిద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఉప విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాలక నారాయడు రిలీవ్ అయి వెళ్లడంతో ఆయన స్థానంలో ఈయన పూర్తిస్థాయిలో ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు.

ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్

మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్
ఇం.నెం.హెచ్ఐజి - 414, 100 అ.ల మెయిన్ రోడ్డు, మిథిలపురి ఉడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530041. ఫోన్. 0891-2715566

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.17-01-2025న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, మిథిలపురి ఉడా కాలనీ బ్రాంచ్, విశాఖపట్నంకు బకాయి మొత్తం ది.24-12-2024 నాటికి రూ.23,49,773/- (అక్షరాల ఇరవై మూడు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రము) + తేది.25.12.2024 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర చార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత: శ్రీ పోలిరెడ్డి కనకరాజు (ఋణగ్రహీత దరఖాస్తుదారునిగా), తండ్రి : పి. అప్పారావు, ఫ్లాట్ నెం.ఎఫ్-3, మొదటి అంతస్తు, మణికంట టవర్స్, జగన్నాధరాజుపురం గ్రామం, రణస్థలం, శ్రీకాకుళం జిల్లా - 532407.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
| --- | --- | --- | --- | --- |
| సమాన తనఖాలో గల శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలం మరియు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జగన్నాధరాజువురం గ్రామ పంచాయితీ, జగన్నాధరాజువురం రెవెన్యూ గ్రామం, ఎస్.నెం.66-4లోని 481.81 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.415 చ॥గ॥ల అవిభాజ్యపు & అనిర్దేశ్యపు వాటా స్థలంలో "మణికంట టవర్స్"లోని మొదటి అంతస్తునందు 1080 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు & బాల్కానీలతో సహాతో గల ఫ్లాట్ నెం.ఎఫ్-3 యావత్తు ఆస్తి. మొత్తం స్థలమునకు హద్దులు: తూర్పు: శ్రీ కె. భాస్కరరావు గారి ఖాళీ స్థలం, దక్షిణం: దన్నాన వెంకటరత్నం గారి ఖాళీ స్థలం, పడమర : శ్రీ కె. భాస్కరరావు గారి ఖాళీ స్థలం, ఉత్తరం : 20 అ॥ల వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తులో గల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-3కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఫ్లాట్ నెం.ఎఫ్-4. ఆస్తి ఐడి నెం.: IDIB30245496506 | రూ. 20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే) | రూ. 2,00,000/- (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమే) | 17-01-2025 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.16.01.2025 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.psballiance.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 8291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి psba@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి https://ebkray.in/eauction-psb/bidder-registration సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ebkray.in ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8291220220 నందు సంప్రదించండి. https://ebkray.in/eauction-psb/bidder-registration లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 24-12-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

25-12pg10.qxdo/p:25-12pg10.qxd 1/1/02 7:34 AM Page 1



దేశవాళీ సీనియర్ మహిళల వన్డేలో.. హరియానాపై

# 5 వికెట్లతేడాతో బెంగాల్ విన్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) దేశవాళీ సీనియర్ మహిళల వన్డే టోర్నీలో హరియాణాపై 5 వికెట్ల తేడాతో బెంగాల్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో పరుగుల వరద పారింది. తద్వారా లక్ష్య ఛేదనలో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. హరియాణా, బెంగాల్ జట్ల మధ్య జరిగిన పోరులో ఈ ఘనత చోటు చేసుకుంది. ఈ మహిళల వన్డే ఓర్నీలో క్వార్టర్ ఫైనల్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన హరియాణా 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 389 పరుగులు చేసింది. హరియాణా బ్యాటర్లలో కెప్టెన్ షఫాలీ వర్మ (115 బంతుల్లో 197; 22 ఫోర్లు,11సిక్సులు) విధ్వంసం సృష్టించింది. షఫాలీకి సోనియా (61; 5ఫోర్లు, 3సిక్సులు), రీమా (58; 8 ఫోర్లు), త్రివేణి (46; 5 ఫోర్లు) అండగా నిలిచారు. తనుశ్రీ సర్కార్ ధనాధన్ సెంచరీ అనంతరం బెంగాల్ 49.1 ఓవర్లలో 5వికెట్లకు 390 పరుగులు చేసిఛేదనలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించింది.బెంగాల్ ఓపెనర్లు ధారా గుజ్జార్, సస్తి మొండల్ కేవలం9.1 ఓవర్లలోనే 100 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.గుజ్జార్ 49 బంతుల్లో 69, మొండల్ 29 బంతుల్లో 52 పరు గులు బాదారు. ఇక ఆల్ రౌండర్ తనుశ్రీ సర్కార్ ఆకా శమే హద్దుగా చెలరేగి.. 83 బంతుల్లోనే 113 రన్స్ రాబట్టింది. ప్రియాంక బాల 81 బంతుల్లో 88 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చింది.




నేషనల్ ఛాంపియన్‌షిప్ ఎయిర్ రైఫిల్‌లో

# హైదరాబాదీ షూటర్‌కు రజతం



**ఢిల్లీ:** 67వ నేషనల్ చాంపియన్‌షిప్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల విభాగంలో హైదరాబాదీ షూటర్ ధనుష్ శ్రీకాంత్ రజతంతో మెరిశాడు. భోపాల్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల ఫైనల్‌లో మహారాష్ట్రకు చెందిన శాహు తుషార్ మనె స్వర్ణం సాధించాడు. కొద్దిపాటి తేడాతో ధనుష్ రెండో స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో తుషార్ 10.1 పాయింట్లు సాధించగా, ధనుశ్ 9.8తో రజత పతకాన్ని దక్కించుకున్నాడు. కాగా ధనుష్ 16 ఏళ్ల వయసులో అంటే 2019 ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో సాధారణ షూటర్ల ఈవెంట్‌లో పోటీపడి స్వర్ణంసాధించాడు. దీంతోఈ క్రీడల్లో పతకం గెలిచిన తొలి బధిర క్రీడాకారునిగా ధనుష్ చరిత్ర సృష్టించాడు. అదే ఏడాది ఆసియా ఆసియా చాంపియన్‌షిప్‌లో జూనియర్ వ్యక్తిగత, పురుషుల టీమ్, మిక్స్‌డ్ ఈవెంట్లలో మూడు బంగారు పతకాలు నెగ్గాడు. అప్పటి నుంచి కెరీర్‌లో వెనుదిరిగి చూడని ధనుష్ అటు బధిర, ఇటు సాధారణ షూటర్లతో పోటీపడుతూ సంచలన ప్రదర్శనతో దుమ్ము రేపుతున్నాడు. అలాగే గత ఏడాది జర్మనీలో జరిగిన జూనియర్ వరల్డ్ కప్‌లో పసిడి పతకం కొల్లగొట్టిన ఈ షూటర్ తదుపరి, కొరియాలో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిపలోనూ మరో స్వర్ణాన్ని నెగ్గి తన గన్ పవరేంటో చూపాడు.



# సెమీస్‌కు దూసుకెళ్లిన దబంగ్ ఢిల్లీ

## గుజరాత్ జెయింట్స్‌పై 41-35తో గెలుపు

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీలీగ్ (పీ కేఎల్)-2024, పదకొండో సీజన్లో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీ జట్టు ఎదురులేని విజయాలతో సెమీ ఫైనల్స్‌కు దూసుకు వెళ్లింది. పూణెలో జరిగిన లీగ్ మ్యాచ్లో ఢిల్లీ 41-35తో గుజరాత్ జెయింటైటాన్స్‌పై గెలుపొంది సెమీస్‌కు అర్హత సాధించింది. కాగా వరుసగా గత 15 మ్యాచ్‌లుగా దబంగ్ ఢిల్లీ ఒక్కటీ ఓడిపోలేదు. వీటిలో పదమూడింట గెలుపొందగా, రెండు మ్యాచ్‌లు టై అయ్యాయి. తద్వారా టాప్-2లో నిలిచి ఢిల్లీ నేరుగా సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇక గుజరాత్‌తో జరిగిన పోరులో ఢిల్లీ కెప్టెన్, రెయిడర్ అశు మలిక్ 17 సార్లు కూతకెళ్లి 14 పాయింట్లు తెచ్చిపెట్టాడు అతడి సహచరుల్లో ఆల్ రౌండర్ ఆశిష్ 7, రెయిడర్ నవీన్ 6, డిఫెండర్ ఆశిష్ 4 పాయింట్లు సాధించారు. మరోవైపు గుజరాత్ తరపున ఆల్ రౌండర్ జితేందర్ యాదవ్ (7) ఆకట్టుకోగా, కెప్టెన్ గుమన్ సింగ్ (5), హిమాన్షు (5) రాణించారు. ఇదివరకే టాప్‌లో నిలిచిన హరియాణా స్టీలర్స్‌తో పాటు, ఇప్పుడు రెండో స్థానంలో నిలిచిన ఢిల్లీ నేరుగా సెమీసుకు అర్హత సంపాదించాయి. తర్వాత 3, 4, 5, 6వ స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ ఆడి ఇందులోంచి రెండు జట్లు నాకౌట్కు చేరుకుంటాయి. మరో మ్యాచ్‌లో మ్యాచ్‌లో పుణేరి పల్టన్ 42-32తో తమిళ్ తలైవాస్‌పై గెలిచింది. పుణేరి రెయిడర్లు ఆర్యవర్ధన్ నవలే (10), అజిత్ (7) అదరగొట్టారు. డిఫెండర్లలో గౌరవ్ ఖత్రి(5), అమన్ (4) రాణించారు. తలైవాస్ తరపున ఆల్ రౌండర్ హిమాన్షు (8), రెయిడర్ సచిన్ (7) పోరాడారు. కెప్టెన్, డిఫెండర్ నితేశ్ కుమార్ 5, అమిర్ హుస్సేన్ 4 పాయింట్లు చేశారు.




# టీమిండియాకు కఠిన పరీక్ష

## చివరి రెండు టెస్టులు గెలిచినా?

## డబ్ల్యుటిసి ఫైనల్స్ అర్హతపై ఉత్కంఠ

**ఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025 ఫైనల్స్‌లో అర్హత సాధించే విషయమై టీమ్ ఇండియా పరిస్థితి ఉత్కంఠ కలిగిస్తోంది. లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరగనున్న ఈ ఫైనల్ మ్యాచ్‌కు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. వరల్డ్ టెస్ట్ ఛాంపి యన్‌షిప్ ఫైనల్ వచ్చే ఏడాది జూన్ 11 నుంచి 15 వరకు జరగనుంది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ మ్యాచ్‌లో తలపడనున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో దక్షిణాఫ్రికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో ఉంది. అలాగే టీమ్ ఇండియా మూడో స్థానంలో నిలిచింది. ఈ మూడు జట్లలో రెండు జట్లు ఈసారి ఫైనల్ ఆడడం దాదాపు ఖాయం. మరి ఆ రెండు జట్లు ఏంటా అనేవి ఈ నెలాఖరులోగా తేలనుంది. ప్రధానంగా భారత్ జట్టు ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో రెండుసార్లు ఫైనల్ ఆడిన ఏకైక జట్టుగా టీమ్ ఇండియా నిలిచింది. 2021లో తొలిసారి ఫైనల్‌లోకి అడుగుపెట్టిన టీమ్ ఇండియా ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఓడిపోయింది. దీని తర్వాత, 2023లో, ఫైనల్‌లో ఆస్ట్రేలియాపై తడబడటం ద్వారా భారత జట్టు టైటిల్ గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయింది. ఇప్పుడు మూడోసారి టీమ్ ఇండియా ఫైనల్లోకి అడుగుపెడుతుందా లేదా అనే దానేది చర్చనీయాంశమైంది. ఆస్ట్రేలియాతో జరిగే చివరి రెండు టెస్టు మ్యాచ్‌ల్లో భారత జట్టు గెలిస్తే ఫైనల్‌లోకి ప్రవేశించడం ఖాయం. శ్రీలంకపై ఆస్ట్రేలియా 2-0తో సిరీస్‌ను కైవసం చేసుకున్నప్పటికీ, పాయింట్ల పట్టికలో టీమ్ ఇండియా రెండో స్థానాన్ని నిలబెట్టుకుంటుంది. అలాగే ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించాలంటే కేవలం 1 విజయం మాత్రమే అవసరం. పాకిస్థాన్‌తో జరిగే 2 మ్యాచ్‌ల సిరీస్‌లో విజయం సాధిస్తే దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరుకోవడం ఖాయం. అంటే ఆస్ట్రేలియాతో టీమ్ ఇండియా 2 మ్యాచ్‌లు గెలిస్తే, దక్షిణాఫ్రికా 1 మ్యాచ్ గెలిస్తే, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్స్‌లో భారత్, దక్షిణాఫ్రికా తలపడతాయి. తద్వారా ఈసారి భారత జట్టుకు దక్షిణాఫ్రికా ప్రత్యర్థిగా అవతరించవచ్చు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న టీమిండియా, మెల్‌బోర్న్, సిడ్నీ వేదికగా జరగనున్న బోర్డర్‌గవాస్కర్ టెస్టు సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచి రెండో స్థానానికి ఎగబాకాలని తహతహలాడుతోంది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నేపథ్యంలో మూడో ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడతాయో లేదో వేచి చూడాలి.

అండర్ 19 మహిళల టి20 వరల్డ్ కప్‌కు..

# భారత్ జట్టు ఖరారు



**ఢిల్లీ:** అండర్19 మహిళల టీ20 ప్రపంచ కప్-2025 టోర్నీకి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తమ జట్టును ప్రకటించింది. ఇందుకు సంబంధించి పదిహేను మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం వెల్లడించింది. మలేషియా వేదికగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఈ మెగా ఈవెంట్ జరుగనుంది. ఈ టోర్నమెంట్లో భారత జట్టుకు నిక్కీప్రసాద్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, సనికా చాల్కే వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనుంది. ఇక వికెట్ కీపర్ల కోటాలో జి. కమలిని, భవికా అహిరే చోటు దక్కించుకున్నారు. నిక్కీ సారథ్యంలోని భారత జట్టులో ముగ్గురు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అమ్మాయిలకు స్థానం లభించింది. వీరిలో గొంగడి త్రిష, కేసరి ధృతి, ఎండీ షబ్నమ్ ఉన్నారు. మరోవైపు స్టాండ్ బై ప్లేయర్లుగా ఎస్ నంధాన, జె ఐరా, టి అనధి ఎంపికయ్యారు. కాగా మలేషియాలో జరిగే అండర్19 మహిళల ప్రపంచ కప్ టోర్నీలో మొత్తం పదహారు జట్లు పాల్గొంటాయి. వీటిని నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ఎలో భారత్‌తో పాటు,మలేషియా, శ్రీలంక, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. ఈ టోర్నమెంట్లో భారత్ తమ తొలి మ్యాచ్‌లో జనవరి 19 వ తేదీన వెస్టిండీస్‌తో తలపడుతుంది. అనంతరం జనవరి 21న మలేషియా, 23న శ్రీలంకతో భారత్ మహిళా జట్టు మ్యాచ్‌లు ఆడుతుంది. ఇక నాలుగు గ్రూపులలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు సూపర్ సిక్స్ స్టేజ్‌లో అడుగు పెడతాయి. ఈ దశలో రెండు గ్రూపులలో టాప్2లో నిలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. కాగా 2023లో తొలిసారి మహిళల అండర్ 19 టీ20 ప్రపంచ కప్ నిర్వహించగా, భారత జట్టు చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈసారి కూడా అదే ఫలితం పునరావృతం చేయాలని డిఫెండింగ్ చాంపియన్ పట్టుదలగా ఉంది. ఇక అండర్ 19 మహిళల ప్రపంచ కప్ 2025కి ప్రకటించిన భారత జట్టులో నిక్కీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కే (వైస్ కెప్టెన్), గొంగడి త్రిష, జి. కమలిని (వికెట్ కీపర్), భవికా అహిరే (వికెట్ కీపర్), ఈశ్వరి అవసారే, మిథిలా వినోద్, జోషిత వీజే, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుశి శుక్లా, ఆనందితాకిషోర్, ఎండీషబ్నమ్, ఎస్ వైష్ణవి, స్టాండ్ బై ప్లేయర్లుగా ఎస్ నంధాన, జె ఐరా, టి అనధి ఉన్నారు.

# 4 లక్షల కోట్ల డాలర్లకు చేరువగా ఆపిల్ టర్నోవర్

**వాషింగ్టన్, డిసెంబరు 24:** ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ సరికొత్త రికార్డును అందుకోనుంది. మార్కెట్ విలువ 4 లక్షల కోట్ల డాలర్లకు కంపెనీ చేరువలో ఉంది. ఐఫోన్లలో ఏఐ ఫీచర్లను జోడించడం ద్వారా కంపెనీ పనితీరుపై ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపి కంపెనీ షేర్లు రాణించాయి. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఇటీవల కాలంలో భారీగా పెరిగింది. కృత్రిమ మేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడంతో పాటు ఆపిల్ చేపడుతున్న పలు చర్యల వల్ల నవంబర్ ప్రారంభం నుంచి కంపెనీ షేర్లు రాణిస్తున్నాయి. గత నెల ప్రారంభం నుంచి షేర్లు సుమారు 16 శాతం వృద్ధి చెందడంతో కంపెనీ మార్కెట్ విలువ సుమారు 500 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. దీనితో ఏఐ రేసులో దూసుకెళ్తున్న ఎన్విడియా, మైక్రోసాఫ్ట్‌ను దాటి మరీ మార్కెట్ విలువ ప్రకారం ముందువరుసలో ఉంది. చివరి ట్రేడింగ్ సెషన్ ముగిసే సరికి ఆపిల్ మార్కెట్ విలువ 3.85 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. ఈ స్థాయికి మొదటి అమెరికా సంస్థగా ఆపిల్ చేరుకుంది. ప్రోస్టేట్ క్యాట్ వచ్చే యేడాదిలో లిస్టింగ్ దాదాపు అన్ని సంస్థలూ కృత్రిమ మేధను వేగంగా అందిపుచ్చుకోవడంలో నిమగ్నమవుతున్న సమయంలో ఆపిల్ కాస్త వెనక్కి తగ్గింది. దీంతో కంపెనీ తీవ్ర విమర్శల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే సమయంలో మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా కంపెనీలు ఏఐ వినియోగంలో దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే చిప్ తయారీ సంస్థ అయిన ఎన్విడియా భారీగా లాభపడింది. గత రెండేళ్లలో ఆ కంపెనీ షేరు 800 శాతం పెరిగింది. అదే సమయంలో ఆపిల్ షేర్లు



రెండింతలయ్యాయి. ఈ యేడాదిలోనే ఆపిల్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను తన డివైజుల్లో తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే కంపెనీ షేర్లు పెరగడంతో ఆపిల్ పిఇ రేషియో 33.5 మూడేళ్ల గరిష్టానికి చేరింది. ఇక ఎన్విడియా 31.7, మైక్రోసాఫ్ట్ 31.3పిఇరేషియోతో ట్రేడవుతున్నాయి.

# ఐపిఒకు టాటా కెమికల్స్!

**ముంబై, డిసెంబరు 24:** ఇంట్రాడేలో టాటా గ్రూప్‌కి చెందిన అనేక లిస్టెడ్ కంపెనీల షేర్లు మంచి ర్యాలీని నమోదు చేశాయి. అయితే ఒక్కసారిగా టాటా స్టాక్స్ రాకెట్ వేగంతో పుంజుకోవటంపై పెట్టుబడిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో టాటాలకు చెందిన కంపెనీకి సంబంధించిన కీలక పరిణామంపై పెట్టుబడిదారులు దూకుడు కొనుగోళ్లు చేపట్టినట్లు తెలుస్తోంది. నేడు ఇంట్రాడేలో టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ షేర్లు 12 శాతం పెరిగి ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.7305కి చేరుకున్నాయి. ఇదే క్రమంలో టాటా మోటార్స్, టాటా కెమికల్స్ ఒక శాతానికిపైగా పెరిగాయి. అయితే టాటాగ్రూప్ కంపెనీ అయిన్ టాటా కేపిటల్ రానున్న సంవత్సరంలో ఐపీవోను తీసుకురావచ్చనే వార్తలు టాటా స్టాక్స్ పెరుగుదలకు ఆజ్యం పోశాయి. టాటాకేపిటల్ 2025లో తన రూ.15,000 కోట్ల మెగా ఐపీవోను మార్కెట్లోకి తీసుకొచ్చేందుకు కసరత్తులు ప్రారంభించిందని అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలుస్తోంది. చాలాకాలం తర్వాత టాటా గ్రూప్ నుంచి మరో ఐపీవో మార్కెట్లోకి వస్తున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేసేందుకు ఆసక్తిగా ఎదురుచుస్తున్నారు. మనీ కంట్రోల్ నివేదికలోని సమాచారం ప్రకారం కొత్త ఏడాదిలో టాటా గ్రూప్ తన ఫైనాన్షియల్ బిజినెస్



టాటా కేపిటల్‌ను దేశీయ స్టాక్‌మార్కెట్లలో జాబితాకు సన్నాహాలు మొదలయ్యాయని వెల్లడైంది. అయితే ఈ ఐపీవోలో ఫ్రెష్ ఇష్యూతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉండనుందని తెలుస్తోంది. ఐపీవో ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు సలహాదారులుగా సిరిల్ అమర్ చంద్ మంగళదాస్, కోటక్ మహీంద్రా కేపిటల్ నియమితులయ్యారు. త్వరలోనే ఈప్రక్రియ కోసం మరిన్ని మర్చంట్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకులను ఎంపిక చేయనున్నట్లుతెలుస్తోంది. ప్రస్తుతం టాటా కేపిటల్‌లో టాటాసన్స్‌కు 92.83శాతం వాటాను హోల్డ్ చేస్తోంది. మిగిలిన వాటాను మిగిలిన టాటా గ్రూప్ కంపెనీలో, ట్రస్టులు హోల్డ్‌చేస్తున్నాయి. గతంలో రిజర్వుబ్యాంక్ నిబంధన ప్రకారం ఎన్‌బీఎఫ్‌సీ అప్పర్ లేయర్ కింద మార్కెట్లో ప్రత్యేక కంపెనీగా జాబితా చేయాల్సి వస్తోంది.

# టాక్స్ రిటర్నులకు 31 డెడ్‌లైన్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 24:** గత ఆర్థిక సంవత్సరం 2023-24 (అసెస్మెంట్ ఇయర్ 2024-25)కి సంబంధించి ట్యాక్స్ రిటర్న్లు దాఖలు చేసేందుకు గడువు జులై 31తో ముగిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఈ గడువులోపు ఫైల్ చేయని వారికి, ఏదైనా తప్పులు ఉంటే సవరించుకునేందుకు డిసెంబర్ 31, 2024 వరకు అవకాశం ఉంది. దీనినే బిలేటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ అని కూడా అంటారు. ఇందులో నామమాత్రంగా జరిమానాల చెల్లింపులు, బకాయిలపై వడ్డీ చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ గడువు మిస్సైయితే ఎలా? ఎలాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందో చూద్దాం. రూ.5 లక్షల లోపు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం ఉన్నవారు రూ.1,000, రూ.5,000 కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు రూ.1,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇంకా, ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని వివిధ సెక్షన్ల 234 కింద వడ్డీ వసూలు చేయబడుతుంది. అయితే, మీరు డిసెంబర్ 31 గడువును తప్పిస్తే, మీరు భారీమూల్యం చెల్లించవలసి ఉంటుంది. ఈ వ్యవధి తర్వాత ప్రత్యేక అధికారంతో రిటర్న్ పంపినప్పటికీ వాపసు జారీ చేయబడదు. అంటే మీరు పన్నులు చెల్లిస్తారు. నష్టపరిహారంతోపాటు జరిమానాలు, వడ్డీ కూడా చెల్లించాలి. మీరు మీ దరఖాస్తును ఆలస్యంగా సమర్పించినట్లయితే, చేయాల్సిందల్లా కొత్త పన్ను పద్ధతిని ఎంచుకోవడం.




# ఈ కంపెనీలోనే అతితక్కువ క్లెయిమ్‌ల తిరస్కరణ


**ముంబై, డిసెంబరు 24:** ప్రజల్లో బీమాపై ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతోంది. ఒకప్పటితో పోలిస్తే బీమా పాలసీలు తీసుకునే వారి సంఖ్యా వృద్ధి చెందుతోంది. అయితే, ఫలానా స్నేహితుడు చెప్పాడనో, తెలిసిన కంపెనీ అనో బీమా పాలసీలు తీసుకోవడం సరైనది కాదనేది నిపుణులు చెప్పేమాట. ఒక బీమా సంస్థను ఎంచుకునేటప్పుడు చూసే అంశాల్లో క్లెయిమ్ టు సెటిల్మెంట్ రేషియో కూడా చూడాలంటారు. అంటే తమవద్దకు వచ్చిన వాటిలో ఎన్నింటిని పరిష్కరించాయి? పరిష్కరించిన వాటిలో ఎన్నింటిని తిరస్కరించాయో ఈ రేషియో తెలుపుతుంది. కాబట్టి తక్కువ తిరస్కరణలు కలిగిన కంపెనీని ఎంచుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తుంటారు. అలా, అతి తక్కువ క్లెయిమ్లను తిరస్కరించిన కంపెనీల జాబితాతో ప్రభుత్వరంగ సంస్థ అయిన న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ అగ్ర స్థానంలో నిలిచింది. బీమా నియంత్రణ సంస్థ ఐఆర్డీఏఐ సూచనల మేరకు ప్రతి బీమా కంపెనీ తమ క్లెయిమ్ సెటిల్మెంట్లను, తిరస్కరణలకు సంబంధించిన డేటాను తమ వెబ్సైట్లో పొందుపరచాల్సి ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్, మోటార్ ఓన్ డ్యామేజీ ఇన్సూరెన్స్ విభాగంలో న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ ముందువరుసలో నిలిచింది. హెల్త్ ఇన్సూరెన్స్ కేటగిరీలో కేవలం 0.2 శాతం క్లెయిమ్లను మాత్రమే న్యూ ఇండియా తిరస్కరించిందని ఐబీఏఐ పేర్కొంది. ఈ విషయంలో ప్రైవేటు రంగానికి చెందిన హెచ్‌ఎఫ్సీ ఎర్గో 2.9శాతం, ఫ్యూచర్ జనరాలి 3.8శాతం, ఆదిత్య బిర్లా హెల్త్ 3.9శాతం, శ్రీరామ్ 4.6శాతం ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయని తెలిపింది.



## వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 24:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఈ ఉదయం లాభాల్లో కాడిన సూచీలు, ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. ప్రస్తు తం, పీఎస్ యూ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. బుధవారం క్రిస్మస్ సందర్భంగా సెలవు కావడంతో మళ్లీ గురువా రమే మార్కెట్లు తెరుచుకుంటున్నాయి. సెన్సెక్స్ ఉదయం 78,707.37 పాయింట్లు (క్రితం ముగింపు 78,540.17) వద్ద లాభాల్లో సూచిక. మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,877,36 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. చివరికి 67.30 పాయింట్ల నష్టంతో 78,472,87 వద్ద ముగిసింది. నిఫ్టీ 25.80 పాయింట్ల నష్టంతో 23,727.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 9 పైసలు క్షీణించి 85.20 ఆల్టైమ్ కనిష్ఠానికి చేరింది. డాలరు బలపడడం, దేశీయ స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి దీనికి కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఐటీసీ, నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. పవర్గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టైటాన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 73.17 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2631 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



# రుణపరపతి విధానాలకు సంస్కరణలే కీలకం

**ముంబై, డిసెంబరు 24:** ప్రాధాన్యత రంగాల రుణాలకు (పీఎస్ఎల్) సంబంధించిన విధానాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని పరిశ్రమల సమాఖ్య సీఐఐ ప్రకటించింది. డిజిటల్ సౌకర్యాలు, పర్యావరణహిత ప్రాజెక్టులు, ఆరోగ్య సంరక్షణ, వినూత్న ఉత్పత్తుల తయారీ వర్ధమాన రంగాలు, అత్యధికంగా ప్రభావం చూపగల పరిశ్రమలను కూడా ఈ జాబితాలో చేర్చాలని ప్రతిపాదించింది. కొత్తగా డెవలపమెంట్ ఫైనాన్స్ ఇనిస్టిట్యూ షన్ల (డిఎఫఐ) ఏర్పాటు చేసే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యున్నత స్థాయి కమిటీని వేసి అవకాశాలను పరిశీలించాలని సిఐఐ పేర్కొంది. ఇప్పటికి నిర్దిష్ట రంగాల అవసరాలను ప్రస్తుతం ఉన్న సిడ్బి, నాబార్డ (నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఆన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్) మొదలైనవి తీరుస్తున్నాయని సిబం వివరించింది. పీఎస్ఎల్ విజయవంతమైనప్పటికీ, అది మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దానికి తగ్గ సవరణలు చేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు స్థూల దేశీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 30 శాతం ఉన్నప్పుడు పీఎల్ విపోయింపు 18 శాతం మంది ప్రస్తుతం ఏ రంగం వాటా 14 అద్దుకున్నప్పుడు కూడా అని కొనసాగుతోం దని సీబలం వృద్ధికి భారీగా తోడ్పడగలిగి మౌలిక రంగం, సున్నా తయారీకి పీఎస్ఎల్ రంగా గణనంత ప్రాధాన్యత లభించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.